# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 16 జనవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 258 | పేజీలు: 12 | వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799


శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , ఉత్తరాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:44 AM , సూర్యాస్తమయం : 06:13 PM. దిన ఆనందాది యోగము : మాతంగ యోగము , ఫలితము: వాహన లాభం ,పెద్దల దర్శన భాగ్యము


Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఎన్నికల అఫిడవిట్ కేసులో వాదనలు ఎదుర్కోవాల్సిందే

**కూనంనేని క్వాష్ పిటిషన్ కొట్టివేసిన సుప్రీం**

న్యూఢిల్లీ,జనవరి 15(ప్రజాజ్యోతి): కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ నాయకుడు కూనంనేని సాంబశివరావుకు సుప్రీంకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. తనపై దాఖలు అయిన పిటిషన్‌ను కొట్టి వేయాలంటూ ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కూనంనేని సాంబశివరావు దాఖలు చేసిన

మిగతా1 2లో..

## సౌదీ అరేబియాలో కిషన్‌రెడ్డి పర్యటన

**ఘనంగా స్వాగతంపలికిన ప్రవాస భారతీయులు**

హైదరాబాద్,జనవరి 15(ప్రజాజ్యోతి): సౌదీ అరేబియాలో భారతీయులు అందులో తెలుగు ప్రవాసీయులు కేవలం ఉపాధికి మాత్రమే పరిమితం కాకుండ వాణిజ్య, పరిశ్రమ రంగాలలో కూడా ఎదుగుతుండడం ఎంతో సంతోషం అని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిఅన్నారు. కుటుంబ సమేతంగా

మిగతా 2లో..

# తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ట్ సంజయ్ పాల్

### తెలుగు రాష్ట్రాలకు కొత్తగా ఆరుగురు జడ్జిలు సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు



న్యూఢిల్లీ,జనవరి 15(ప్రజాజ్యోతి): తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులకు జడ్జిలుగా పలువురి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు నలుగురు, ఏపీ హైకోర్టుకు ఇద్దరి పేర్లను సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. తెలంగాణ హైకోర్టుకు వై.రేణుక,

మిగతా 2లో..



# నౌకాదళం మరింత బలోపేతం

### అత్యాధునిక ఆస్త్రాల జోడింపు

### యుద్ధనౌకలను జాతికి అంకితం చేసిన మోడీ

ముంబయి,జనవరి 15(ప్రజాజ్యోతి): భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. ముంబయిలోని నేవల్ డాక్‌యార్డ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. వీటి రాకతో నౌకదళ బలం మరింత పటిష్టం కానుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద

మిగతా 2లో..



# మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయి

### రామమందిర నిర్మాణం రోజే నిజమైన స్వాంత్ర్యం అంటారా

### కాంగ్రెస్ ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవంతో రాహుల్

### రాజ్యాంగంపై ప్రమాణం చేసి.. ఇలాంటి వ్యాఖ్యలా

### రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేతల ఆగ్రహం

న్యూఢిల్లీ,జనవరి15(ప్రజాజ్యోతి): అయోధ్యలో రామమందిరం ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్యాన్ని పొందిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. వీటిని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా ఖండించారు. తాజాగా ఆ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. భాగవత్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయని అన్నారు. దిల్లీలో కాంగ్రెస్ నూతన ప్రధాన కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. దీనికి ఇందిరాభవన్ గా నామకరణం చేశారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియాలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ చీఫ్‌పై ధ్వజమెత్తారు. 'దేశంలో రెండు



సిద్ధాంతాల మధ్య యుద్ధం జరుగుతోంది. ఒకటి మా రాజ్యాంగ సిద్ధాంతం, మరొకటి ఆర్ఎస్ఎస్ భావజాలం. 1947లో దేశానికి స్వాతంత్యం రాలేదంటూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ దేశ ప్రజలందరినీ అవమానించారు. బ్రిటీష్ వారిపై పోరాడిన యోధులందరినీ ఆయన కించపరిచారు. ఆయన వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయి. ఇకనైనా ఇలాంటి పిచ్చి మాటలు వినడం ఆపాలి' అని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ నేతలు తమ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని ఆయన ఈసందర్భంగా గుర్తుచేశారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేవారిని ఆపగలిగేది తమ పార్టీ మాత్రమేనని అన్నారు. తమ పోరాటంలో న్యాయం ఉందని, దాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ తీరుపైనా రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'లోక్‌సభ ఎన్నికలతో

మిగతా 2లో..

## రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలపై

# నేతల చర్చ

- ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌తో నేతల భేటీ
- రాహుల్ పర్యటన, పార్టీ పదవులపైనా చర్చ
- ఫిబ్రవరిలో రాష్ట్రంలో రాహుల్ గాంధీ సభ
- ఈ నెలాఖరులోపు నామినేటెడ్, కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీ
- వివరాలు వెల్లడించిన పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

న్యూఢిల్లీ,జనవరి15(ప్రజాజ్యోతి): తెలంగాణలో రాహుల్ పర్యటనపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ రాష్ట్ర నేతలతో చర్చించారు. పార్టీ పటిష్టత తదితర అంశాలపైనా చర్చించినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో తెలంగాణ ముఖ్య నేతల కీలక సమావేశం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ

మిగతా 2లో..



# 21నుంచి గ్రామ సభలు

### గ్రామ సభల ద్వారా ఎంపిక

### రైతుభరోసా, తదితర పథకాల అమలు

### నాలుగు ప్రతిష్టాత్మక పథకాల లబ్దిదారుల ఎంపిక

### జిల్లా కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతికుమారి

### పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశం



హైదరాబాద్,జనవరి15(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్దిదారుల జాబితాను ఈనెల 21వ తేదీ నుండి నిర్వహించే గ్రామ సభలలో ఆమోదం పొందాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఈనెల 26 వ తేదీన ప్రారంభించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తగు కార్యాచరణపై జిల్లా కలెక్టర్లతో నేడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఈ నాలుగు

మిగతా 2లో..

# తిరుగు ప్రయాణంలో నగరవాసులు

### టోల్‌గేట్ వద్ద భారీగా ట్రాఫిక్‌జామ్

హైదరాబాద్,జనవరి15(ప్రజాజ్యోతి): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సొంతూళ్లకు వెళ్లిన హైదరాబాద్ వాసులు తిరుగుపయనమయ్యారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. యాదాద్రి జిల్లా పరిధిలోని పంతంగి టోల్‌ఎ÷–లాజా వద్దకు భారీగా వాహనాలు చేరుకుంటున్నాయి. పంతంగి టోల్‌ఎ÷–లాజాలోని 12 టోల్‌బూత్‌ల ద్వారా ఏపీ నుంచి తెలంగాణ వైపు వాహనాలను అనుమతిస్తున్నారు. కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరడంతో నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీసులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. ఏపీ వ్యాప్తంగా ప్రయాణ ప్రాంగణాల్లోనూ రద్దీ పెరుగుతోంది. సొంతూళ్లకు వచ్చిన వారంతా తిరుగుపయనమవడంతో విజయవాడ బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో రద్దీ ఒక్కసారిగా పెరిగింది. రద్దీని దృష్టిలో పెట్టుకొని పలు ప్రాంతాలకు ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. విజయవాడ నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, తదితర ప్రాంతాలకు 116 అదనపు సర్వీసులను అందుబాటులోకి తీసుకొచ్చింది. అదనపు బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించామని.. సాధారణ ఛార్జీలే వసూల చేస్తున్నట్లు ఏపీఎస్ ఆర్టీసీ తెలిపింది.



## కేంద్రమంత్రులతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ

**సెమీ కండక్టర్ల ఉత్పత్తిపై అశ్వినీ వైష్ణవ్‌తో చర్చ**

న్యూఢిల్లీ,జనవరి15(ప్రజాజ్యోతి): ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. పలు అంశాలపై వారితో చర్చించారు. సెమీ కండక్టర్ల ఉత్పత్తిలో తెలంగాణకు సహకరించాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. దేశంలోనే తెలంగాణను

మిగతా 2లో..

## మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు

**విద్యామండలి కీలక ప్రకటన విడుదల**

**టీజీ ఎప్‌సెట్ పరీక్షలకు తేదీలు ఖరారు**

హైదరాబాద్, జనవరి 15 (ప్రజాజ్యోతి): తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక ప్రకటన విడుదల చేసింది. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఆయా కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు పరీక్ష తేదీలను ఉన్నత విద్యామండలి వెల్లడించింది. బీఈ, బీటెక్, బీ ఫార్మసీ, ఫార్మ్ డీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే

మిగతా 2లో..

# కేటీఆర్‌కు సుప్రీంలో చుక్కెదురు

### క్వాష్ పిటిషన్‌ను కొట్టేసిన ధర్మాసనం

### మరోమారు నోటీసులు ఇవ్వనున్న ఏసీబీ

**మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఫార్ములా-ఈ కారు రేసుకు సంబంధించిన కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ విషయంలో తాము జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. ఏసీబీ నమోదు చేసిన కేసును క్వాష్ చేయాలని తెలంగాణ హైకోర్టులో కేటీఆర్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. ఇందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీంతో ఈ నెల 8న ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు.**



న్యూఢిల్లీ,జనవరి15(ప్రజాజ్యోతి): కేటీఆర్ పిటిషన్‌పై జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న వ్లగ్గ÷ ధర్మాసనం విచారణ జరిపింది. దీంతో ఆయనకు ఇక ఎసిబి విచారణ తప్పదు. అలాగే అరెస్ట్ చేయడం కూడా ఖాయమని అంటున్నారు. రాజకీయ కారణాలతోనే కేసు నమోదు చేశారని.. ప్రస్తుతం కేటీఆర్ విపక్షంలో ఉన్నారని ఆయన తరపు న్యాయవాది సుందరం సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నేతగా ఉండటంతోనే కేసులు పెడుతున్నారని వాదించారు. అయితే.. ప్రతిపక్ష నేతగా ఉంటే కేసులు ఎదుర్కోవాలి కదా..? అని జస్టిస్ బేలా ఎం త్రివేది ప్రశ్నించారు. హైకోర్టు తీర్పులో తాము జోక్యం చేసుకోలేమంటూ పిటిషన్‌ను డిస్మిస్ చేశారు. పిటిషన్ వెనక్కి తీసుకుని..

మిగతా 2లో..



# ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో సందడే సందడి

### పుణ్యస్నానాల కోసం భారీగా తరలివస్తున్న భక్తులు

ప్రయాగ్‌రాజ్,జనవరి15(ప్రజాజ్యోతి): ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వేదికగా ప్రారంభమైన 'మహా కుంభమేళా' కు భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్తరాయణ పుణ్యకాలంతో భక్తులు భారీగా తరలిచ్చారు. మంగళవారం మకర సంక్రాంతి పురస్కరించుకుని వివిధ అఖాడాల నుంచి వేలాదిగా వచ్చిన సాధువులు తొలి పుణ్యస్నానాలు ఆచరించారు. తెల్లవారుజామునే 3 గంటల సమయంలో బ్రహ్మ ముహూర్తంలో పుణ్యస్నానాలు

మిగతా 2లో..

# సంపాదకీయం

## సంక్రాంతి పండగంటే..పందాలేనా ..!

సంక్రాంతి క్రమంగా కళావిహీనం అవుతుందా అన్న ఆందోళన కలుగుతోంది. పందాలు, తాగుడు, జూదాలు ఇవే సంక్రాంతి అన్నట్లుగా పండగలు సాగుతున్నాయి. ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో ఏటా వివిధ రకాల పందాలు యధావిధిగా సాగాయి. కోడి పందాలు,జూదాలు సాగాయి. మద్యం ఏరులై పారింది. తెలంగాణ లో సైతం మద్యం ఏరులై పారింది. మటన్ చికెన్ ధరలకు రెక్కలు వచ్చాయి. ఏటేటా సంక్రాంతికి ధరలు పెరుగుతూనే ఉన్నాయి. కోళ్లు, గొర్లు, మేకల పెంపకం తగ్గడంతో పాటు ఉత్పత్తి తగ్గుతూ వస్తోంది. దీంతో ధరలు పెరుగుతున్నాయి. పంటలు, జంతువుల పెంపకంపై ఆసక్తి తగ్గుతోంది. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఉద్యోగాల వైపు చూస్తున్నారు. అలా కాకుండా సొంతంగా వ్యాప్యారం చేసుకోవాలన్న స్పృహ కోల్పోతున్నారు. దీంతో తినేవారు ఎక్కువై..ఉత్పత్తి చేసే వారు తగ్గుతున్నారు. ఈ రంగంలో ఉపాధికి అవకాశాలు ఉన్నా..యువత దృష్టి సారించడం లేదు. ఇదిలావుంటే ప్రజల్లో మాత్రం సంక్రాంతి జోష్ తగ్గలేదు. ప్రతి ఒక్కరూ గ్రామాలకు తరలారు. దీంతో తెలుగు పల్లెలు సందడిగా మారాయి. బస్సులు కిటకిటలాడాయి. సొంతవాహనాలు రోడ్డెక్కాయి. అయినా రైల్ళు, బస్సుల్లో చోటు దొరకలేదు. ప్రైవేట్ వాహనాదారులు బాగా సంపాదించారు. సంక్రాంతి తెలుగువారి పెద్ద పండగ. పండగ సందడితో ప్లలెలు శోభాయమానంగా రూపుదిద్దుకున్నాయి. సంక్రాంతి అంటే రంగవల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసులు, భోగి మంటలు, పిండి వంటలు సందడిగా కనిపించింది. సంక్రాంతి పండగ సంప్రదాయ కళలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు, గ్రామీణ క్రీడలకు నెలవు. ఇటువంటి సరదాల పండగలో వేల కోట్ల రూపాయలు చేతులు మారే భయంకర జూదం ఏటికేడు కొత్త పుంతలు తొక్కుతూ స్థిరపడుతుండటం ఆందోళన కలిగిస్తుంది. ఇలాంటి జూదాలతో కలగలపి ఉన్న కోడిపందాలకు పాలకులు అండదండగా నిలవడం,పలువురు ప్రత్యక్షంగా పాల్గొనడం, నిర్వహించడం ఆందోళన కలిగిస్తోంది. ఏటా గోదావరి జిల్లాల్లో ఇది అధికంగా కనిపిస్తోంది. కోర్టు ఆర్డర్లు, పోలీస్ ఆంక్షలు ఏవీ పనిచేయడం లేదు. ఎవరు అధికారంలో ఉన్నా ఆనవాయితీ మరింత జోరుగా కొనసాగడం ఆవేదనకు గురి చేస్తుంది. కోర్టు ఆదేశాలు, చట్టాలు, పోలీస్ నిఘా ఇవేవీ భారీ జూదానికి అడ్డు కాకపోవడం ఆశ్చర్య పరుస్తున్నది. సంక్రాంతి అనగానే స్ఫురణకు వచ్చేవి కోడి పందేలు. అక్కడక్కడ ఎడ్ల, పొట్టేళ్ల, గుర్రాల ఇత్యాది పందేలూ నిర్వహిస్తారు. సంప్రదాయాల పేరిట నిర్వహించే ఈ పందేల కేంద్రంగా అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలే ప్రధానంగా నిలుస్తు న్నాయి. చీట్ల పేక, గుండాట దగ్గర నుంచి అత్యాధునిక కేసినో వరకు జూద క్రీడలదే హవా. రెండు మూడు రోజుల్లో కోట్లు కొల్లగొట్టడానికి అవకాశం ఉండడంతో ఏటా వీటిపై నిర్వాహకులకు అధిక మక్కువ చూపుతున్నారు. ఈయేడు కూడా యధావిధిగానే ఇలాంటివన్నీ సాగాయి. కోడి పందేలనగానే టక్కున గుర్తుకొచ్చేవి గోదావరి జిల్లాలు. కోడి పందేలకు రాజధానిగా భీమవరం విరాజిల్లుతుండగా ఆ సంప్రదా యాన్ని మరోమారు ఈ యేడు కూడా కొనసాగించారు. రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాలు కూడా ఇలాంటి పందాలను తెరచాటుగా నడిపించాయి. ఎక్కడో మారుమూలన రహస్యంగా జరిగే పందేలు రానురాను జాతీయ, రాష్ట్ర రహదారుల మీదికొచ్చేశాయి. కొన్ని చోట్ల నగర, పట్టణ నడుబొడ్డున ఎలాంటి భయం లేకుండా పందేలు నిర్వహించారు. గ్రామాల్లో ఏర్పాటు చేసే బరులు క్రికెట్ స్టేడియాలను తలపింపజేసాయి. పెద్ద హీరోల సినిమాల ప్రీ రిలీజ్ ఫంక్షన్లకు ఎంత మాత్రం తీసిపోవడం లేదు. సినిమా సెట్టింగ్‌లను మించిన వైభోగం కోడి పందేల బరుల వద్ద కనిపించిది. ఎకరాలకు ఎకరాల్లో నిర్వహించే పందేల వీక్షకుల కోసం గ్యాలరీలు, ఎల్ఇడి స్క్రీన్లు, రాత్రిపూట పందేల నిర్వహణ కోసం మిరుమిట్లు గొల్పే ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసారు. పందెం రాయుళ్ల సౌకర్యార్థం జిఎస్‌టి, ఇడి, ఐటి వంటి ఇబ్బందుల్లేకుండా స్పాట్ క్యాష్ విధానం, బ్లాక్ మనీ చెలామణి వంటి సదుపాయాలు పుష్కలంగా అమల్లోకి వచ్చాయి. ఎక్కడెక్కడి నుంచో ఈ పందాలను చూసి సరదా తీర్చుకునే వారు సైతం సొంత వాహనాలు వేసుకుని ఆయా ప్రాంతాల్లో తిష్టవేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఆఫ్‌లైన్ ముందస్తు ఒప్పందాలు యధావిదిగానే సాగాయి. హోటళ్లు నిండిపోయాయి. పూర్తిగా వ్యాపారాం సజావుగా సాగింది. ఇదంతా కోట్లల్లో ఉంటుందంటే నమ్మగలమా అని అనుమానాలు కలుగుతున్నాయి. పందాలలో పాల్గొనే వారు ఆస్తుల తనఖా, బంగారు ఆభరణాల తాకట్టు సౌలభ్యం కూడా అందుబాటులోకి రావడం మరో పరాకాష్ట. ఇంత యధేచ్ఛగా జూదం బరితెగించినా, ఏటా దీని విస్తృతి పెరుగుతున్నా అడ్డుకున్న దాఖలాలు కానరావడం లేదు. ఈ మూడు రోజుల పాటు రాష్ట్రంలో నిర్వహించిన జూదం విలువెంతో వెలకలట్టడం కష్టమే. రూ. ఐదారు వేల కోట్లకు పైమాటేనన్నది ఆరి తేరిన కన్‌స్టలెన్సీల, ఆన్‌లైన్ బెట్టింగ్ ఏజెన్సీల మాట. ఆ అంచనా కూడా తక్కువేనని, అంతకు నాలుగైదు రెట్లని చెప్పేవారూ కూడా ఉన్నారు.సంక్రాంతి జూదంలో ఆస్తులు, డబ్బు పోగొట్టుకొని అప్పుల పాలైన, వీధిన పడ్డ కుటుంబాలనేకం ఏటా కనబుడుతున్నా వారిలో పరివర్తన రావడం లేదు. జూదంతోనే ఆగట్లేదు. మద్యం వ్యాపారం పెద్ద ఎత్తున సాగుతుంది. ఈ ముసుగులో అక్రమ, నాసిరకం మద్యం విచ్చలవిడిగా ఏరులై పారింది. సారాపై నిషేధం ఉన్నా కాపుసారా కోడి పందేల బరులను ముంచెత్తింది. జూదాలకు తోడు మందు, ఉక్క లేనిదే బరులవద్ద అడుగు పడలేదు. జిల్లాలు, రాష్ట్రాలు దాటి కార్లలో సైతం వచ్చి కోడి పందేల్లో పాల్గొంటున్నారంటే అది ఎంతకు దారితీస్తుందో అన్న భయాందోళనలు కూడా కనిపిస్తున్నాయి. జాక్ పాట్ తగులుతుందన్న ఆశ...ఒక వైపు, తక్కువ సమయంలో అధిక మొత్తం చేజిక్కించుకోవాలన్న దురాశ కారణంగా పందాలకు గిరాకీ పెరుగుతోంది. ఇటువంటి దారుణ పరిస్థితులను అడ్డుకోవడం ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చు. సంక్రాంతి సందడి అంటే ఇదేనంటూ సాగేలా ముున్ముందు రూఢి కానుంది.

## మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

టీజీ ఎప్‌సెట్ పరీక్షలను ఏప్రిల్, మే నెలలో నిర్వహించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులకు సంబంధించి ఏప్రిల్ 29, 30 తేదీల్లో, ఇంజినీరింగ్ కోర్సులకు మే 2 నుంచి 5వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టీజీ ఈసెట్ ప్రవేశ పరీక్షను మే 12, టీజీ ఎడ్‌సెట్‌ను జూన్ 1, టీజీ లాసెట్, ఎల్ఎల్ఎం కోర్సులకు జూన్ 6, ఐసెట్ పరీక్షలను జూన్ 8, 9 తేదీల్లో, టీజీ పీజీఈసెట్ పరీక్షలను జూన్ 16 నుంచి 19 వరకు, టీజీ పీఈసెట్ ప్రవేశ పరీక్షలను జూన్ 11 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి ప్రకటించింది.

## కేంద్రమంత్రులతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ

మొదటిపేజీ తరువాయి..

అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కేంద్రం కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దిల్లీ పర్యటనలో భాగంగా మంత్రి శ్రీధర్‌బాబు.. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ప్రత్యేకంగా కలిశారు. తెలంగాణలో సెమీ కండక్టర్ల తయారీకి ముందుకొచ్చే పరిశ్రమలకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, ఇతర అంశాలను కేంద్ర మంత్రికి శ్రీధర్ బాబు వివరించారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని తెలిపారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. పలు ప్రముఖ సంస్థలు తెలంగాణలో తమ డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తాయని, ఇలాంటి తరుణంలో డేటా భద్రత కీలకంగా మారిందన్నారు. అందుకే 'నేషనల్ డిజాస్టర్ రికవరీ జోన్' ఏర్పాటు చేయాల్సి ఉందని ఈ అంశంపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 24న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బయో ఏషియా సదస్సుకు హాజరు కావాలని కోరారు. ఇకపోతే మరో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కూడా మంత్రి కలిశారు. పలు అంశాలపై ఇద్దరు చర్చించారు.

# 21నుంచి గ్రామ సభలు

మొదటిపేజీ తరువాయి..

ప్రతిష్టాత్మక పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఏవిధమైన అపోహలకు తావివ్వకూడదని స్పష్టం చేశారు. ఈ పథకాలన్నీ నిజమైన అర్హులకే దక్కేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతు భరోసాకు సంబంధించి భూముల వివరాలను రెవిన్యూ శాఖ ద్వారా వ్యవసాయ శాఖకు పంపడం జరిగిందని, సాగుయోగ్యంకానిభూములను క్షేత్ర స్థాయిలో తనిఖీ నిర్వహించాలని అన్నారు. సంయుక్త సందర్శనలు నిర్వహించి, గ్రామసభల్లో వ్యవసాయ యోగ్యం కాని భూముల వివరాలు ప్రదర్శించి, చదివి వినిపించి ఆమోదం పొందాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించి, ఉపాధిహామీ పథకంలో కనీసం 20 రోజులు పనిచేసిన భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాల జాబితాను, గ్రామ సభల్లో ప్రకటించి ఆమోదం పొందాలని సి.ఎస్ తెలిపారు.రేషన్ కార్డుల మంజూరీకై రూపొందించిన లబ్దిదారుల ముసాయిదా జాబితా గ్రామసభల్లో ఆమోదం పొందాలన్నారు. ఇదేవిధంగా, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శక సూత్రాల ఆదేశాలకు అనుగుణంగా లబ్దిదారుల ముసాయిదా జాబితా ను గ్రామాలలో ప్రదర్శించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో, గ్రామపంచాయతీల వారిగా మరియు పట్టణ ప్రాంతాల్లో వార్డుల వారిగా సభలు నిర్వహించాలన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో లబ్దిదారుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, లబ్దిదారుల జాబితా ఎంపిక, డాటా ఎంట్రీ, క్షేత్ర స్థాయి వెరిఫికేషన్ తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ను ఆదేశించారు.



ప్పటివరకు, ఈ నాలుగు పథకాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన, ప్రత్యేక బృందాల ఏర్పాటు, ముసాయిదా జాబితా తయారీ, డేటా ఎంట్రీ ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు చేసిన ప్రత్యేక శ్రద్ధని సి.ఎస్ అభినందించారు. ఈ నాలుగు పథకాల అమలుకై రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక అనుగుణంగా అమలయ్యేలా సంబంధిత కార్యదర్శులు పర్యవేక్షించాలని సి.ఎస్. శాంతి కుమారి ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శిడి.ఎస్. చౌహాన్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధప్రకాష్, పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, జీహెచ్ఎంసి కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

# మోహన్ భగవత్ వ్యాఖ్యలు దేశద్రోహం కిందకే వస్తాయి

మొదటిపేజీ తరువాయి..

పోలిస్తే అసెంబ్లీ ఎన్నికల సమయానికి మహారాష్ట్రలో ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. దానికి సంబంధించిన సమాచారం ఇచ్చేందుకు ఈసీ నిరాకరిస్తోంది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం ఈసీ బాధ్యత. మన ఎన్నికల వ్యవస్థలో తీవ్రమైన సమస్యలు ఉన్నాయని రాహుల్ ఆరోపించారు. అనంతరం నూతన ప్రధాన కార్యాలయం గురించి స్పందిస్తూ.. ఈ కొత్త భవనం కాంగ్రెస్ కార్యకర్తల రక్తంతో రూపుదిద్దుకుంది. ఇది ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు చెందుతుందని పేర్కొన్నారు. ఏఐసీసీ నూతన కార్యాలయం ప్రారంభమైంది. బుధవారం ఉదయం పార్టీ అగ్రనేత సోనియా గాంధీ ఈ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నూతన భవనంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ భవానానికి ఇందిరాభవన్‌గా నామాకరణం చేశారు. నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ, కెఎస్ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్టీ నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్యం 1947లో రాలేదని, రామ్ మందిర్ నిర్మాణం జరిగినప్పుడే వచ్చిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారని, దేశంలో రెండు భావజాలాలు ఉన్నాయని, అందులో ఒకటి రాజ్యాంగబద్ధమైన భావజాలం తమదని, మరొకటి ఆర్ఎస్ఎస్ భావజాలమని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ భావజాలంలో పెద్ద, చిన్న కులాలు, తర తమ బేధాలు ఉండవని, రాజ్యాంగంలో అదే రాసి ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆర్ఎస్ఎస్‌లో పూర్తిగా కేంద్రీకృతమైన విధానాలు, నిర్ణయాలు ఉంటాయన్నారు. మోహన్ భగవత్ రాజ్యాంగం చెల్లుబాటు కాదని చెబుతున్నారని, బ్రిటీష్ మీద జరిగిన పోరాటాన్ని గుర్తించడం లేదని విమర్శించారు. వారికి త్రివర్ణ పతాకంపై గౌరవం లేదని, రాజ్యాంగ విలువలపై నమ్మకం లేదని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ భావజాలం ఇవాళ్టిదో.. నిన్నటిదో కాదని.. వేల సంవత్సరాల ఆర్ఎస్ఎస్ ఐడియాలజీని వ్యతిరేకిస్తూ వేల ఏళ్లుగా మా ఐడియాలజీ కొనసాగుతూ వచ్చిందని అన్నారు. గురునానక్, గౌతమ బుద్ధుడు, కృష్ణుడు.. వీళ్లంతా ఆర్ఎస్ఎస్ ఐడియాలజీనా.. అని ప్రశ్నించారు. ఈ కొత్త భవనం కాంగ్రెస్ భావజాలానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఈ భవనంలో ఉన్న అందరూ ఆ భావజాలాన్ని కాపాడేవారేనని.. బీజేపీకి లొంగిపోయేవారు కాదని అన్నారు. ఈ భవంతి బయట మిలియన్ల కొద్దీ ప్రజలు మన భావజాలానికి మద్దతుగా ఉన్నారని, ఈ భావజాలం దేశం నలుమూలలకు మరింతగా విస్తరించాలని రాహుల్ గాంధీ పిలుపిచ్చారు. ఆ తర్వాత ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యాలయం గురించి స్పందిస్తూ.. ఈ కొత్త భవనం పార్టీ కార్యకర్తల రక్తంతో రూపుదిద్దుకుంది అన్నారు.. ఇది ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు చెందుతుంది అని రాహుల్ గాంధీ వెల్లడించారు. ప్రతిపక్షం భాజపాతో మాత్రమే కాదు.. దేశంతోనూ కాంగ్రెస్ పోరాడుతోందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పలువురు కేంద్రమంత్రులు తప్పుబట్టారు. కాంగ్రెస్ అసలురూపం ఈ వ్యాఖ్యలతో బహిర్గతమైందని భాజపా జాతీయాధ్యక్షుడు, కేంద్రమంత్రి జేపీ నడ్డా వ్యాఖ్యానించారు. దేశంపై ప్రతిపక్షం పోరాడుతోందని చెబుతున్న రాహుల్ రాజ్యాంగాన్ని పట్టుకొని ఎందుకు తిరుగుతున్నారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రశ్నించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన విపక్ష నేత దేశంతో పోరాడుతున్నామని చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు. దిల్లీలో కాంగ్రెస్ నూతన ప్రధాన కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. 'ఆరెస్సెస్ వంటి మా భావజాలం వేల సంవత్సరాల నాటిది. భాజపా, ఆరెస్సెస్ దేశంలోని ప్రతి సంస్థను తమ గుప్పిట్లో పెట్టుకున్నాయి. మేము ఇప్పుడు భాజపా, ఆరెస్సెస్‌తోపాటు భారత దేశంపై కూడా పోరాడుతున్నాం' అని వ్యాఖ్యానించారు. రాహుల్ ప్రసంగంపై భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా స్పందిస్తూ ఇక దాపరికం లేదు.. కాంగ్రెస్ చేదు నిజం బయటపడిందని అన్నారు. దేశానికి తెలిసిన విషయాన్ని చెప్పినందుకు రాహుల్‌ను అభినందిస్తున్నానని వ్యాఖ్యానించారు. 'రాహుల్ గాంధీ, ఆయన చుట్టూ ఉన్నవారికి అర్బన్ నక్సల్స్‌తో సంబంధం ఉందనే విషయం అందరికీ తెలిసిందే. దేశం పరువు తీయాలని, కించపరచాలని, అప్రతిష్ఠపాలు చేయాలని వారు కోరుకుంటున్నారు. పదే పదే ఆయన చేస్తున్న పనులు ఈ నమ్మకానికి బలం చేకూర్చాయి. భారత్‌ను ముక్కలు చేసి, విభజించాలనే ఉద్దేశంతోనే ప్రతి ఒక్కటీ చేశారు.. చెప్పారు' అని ఎక్స్ వేదికగా నడ్డా మండి పడ్డారు.

# నౌకాదళం మరింత బలోపేతం

మొదటిపేజీ తరువాయి..

ముందడుగుగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది. తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది' అని వివరించారు. 'సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రతీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు.ఐఎన్ఎస్ సూరత్.. పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధ నౌకలో అధునాతన ఆయుధ-సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం.ఐఎన్ఎస్ నీలగిరి.. పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు. ఐఎన్ఎస్ వాఘ్‌షీర్.. పీ75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు.

# కేటీఆర్‌కు సుప్రీంలో చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి..

మళ్లీ హైకోర్టును ఆశ్రయించేందుకు అవకాశం ఇవ్వాలని కేటీఆర్ తరఫు న్యాయవాది కోరారు. పిటిషన్ విత్ డ్రా చేసుకునే అవకాశం కల్పించిన ధర్మాసనం.. మళ్లీ హైకోర్టుకు వెళ్లే స్వేచ్ఛ ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీంతో పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని కేటీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. విచారణలో భాగంగా కేటీఆర్ తరఫున న్యాయవాది సిద్ధార్థ వాదనలు వినిపించారు. ఈ ఫార్ములా కారు రేసు కేసులో హెచ్ఎండీఏను, ఇతరులను పేర్కొనలేదని కేవలం ఇద్దరు అధికారులను, కేటీఆర్‌ను మాత్రమే నిందితులుగా చేర్చారని కోర్టు ముందు ప్రస్తావించారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షసాధింపు కేసు అని.. కేటీఆర్ ఒక్క రూపాయి తీసుకున్నారని ఎవరూ చెప్పడం లేదని న్యాయవాది తెలిపారు. ఇలాంటప్పుడు అవినీతి నిరోధక చట్టంలోని 13(1)ఏ ఎలా వర్తిస్తుందని.. ఇందులో పీసీ యాక్ట్ 13(1ఏ) వర్తించే వర్తించదని కేటీఆర్ తరఫు న్యాయవాది వాదించారు. వెంటనే జోక్యం చేసుకున్న జస్టిస్ బేలా త్రివేది.. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలాంటి జోక్యం చేసుకోబోమని స్పష్టం చేశారు. దీంతో ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో కాస్త ఊరట లభిస్తుందని భావించిన కేటీఆర్‌కు ఎదురుదెబ్బ తగిలింది. సుప్రీం నిర్ణయంతో ఈ కేసులో ఏసీబీకి మరింత దూకుడు పెంచే అవకాశం ఉంది. అయితే కేటీఆర్ కంటే ముందే రాష్ట్ర ప్రభుత్వం కూడా సుప్రీంలో కేవియట్ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఒకవేళ కేటీఆర్ సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే.. విచారణ సందర్భంగా ముందు తమ వాదనలు వినాలని తెలంగాణ ప్రభుత్వం కేవియట్ పిటిషన్‌ను ముందస్తుగానే దాఖలు చేసింది. హైకోర్టులో క్వాష్ పిటిషన్ నిరాకరణకు గురైనప్పటికీ.. సుప్రీం స్టే విధిస్తుందని కేటీఆర్ భావించినట్లు తెలుస్తోంది. కానీ హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌లో తాము జోక్యం చేసుకునేది లేదని సుప్రీం ధర్మాసనం తేల్చి చెప్పడంతో ఏసీబీ మరోసారి నోటీసులు ఇస్తే ఆ విచారణకు కేటీఆర్ ఖచ్చితంగా హాజరుకావాల్సి ఉంటుంది. గతంలో ఈ కేసుకు సంబంధించి కేటీఆర్‌ను దాదాపు ఎనిమిది గంటల పాటు ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ అయిన నేపథ్యంలో.. మాజీ మంత్రి అరెస్ట్ తప్పదనే వార్తలు వినిపిస్తున్నాయి. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌తో పాటు, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్‌ను ఈడీ, ఏసీబీ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. వీరి నుంచి పలు కీలక సమాచారాన్ని ఏసీబీ, ఈడీ అధికారులు రాబట్టినట్లు తెలుస్తోంది. ఇదిలావుంటే ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు మరోసారి నోటీసులు ఇచ్చేందుకు ఏసీబీ సిద్ధమైంది. ఆయనతోపాటు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలకు మరో సారి నోటీసులు ఇచ్చే యోచనలో ఉంది. సుప్రీంకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ కావడంతో నోటీసులపై ఏసీబీ ముందుకెళ్లే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ ముగ్గురిని ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే.

## తెలంగాణ హైకోర్టు సిజెగా జస్టిస్ట్ సంజయ్ పాల్

మొదటిపేజీ తరువాయి..

నందికొండ నర్సింగరావు, తిరుమల దేవి, మధుసూదన్ రావు; ఏపీ హైకోర్టుకు హరిహరనాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు పేర్లు సిఫార్సు చేసింది. జ్యుడీషియల్ ఆఫీసర్ల కోటాలో ఈ ఆరుగురు పేర్లను కొలీజియం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.ఇదిలావుంటే తెలంగాణ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్‌ను రాష్ట్రపతి నియమించారు. హైకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్‌పాల్‌కు సీజేగా బాధ్యతలు అప్పగిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే బాంబే హైకోర్టు సీజేగా బదిలీ అయ్యారు. 1964 జూన్ 21న జన్మించిన జస్టిస్ సుజయ్‌పాల్ బీకాం, ఎంఏ, ఎల్ఎల్‌బీ పూర్తిచేసి 1990లో మధ్యప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. పలు బ్యాంకులు, మానవ హక్కుల కమిషన్, బోర్డులకు సేవలు అందించిన ఆయన 2011 మే 27న మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా... 2014 ఏప్రిల్ 14న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసుతో 2024 మార్చి 21న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. తాజాగా ఆయన హైకోర్టు సీజేగా నియమితులయ్యారు.

## ప్రయాగ్‌రాజ్ కుంభమేళాలో సందడే సందడి

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభమయ్యాయి. నేడు ఒక్కరోజే దాదాపు 3.5 కోట్ల మంది



భక్తులు త్రివేణి సంగమానికి తరలివచ్చినట్లు యూపీ ప్రభుత్వం వెల్లడించింది. కుంభమేళా సమయంలో పుణ్యస్నానాలకు ప్రత్యేక స్థానముంది. పెద్ద సంఖ్యలో వివిధ అఖాడాల నుంచి సాధువులు తరలి వచ్చి సామూహిక స్నానాలు ఆచరిస్తారు. కేవలం కుంభమేళా సమయంలోనే వారు దర్శనమిస్తారు. ఈ క్రమంలోనే మంగళవారం ఒంటినిండా భస్మాన్ని పూసుకుని ఈటెలు, త్రిశూలాలు చేతపట్టుకుని డమరుక నాదాల నడుమ వేలమంది నాగ సాధువులు ఊరేగింపుగా పుణ్యస్నానాలకు తరలివచ్చారు. తొలుత పంచాయతీ అఖాడా మహానిర్వాణీ, శంభు పంచాయతీ అటల్ అఖాడాకు చెందిన సాధువులు స్నానమాచరించారు. మహా కుంభమేళాలో 13 అఖాడాలు పాల్గొంటున్నాయి. మరోవైపు.. హెలికాప్టర్ల ద్వారా భక్తులపై పూలవర్షం కురిపించారు. మకర సంక్రాంతి సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించిన సాధువులు, భక్తులకు ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ 'ఎక్స్' వేదికగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమాలు విజయవంతం గా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్న యంత్రాంగానికి కృతజ్ఞతలు చెప్పారు. అయితే, మహా కుంభమేళా ఏర్పాట్లపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ పెదవి విరిచారు

## ఎన్నికల అఫిడవిట్ కేసులో వాదనలు ఎదుర్కోవాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

క్వాష్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం కొట్టివేసింది. ఎన్నికల అఫిడవిట్ కేసులో వాదనలు ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉండాలంటూ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరాకు జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2023 ఏడాది చివరిలో జరిగాయి. సమయంలో ఫారం 26 ఎన్నికల అఫిడవిట్‌లో సమగ్ర వివరాలు వెల్లడించలేదంటూ కొత్తగూడెంకు చెందిన నందూలాల్ అగర్వాల్ ఆరోపించారుర. ఆ క్రమంలో కూనంనేని ఎన్నికను సవాల్ చేస్తూ.. తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిట్నరింగ్ అధికారికి సమర్పించిన ఫారం 26 అఫిడవిట్‌లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన కూనంనేని సాంబశివరావు.. తన భార్య పేరు పేర్కొనలేదన్నారు. అలాగే లైసెన్స్‌డ్ నోటరీతో అఫిడవిట్ రూపొందించలేదంటూ తన దాఖలు చేసిన పిటిషన్‌లో నందూలాల్ అగర్వాల్ స్పష్టం చేశారు. అయితే నందూలాల్ వేసిన పిటిషన్‌ను క్వాష్ చేయాలంటూ తొలుత తెలంగాణ హైకోర్టును ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆశ్రయించారు. కానీ నందులాల్ పిటిషన్‌ను క్వాస్ చేయడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. దీంతో కూనంనేని సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అక్కడ సైతం సుప్రీంకోర్టు తాజా తీర్పుతో కూనంనేని సాంబశివరావుకు గట్టి షాక్ తగిలినట్లు అయింది.

## సౌదీ అరేబియాలో కిషన్‌రెడ్డి పర్యటన

మొదటిపేజీ తరువాయి..

న్యూఢిల్లీలో సంక్రాంతి పండుగ జరుపుకోంటున్న తనను.. ప్రధాని నరేంద్ర మోదీ, వాణిజ్య మంత్రి పియూష్ గోయెల్ తో కలిసి తన ఇంటికు వచ్చి పండుగ జరుపుకోన్న తర్వాత భారత-సౌదీ సంబంధాల పటిష్ఠతలో తన సౌదీ పర్యటన ముఖ్యమని చెప్పారని అన్నారు. రియాధ్ లో ప్రవాసీయులు బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..



పండుగ మధ్యలో తాను సౌదీకి రావాల్సి వచ్చిందన్నారు. అయితే, మిగిలిన సంక్రాంతిని తోటి తెలుగు వారి మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని కిషన్ రెడ్డి అన్నారు. కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సంక్రాంతి మధ్యలో సౌదీ అరేబియా వెళ్లారు. ఖనిజ భవిష్యత్తుపై జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో ఆయన పాల్గొనడానికి వెళ్లారు. ఈ సందర్భంగా సౌదీ అరేబియా లోని తెలుగు ప్రవాసీ సమాజం కిషన్ రెడ్డికి నీరాజనం పలికింది.

## రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలపై నేతల చర్చ

మొదటిపేజీ తరువాయి..

అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. సుమారు గంటన్నర పాటు వివిధ అంశాలపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు. ఫిబ్రవరి తొలి లేదా రెండో వారంలో రాష్ట్రంలో రాహుల్ గాంధీ సభ ఉంటుందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కేసీ వేణుగోపాల్‌తో కాంగ్రెస్ నేతల భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'సూర్యాపేట లేదా ఖమ్మంలో రాహుల్ సభ ఉండే అవకాశముంది. ఈ నెలాఖరులోపు నామినేటెడ్, కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీ ఉంటుంది. కేబినెట్ విస్తరణపై సీఎం, అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. పీసీసీ కార్యవర్గం కూర్పుపై చర్చించాం. ప్రజల్లో ఉన్నవారికే డీసీసీ అధ్యక్ష పదవులు' ఇస్తాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫిబ్రవరిలో తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారుపై ఢిల్లీలో కేసీ వేణుగోపాల్ తో రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు చర్చించారు.

**PUBLIC NOTICE**

This to inform to the general public at large that, Kumbhar Pavan Kumar s/o Late K Ashok, has inherited the plot No. 2 in Sy No. 41/A situated at Mavala Dist. Adilabad, within the limits of Adilabad Municipality.
That, the original Sale Deed registered document No. 1896/2007 and its link document No. 885/2002, 82/2000 and 377/94 are lost.
If any one has any claim, right, title or interest of any kind in the said property, they may contact the undersigned within 7 days of the publication of this Notice, with all documents of claim and title.
If no objection is received within 7 days, then the bank will proceed to complete the other formalities for the mortgage and if any claim and objection arise, it shall be deemed to have been waived.

**Bipin Kumar Patel**
**Advocate,**
**ADARSH Building,**
**N.H.No.44, Adilabad 504001**
**Cell: 9440005500**
**Dt:13-01-2025**

**CHANGE OF NAME**

I, **IMRAN CHAUSH ASLAM CHAUSH S/O ASLAM CHAUSH** (old name) born on 02-05-1991 at Kinwat earlier was Holding Passport No. Y3053195 DT: 22-05-2024 hereby changing my Name and henceforth in future I would be known as **IMRAN CHAUSH S/O ASLAM CHAUSH (new name)** H.No. 3-4-136/3, Thatiguda Adilabad -504001, Telangana State.

**DECLARANT.**
**IMRAN CHAUSH**
**S/O ASLAM CHAUSH**

**Place: Adilabad**
**Date: 12-01-2025**

## 4వ రోజు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహణ

### జనవరి 20న ఛలో కలెక్టరేట్ కు- సీఐటీయూ పిలుపు

**బెల్లంపల్లి, జనవరి 15(ప్రజాజ్యోతి):**
బెల్లంపల్లి ప్రభుత్వ 100 పడకల ఏరియా ఆసుపత్రిలో పనిచేసే ఔట్సోర్సింగ్ కార్మికులకు






సదరు ఏజెన్సీ కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించకపోవడం, పిఎఫ్, ఈఎస్ఐ లో కోత విధించడం జరుగుతుంది. దినిపై చేపట్టిన నిరసన కార్యక్రమం బుధవారం రోజున 4వ రోజుకు చేరింది. అస్పత్రి లో నల్ల బ్యాడ్జిలు ధరించి విధులు నిర్వహించిన కార్మికులు. జిల్లా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలి. లేకుంటే జనవరి 20న ఛలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ నిరసన కార్యక్రమంలో అస్పత్రి అవుట్ సోర్సింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో సర్వే చేయాలి

**జన్నారం జనవరి 15 (ప్రజా జ్యోతి న్యూస్ ):**
జన్నారం మండలంలోని అన్ని గ్రామాలలో సర్వేను క్షేత్రస్థాయిలో పూర్తిగా నిర్వహించాలని





తహసిల్దార్ %జ%. రాజ మనోహర్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల అమలు కోసం క్షేత్రస్థాయిలో సర్వే చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు, అంగన్వాడీ టీచర్లతో సమావేశం నిర్వహించారు. ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులతో పాటు సంక్షేమ పథకాలపై పూర్తి సర్వే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి. రామ్మోహన్, ఎంపీ ఓ. జలంధర్, ఆర్ ఐ లు. భానుచందర్, గంగజల, ఏఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ అయ్యప్ప సేవా సన్నిదానంలో మకరవిళక్కు పూజలు

### -అయ్యప్ప దీక్షలు విరమించిన భక్తులు

**నస్పూర్, జనవరి 15 (ప్రజాజ్యోతి):**
శ్రీరాంపూర్ కాలనీ అయ్యప్ప సేవా సన్నిదానంలో బుదవారం రాత్రి అయ్యప్ప స్వామి భక్తులు మకరవిళక్కు పూజలు, సంక్రాంతి వేడుకలు ఘణంగా నిర్వహించారు. శ్రీరాంపూర్ కాలనీ అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచార సమితి అధ్యక్షుడు, అయప్ప సేవా సన్నిదానం అధ్యక్షుడు బొడ్డు లక్ష్మన్, ఉపాధ్యక్షుడు జక్కెన రమేష్, ప్రధాన కార్యదర్శి భాస్కర్ల రాజేశం ల ఆద్వర్యంలో అయ్యప్ప సేవా సన్నిదానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శభరిమళ అయ్యప్ప సన్నిదానం వద్ద పొన్నంబళ రేడుపై దర్శన మిచ్చిన మకర జ్యోతిని ప్రత్యక్ష ప్రసారం ద్వారా భక్తులు వీక్షించారు. అఖండ భజనతో అయ్యప్ప స్వామి నామ స్మరణతో భక్తి పారవశ్యంలో తేలిపోయారు. అనతరం సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సన్నిదానం అధ్యక్షుడు బొడ్డు లక్ష్మన్ మాట్లాడుతూ.. శ్రీరాంపూర్ కాలనీ అయ్యప్ప సేవా సన్నిదానంలో 41 రోజులు దీక్షలు చేపట్టి అయ్యప్ప స్వామి పూజలు చేసి శబరిమలకు వెళ్లి రావడం జరిగిందని చెప్పారు. బుధవారం 30 మంది అయ్యప్ప దీక్షలు విరమించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గాదాసు రాజు, దాసరి నవీన్, కళ్యాణ్, బజ్జూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## దేశ రక్షణలో జవాన్ల సేవలు మరువలేనివి

**బెల్లంపల్లి, జనవరి 15(ప్రజాజ్యోతి)**
దేశ రక్షణలో జవాన్‌ల సేవలు మరువలేనివని వాసవి క్లబ్




ఇంటర్నేషనల్ డిస్టిక్ 107 ఏ కార్పొరేట్ వైస్ చైర్మన్ గోల్డెన్ స్టార్ సంతోష్ కుమార్ అన్నారు బుధవారం ఆర్మీ దినోత్సవం సందర్భంగా శ్రీనగర్ (జమ్ము కాశ్మీర్) లో విధులు నిర్వహిస్తున్న తాండూరు మండల కేంద్రము సుభద్ర నగర్ కి చెందిన ఆర్మీ జవాన్ పుప్పాల లక్ష్మన్ ను మాదారం టౌన్ షిప్ కు చెందిన ఆర్మీ జవాన్ గోనె రాజేంద్రప్రసాద్ త్రిపుర నూట నలభై బెటాలయంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఫిబ్రవరి 8 2011లో మృతి చెందారు వారి తల్లి గోనె రాజమ్మను శాలువాతో సత్కరించి స్వీట్స్ అందజేశారు ఈ సందర్భంగా వాసవి క్లబ్ తాండూర్ అధ్యక్షుడు మైలారపు మధుసూదన్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ఆర్మీ జవాన్‌లు ప్రాణాలను ఫణంగా పెట్టి బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు కుటుంబానికి దూరంగా ఉండి చలి ఎండలను సైతం లెక్క చేయకుండా




విధులు నిర్వహిస్తున్నారని ఆర్మీ సేవలు కొనియాడారు. 145 కోట్ల ప్రజల ప్రాణాలకు రక్షణగా ఉన్న జవాన్‌లకు ఎంత చేసినా తక్కువే అన్నారు 1948 జనవరి 15న కమాండర్ కరియప్ప బాధ్యతలు స్వీకరించారని వారికి గుర్తుగా ఏటా ఆర్మీ దినోత్సవం నిర్వహిస్తారన్నారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ తాండూర్ కార్యదర్శి మని కృష్ణ కోశాధికారి రచకొండ మహేష్ సభ్యులు సామా రమేష్ కాసం భాస్కర్ వూటురి నరేష్ పుల్లూరి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జనహిత సేవలు అభినందనీయం

### బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్.

**బెల్లంపల్లి, జనవరి 15(ప్రజాజ్యోతి)**
జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 308 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం నిర్వహిస్తున్నామని 308 వ సారి దాత బెల్లంపల్లి ఏసిపి ఏదెల్లి వాణి-రవి కుమార్ దంపతుల కుమారుడు ఏదెల్లి సాయి చరణ్ 23 వ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు మరియు నానమ్మ నర్సమ్మ,







జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. జనహిత సేవా సమితి సభ్యులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, నిత్య జనగణమన జాతీయ గీతాలాపన కార్యక్రమం, చలివేంద్రం ఏర్పాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనహిత సభ్యులు అన్నదాత బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్ ని శాలువతో సన్మానించి మెమోంటో అందజేసి సత్కరించారు. జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం అన్నయ్య సాయి చందన్ యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి ఎన్ జి ఓ బెల్లంపల్లి బాధ్యులు హనుమాండ్ల మదుకర్ మరియు జనహిత సేవా సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కాంపెల్లి విజయ్ కుమార్, గౌరవ సలహాదారులు సేవా రత్న మురుకూరి బాలాజీ, కందుల రాజన్న, పూదరి నగేష్ గౌడ్,సాయి ఈశ్వర్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, జనవరి 15(ప్రజాజ్యోతి)**
మంచిర్యాల జిల్లా బీ బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలో ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో అందిన దరఖాస్తుల సంబంధిత దరఖాస్తుదారుల వివరాల నమోదులో రైతు భరోసా, రేషన్ కార్డు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగంగా తాండూరు మండలంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంను సందర్శించి బెల్లంపల్లి రాజస్వ మండల అధికారితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇతర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని, ప్రజా సంక్షేమ పథకాల అమలు ద్వారా జిల్లాలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమలు చేస్తున్న పథకాలలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. దరఖాస్తుదారులలో అర్హులైన వారిని ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి జాబితాను రూపొందించాలని తెలిపారు. అర్హుల జాబితాను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అందించాలని తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీస పని దినాలు ఉన్న వారి వివరాలతో అర్హుల జాబితా రూపొందించాలని, ఉపాధి హామీ కూలీల ఆధార్ కార్డును అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారు చేయాలని, వ్యవసాయ అధికారులు రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని



తెలిపారు. రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని, రేషన్ కార్డుల కొరకు పేర్ల తొలగింపులు, చేర్పులు, నూతన కార్డుల కొరకు అర్హత గల వారి జాబితాను రూపొందించాలని, వారి ఆదాయ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు పథకాల వారీగా అధికారులను నియమించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## పుట్టినరోజు సందర్భంగా.. యువకుని రక్తదానం

**బోథ్, జనవరి 15 (ప్రజా జ్యోతి)**
బోథ్ మండలంలోని సాకేర గ్రామానికి చెందిన హిందూ వాహిని సభ్యుడు విష్ణు యూత్ అధ్యక్షుడు జాదవ్ పవన్ తన పుట్టినరోజు సందర్భంగా బుధవారం రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన యువకుడు. ఈ సందర్భంగా జాదవ్ పవన్ మాట్లాడుతూ నేడు






సమాజంలో పుట్టిన రోజు వేడుకలను ఆడంబరంగా నిర్వహించుకుంటూ డాబు దర్పాన్ని ప్రదర్శిస్తూ వృధా ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో ఆ యువకుడు అలా కాకుండా తన పుట్టినరోజు సందర్భంగా వినూత్నంగా ఆలోచించి తన మిత్ర బృందంతో కలిసి అదిలాబాద్ పట్టణంలోని కళావతి రక్త నిధి కేంద్రంలో రక్తాన్ని అందించి పలువురికి ఉపయోగపడే విధంగా ఉండాలని ఉద్దేశంతో సేవా కార్యక్రమాన్ని చేసినట్లు తెలిపారు. అలాగే రక్తదానం చేయడమే కాకుండా భైంసా ఐక్యత సేవా సమితి ద్వారా అనాధలకు వృద్ధులకు అన్నదానం తో పాటుగా గోమాతలకు పశుగ్రాసాన్ని అందించి ఆదర్శంగా నిలిచారు. అంతేకాకుండా రక్తదానం ప్రాణదానం అనే దానితో ముందుకు వెళ్ళాలి అని రక్తదానం చేయడం వల్ల పురుషులలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది అని ఒక్క రక్తదానం ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుందని రక్తదానం చేయడం వల్ల రక్త కణాలను పొందిన వ్యక్తికి ప్రయోజనం చేకూర్చడమే కాకుండా దాత ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలి అని అన్నారు. జన్మదిన సందర్భంగా భైంసా ఐక్యత సేవా సమితి ద్వారా గోవులకి పశుగ్రాసం, పేద ప్రజలకు అన్నదానం చేసే అవకాశం కల్పించిన ఐక్యత సేవాసమితికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని జాదవ్ పవన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రబృంద సభ్యులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభించిన గజానంద్ నాయక్

**నార్నూర్ జనవరి 15(ప్రజా జ్యోతి )**
ఖండేవ్ జాతర సందర్భంగా నిర్వహించనున్న క్రికెట్ పోటీలకు టోర్నమెంట్ ను లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్



గజానంద్ నాయక్ ప్రారభించారు. స్నేహపూర్వకంగా పోటీలు జరగాలని అన్నారు. క్రీడాకారులకు ఇబ్బందులు కలగకుండా పోటీలు నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్, %జూఖఎం% ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్లు తొడసం నాగోరావ్, షేక్ దాదే ఆలీ, %ఋణూ% చైర్మన్ దిగంబర్ ఆడే, పెసా చైర్మన్ సికిందర్ రాథోడ్, %ూవీజ% డైరెక్టర్ జాదవ్ కైలాష్, %జూఖఎం% డైరెక్టర్ కాంతారావు, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు వసంత్ ఆడే, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవరావు లోఖండే, రాథోడ్ దత్తారాం, బానోత్ ప్రణిత, , రాథోడ్ దిలీప్, మహమ్మద్ ఖురేషి, రాథోడ్ సుభాష్, రాథోడ్ అశోక్, బీజేపీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఆడే విలాస్,నిర్వాహకులు రాథోడ్ భిక్షపతి, అమరేందర్, జాకూరుల్లా ఖాన్, కాంగ్రెస్ యువ నాయకులు మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ, వార్డు సభల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు

### అధికారులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దిశానిర్దేశం

**నిర్మల్ అర్బన్ జనవరి 14 ( ప్రజాజ్యోతి )**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి ఈనెల 22వ తేదీ వరకు అర్హుల గుర్తింపు ప్రక్రియను పూర్తిచేసి, పంచాయతీలలో గ్రామ సభలను, పట్టణాలలో వార్డు సభలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 26 నుండి పై పథకాలను అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో, చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా దిశానిర్దేశం చేశారు. రైతు భరోసా పథకం కింద ప్రభుత్వం పట్టా పాస్ పుస్తకాలు కలిగిన రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లను కలుపుకొని ప్రతి యేటా ఎకరానికి రూ. 12,000 చొప్పున నేరుగా వారి ఖాతాలలో నగదు జమ చేయనుందని తెలిపారు. భూభారతి(ధరణి) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమి విస్తీర్ణం ఆధారంగా రైతు భరోసా పథకం కింద అర్హులైన వారిని గుర్తించాలని సూచించారు. సాగు భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సాలీనా 12 వేల రూపాయలు అందించేందుకు ఉద్దేశించిన



ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. పథకాలను సమర్థంగా అమలు చేసేందుకు ఇప్పటికే లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈనెల 22వ తేదీ వరకు అర్హుల గుర్తింపు ప్రక్రియను పూర్తిచేసి, గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో అర్హులకు పథకాలు అందేందుకై తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాయ, పౌరసరఫరాల అధికారులు, ఎపిఎంలు, అధికారులచే సమన్వయ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందేలా లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించాలన్నారు. కొత్త ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీకై క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హౌ ప్రభుత్వ నిబంధనలకు లోబడి తలసరి ఆదాయం, భూమి కలిగి ఉన్న కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను అందించడమే కాకుండా, పాత కార్డులలో మార్పులు చేర్పులను సైతం చేపట్టాల్సి ఉ ంటుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి కూడా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవహరించాలని, అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చొరవ చూపాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో సందేహాలు ఉన్నట్లయితే మండల స్థాయిలో తాహసిల్దారులను, కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 6305646600 ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో అదన కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, నిర్మల్ భైంసా ఆర్డీవోలు రత్నకళ్యాని, కోమల్ రెడ్డి లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రభుత్వాలు ప్రోత్సహించి తగిన గుర్తింపు ఇవ్వాలి

### గోపాల్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జనవరి14:**
నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధి లోని అయ్యావారిపల్లి లో డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతితులుగా వ్యవసాయ



కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ హాజరై మాట్లడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువతను ప్రభత్వం క్రీడాల్లో రాణి0చేటట్లు ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వం యువతను విస్మరించడం వల్లనే డి వై ఎఫ్ ఐ ఆ భాద్యతను తీసుకోని యువతకు క్రీడాపోటీలు నిర్వహించి వారిలో ఉన్న నైపుణ్యతను వెలికి తీస్తుందని అన్నారు. విద్యార్థులు యువత భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్యలో చేరి నిరుద్యోగ, విద్యార్థి సమస్యల పరిష్కరానికి పోరాటం చేస్తుందని అన్నారు.గ్రామ అభివృద్ధి కి యువత ముందుండి సేవ కార్యక్రమాలు చేయాలని అన్నారు.ఈకార్యక్రమం లో రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్, డి వై ఎఫ్ ఐ నాయకులు అరుణ్, వెంకటయ్య, బాల్ రెడ్డి, అంజప్ప, బలవర్ధన్ రెడ్డి, చిన్నయ్య, పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు అందజేసిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**జడ్చర్ల జనవరి 14 (ప్రజా జ్యోతి) :**
నియోజకవర్గంలో స్వర్గీయ కల్లేపల్లి జగన్నాథ్ రెడ్డి స్మారకార్థం కుమారుడు కాంగ్రెస్



పార్టీ సీనియర్ నాయకులు భరత్ కుమార్ రెడ్డి రాజాపూర్ మండలం లోని కల్లెపల్లి గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు మంగళవారం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మెమోంటోస్ అందజేసి వారిని అభినందించారు.ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉత్సాహం గా యువకులు క్రీడల్లో పాల్గొలని యువకుల ను ఉదేశించి మాట్లాడారు. అనంతరం రాజాపూర్ మండల కేంద్రంలో క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కృష్ణయ్య, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, భారత్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న యువనేత అభిమన్యు రెడ్డి

**జడ్చర్ల జనవరి 14 (ప్రజా జ్యోతి)**
నియోజకవర్గంలోని రాజాపూర్ మండలంలో చోక్కంపేట్ గ్రామ పరిధిలో శ్రీశ్రీశ్రీ తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలు, బండ్ల కార్యక్రమనికి హాజరై తిరుమలనాథ



స్వామి వారిని దర్శించుకున్న బిఆర్ ఎస్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ప్రజాప్రతినిధులు, యువకులు అలాగే దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అభిమన్యు రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ నాయకులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోడిపందాలు ఆడుతున్న నలుగురు అరెస్ట్

**(ప్రజా జ్యోతి) జనవరి/14/2025:**
కృష్ణ మండలం పరిధిలోని వాసునగర్ శివారురిలోనీ కోడిపందాల ఆట ఆడుతూ రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయిన నలుగురు వ్యక్తులు, అందరూ సంక్రాంతి వేడుకల్లో మునిగిపోతే కొందరు మాత్రం కోడి పందాలు నిర్వహిస్తున్నారు. దీనిపై పక్కా సమాచారం అందుకున్న కృష్ణ ఎస్సై నవీద్ తన సిబ్బందితో మంగళవారం కృష్ణ మండలంలోని వాసునగర్ శివారులో కోడిపందాలు స్థావరంపై దాడి చేశారు. వారి వద్ద నుంచి రూ.3800 నగదు, రెండు కోడిపుంజులను స్వాదినం చేసుకున్నారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు.



# వైభవంగా సద్గురు క్షీరలింగేశ్వర స్వామి రథోత్సవం

### స్వామివారిని దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 14 (ప్రజా జ్యోతి):**
నారాయణపేట జిల్లా క్రిష్ణా మండల కేంద్రంలోని కృష్ణానది ఒడ్డున ఉన్న



మహాతపస్వి శ్రీ సద్గురు క్షీరలింగేశ్వర సంస్థాన కమరి మఠం సూక్షేత్రం నందు శ్రీ సద్గురు క్షీరలింగేశ్వర మహాస్వాముల జాతర మహోత్సవము మరియు 74వ పుణ్యతిథి కార్యక్రమంలో భాగంగా మకర సంక్రాంతిని పురస్కరించుకొని శ్రీ సద్గురు క్షీరలింగేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమాన్ని కన్నులపండగగా నిర్వహించారు. క్షీరలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా తెల్లవారుజామున కృష్ణా జలాలను తీసుకువచ్చి స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం క్షీరలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేకంగా రుద్రాభిషేకం, మహాగణారాధనా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. మకర సంక్రాంతిని పురస్కరించుకొని ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాలతో పాటు కర్ణాటక,మహారాష్ట్ర నుండి వేలాది మంది భక్తులు ఇక్కడకు విచ్చేసి కృష్ణా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులతో క్షీరలింగేశ్వర స్వామి





ఆలయం కిటకిటలాడింది. భక్తులు స్వామి వారిని దర్శనం చేసుకుని వారు తీసుకొచ్చినటువంటి పిండి వంటకాలను పండగ పూట కుటుంబ సభ్యులతో కలిసి స్వీకరించారు. శ్రీ సద్గురు క్షీరలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా మఖ్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించే స్వామివారిని దర్శనం చేసుకున్నారు.
సాయంత్రం శ్రీ క్షీరలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసి పల్లకిలో కూడ్లిగివారి డోళ్ళు, విశేషమైన చండిమేళ వాద్య నాదంతో ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారిని రథంపై ప్రతిష్ఠించి పూజలు చేసి మహా మంగళహారతి ఇచ్చారు. శ్రీ క్షీరలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వేలాదిమంది భక్తులు స్వామి నామాలు స్మరిస్తూ రథోత్సవాన్ని లాగారు. వేలాదిమంది భక్తులతో శ్రీ క్షీరలింగేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమం శోభయమానంగా సాగింది.
ఈ కార్యక్రమంలో బికేఆర్ ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ మహదేవ్,నియోజకర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మారెడ్డి,రాజప్ప గౌడ్, చెన్నయ్య సాగర్,అనంద్ గౌడ్,విజయ్ గౌడ్,కూన్సి నాగేందర్,నాగేశ్వర్ రావు, క్రిష్ణమూర్తి, తమ్మప్పా,కృష్ణారెడ్డి,రాజేందర్,వెంకట్రాములు, వివేక్,టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఈశ్వర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల లేఖ కాదు బెదిరింపుల లేఖ

### -జిల్లా ఎస్పీ జానకి
### -మూడు రోజుల్లోనే కేసును ఛేదించిన పోలీసులు

**జడ్చర్ల జనవరి 14 (ప్రజా జ్యోతి):**
జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రవర్తన బాగోలేదని,పద్ధతి




మార్చుకోవాలని హెచ్చరిస్తూ రాసిన లేఖ ఫేక్ అని,అది స్థానికులు రాసిన బెదిరింపు లేఖ అని జిల్లా ఎస్పీ జానకి తెలిపారు.
ఈ సంధర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రంగారెడ్డిగూడ గ్రామానికి చెందిన షేక్ రఫీక్,కమ్మరి భగవంతు,అదే గ్రామానికి చెంది షాద్ నగర్ లో నివాసం ఉంటున్న ఆర్ఎంపి డాక్టర్ మహ్మద్ షా అలి,షేక్ తవ్ ఫిక్ లు కలిసి షాద్ నగర్ లోని ఒక ప్రింటింగ్ ప్రెస్ లో భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరు ఒక లెటర్ ప్యాడ్ ను ప్రింట్ చేయించి బెదిరింపు లేఖను రాసి రంగారెడ్డిగూడ లోని చిత్తనూరి రవి కుమార్ ఇంటి గోడ పై ప్రజలకు కనిపించే విధంగా షేక్ తవ్ ఫిక్ అతికించారని ఆమె వివరించారు.ఎన్నికలకు ముందు ఏ1 గా ఉన్న షేక్ రఫీక్ గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ,ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వెంబడి ఉండేవాడని, అనిరుధ్ రెడ్డి ఎమ్మెల్యే గా గెలిచాక తనకు ఎలాంటి ఆర్థిక లాభం లేదని భావించి,బీఆర్ఎస్ పార్టీ లో చేరి ఎమ్మెల్యే పై కోపం పెంచుకొన్నాడని తెలిపారు.ఆయన పరువు ప్రతిష్టలకు భంగం కలిగించాలనే ఉద్దేశ్యంతో మిగతా ముగ్గురిని కలుపుకొని ఈ పన్నాగం పన్నినట్లు ఆమె తెలిపారు.ఇట్టి విషయాన్ని షేక్ రఫీక్ పై అనుమానం వ్యక్తం చేసి పోలీస్ స్టేషన్ లో విచారించగా,తాను చేసిన నేరాన్ని ఒప్పుకున్నట్లు ఆమె తెలిపారు.జిల్లా ఎస్పీ జానకి నేతృత్వంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో మూడు రోజుల్లోనే మహబూబ్ నగర్ పోలీసులు కేసును ఛేదించి మరోమారు తమ ప్రతిభను చాటుకున్నారు. డిఎస్పీ వెంకటేశ్వర్లు,జడ్చర్ల సీఐ నాగార్జున గౌడ్,కె.రవి తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ దీన్నేలో సిసి రోడ్ల వర్క్ ను ప్రారంభించిన చైర్మన్లు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 15:**
అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం గోపాల్ దీన్నే





గ్రామములో,చతిస్గడ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి ఎస్ఎ,సంపత్ కుమార్ ఆదేశాల మేరకు 9,క్షల సిసి రోడ్ వర్క్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా పాల్గొన అలంపూర్ మార్కెట్ చైర్మన్ దొడ్డప్ప,గద్వాల జిల్లా గ్రంధాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్ పాల్గొని భూమి పూజ చేసి వర్క్ ను ప్రారంభించడం జరిగింది.ఈకార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ నాయకులు అలంపూర్ మార్కెట్ చైర్మన్ దొడ్డప్ప,వైయస్ ఛైర్మెన్ కుమార్,గద్వాల జిల్లా గ్రంధాలయ చైర్మన్,నీలిశ్రీనివాస్,ఇటిక్యాల మండల అధ్యక్షుడు రుక్మందర్ రెడ్డి,ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్,ఎర్రవల్లి మండల మైనార్టీ అధ్యక్షుడు అల్లా బకాస్, ఉండవెల్లి మండల అధ్యక్షుడు గోపాల్, మానవపాడు మండల అధ్యక్షుడు జగన్మోహన్ నాయుడు,మాజీ జెడ్పిటిసి మద్దిలేటి నాయుడు,గోపాల్దిన్నె కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకట్రాంరెడ్డి,మహేశ్వర్ రెడ్డి,మద్దిలేటి,బజార అన్న,సులోమాన్, పరుశరాముడు,ఎమ్మార్ చెరువు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్, మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### -వ్యవసాయ రంగానికి పెద్దపీట
### -రైతు సంబరాలలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూలు,జనవరి 15(ప్రజాజ్యోతి)**
రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్.కూచిపూడి రాజేష్ రెడ్డి అన్నారు.సంక్రాంతి పర్వదినాన్ని



పురస్కరించుకొని నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామ శివ రామాలయ దేవస్థానం తూడుకుర్తి రైతుసంబరాలలో భాగంగా అంతర్ రాష్ట్ర సీనియర్ విభాగ వృషభ రాజులచే బండలాగు పోటీలను బుధవారం నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూరైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజాపాలనలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిందన్నారు.బండలాగుడు పోటీలు గ్రామీణ రైతులను ఉత్సాహ పరుస్తాయని,ఈ పోటీల పట్ల రైతులు ఆసక్తిక నపరిచారన,మైదానంలో ఎద్దుల విన్యాసాలు కనువిందు చేశాయని, వ్యవసాయరంగానికి ప్రాముఖ్యతనిస్తూ రైతులకు నూతన ఉత్సాహాన్ని కలిగించేందుకు,పశుసంపదను పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతోదోహదపడతాయని అన్నారు.రైతుల శ్రేయస్సుకు ఉపయోగపడే విధంగా ఇలాంటి పోటీలు ముందు కూడా




నిర్వహించేందుకు సహకరించాలని, గ్రామీణ సంస్కృతిని అద్దంపట్టే విధంగా పోటీలనుఏర్పాటుచేసిన నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణా రావు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో రోగులకు దుప్పట్ల పంపిణీ

**నాగర్ కర్నూల్, జనవరి 15ప్రజాజ్యోతి:**
నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని నాగనూలు గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బుధవారం రోగులకు పండ్లు పంపిణీ చేశారు.సామాజిక సేవలో భాగంగా ఫ్రెండ్స్ సేవా సంఘాన్ని ఏర్పాటు చేసి వివిధ కార్యక్రమాలలో నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు చంద్రకంటి మహేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ రఘు, ఆర్ ఎం ఓ ప్రశాంత్, రామచంద్రయ్యలతో, ఫ్రెండ్స్ సేవా సంఘం సభ్యులు



రాజు, శేఖర్, సౌజన్య,రాజేందర్, సురేష్, కరుణాకర్ రెడ్డి,గడ్డం సాయి, శంకర్, చందు, మధుబాలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు

**-ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించిన సోమనాద్రి సతీమణి డా,హరిత**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 15:**
ముగ్గుల పోటీల సంబరాలు అంబరాన్నంటే విధంగా నిర్వహించిన ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోమనాద్రి పోతురాజు సతీమణి డా. హరిత అలంపూర్ నియోజకవర్గం





ఎర్రవల్లి మండలంలోని జింకలపల్లి గ్రామంలో మరియు కొండపేట గ్రామంలో లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణోత్సవంలో నందు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని మహిళలు వేసిన ముగ్గుల పోటీలో పాల్గొని వారికి చక్కటి ప్రోత్సాహం అందించారు. అదే విధంగా పోటీల్లో గెలుపొందిన వారికి వివిధ రకాల వస్తువులు బహుమతుల రూపంలో ఇవ్వడం జరిగింది.డా, హరిత మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన్ని కనుల పండుగగా జరుపుకోవాలని,కులమత భేదాలు లేకుండా సంతోషంగాఉండాలని,దాన్యరాశులు పుష్కలంగా పండి రైతుల ఇండ్లలోసుఖసంతోషాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సో మనాద్రి పోతురాజు గారు,డా, హరిత,మరియు ఐటిక్యాల మాజీ జడ్పీటీసీ లాలిత,గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# గ్రామసభలు జవాబుదారీ తనంగా నిర్వహించాలి..

* కలెక్టర్ ప్రావిణ్య



**ఆత్మకూరు, జనవరి 15, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు గాను నిర్వహించే గ్రామ సభలు జవాబు దారీతనంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మండల్ స్థాయి ఆఫీసర్స్ పంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్ తో నిర్వహించిన అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమం, గ్రామ స్థాయి బృందాలు మరియు క్లస్టర్ స్థాయి అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ.. ఈనెల 21 నుంచి 25 వరకు నిర్వహించే గ్రామసభలు ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై నిర్దేశించిన భూములను, మైనింగ్ భూములను వివరాలు ఖచ్చితంగా సేకరించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం కొనుగోలు చేసిన భూముల వివరాలు సూచించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి సేకరించిన వివరాలను గ్రామపంచాయతీ నోటీసు బోర్డుపై వివరాలు ఉంచి అభ్యంతరాలను స్వీకరించాలని, సేకరించిన వివరాలను మండల స్థాయి అధికారులకు తెలియజేయాలన్నారు. లేఅవుట్ మినహా, పడావున్న భూములను కూడా రైతు భరోసా పథకానికి అర్హులుగా గుర్తించాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఆదాయ వివరాలను సేకరించి అర్హులైన రేషన్ కార్డుల జాబితాలు లబిదారులు మధ్య దళారులను ఆశ్రయించకుండా సరియైన రీతి లో అర్హులైన వారి జాబితాలు గ్రామ సభలో ప్రజలకు నివేదించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ సభలకు ముందే ఒకరోజు ప్రజలను వచ్చి అభ్యంతరాలను సేకరించి, ఉన్నతాధికారుల సలహా మేరకు తుది జాబితాను తయారుచేసి గ్రామ సభలలో జాబితాను ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామసభలలో స్థానిక లబ్ధిదారులతోపాటు గ్రామస్థాయి ఇందిరమ్మ కమిటీలను కూడా ఆహ్వానించాలని కలెక్టర్ సూచించారు. పెండింగ్ సర్వేలు ఉన్న యెడల రేపటి లోగా పూర్తి చేయాలని, సేకరించిన డేటాను పూర్తిస్థాయిలో భద్రంగా ఉంచి కంప్యూటర్ రీజన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయి కమిటీలు, సబ్ కమిటీలు వారికి నిర్దేశించిన విధంగా పూర్తి స్థాయిలో సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో కె.నారాయణ, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏవో శ్రీనివాస్, ఎంపిఓ విమల , గ్రామపంచాయతీ కార్యద ర్శులు, స్పెషల్ అధికారులు ఏఈఓ లు, ఏఈవోలు, ఆర్ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

## సగర ఉప్పర సంఘం మండల కమిటీ ఎన్నిక

* అధ్యక్షుడిగా జూకంటి సురేష్



**భూపాలపల్లి బ్యూరో జనవరి 14 (ప్రజాజ్యోతి)** మహాదేవపూర్ మండల సగర ఉప్పర సంఘం నూతన కమిటీని మంగళవారం రోజున జిల్లా సగర ఉప్పర హడాహక్ కమిటీ కన్వీనర్ కురిమిళ్ళ కుమార స్వామి మరియు జిల్లా మాజీ అధ్యక్షుడు ఎంజాల రమేష్, రాజన్న, శ్రీధర్, సుధాకర్ గార్ల ఆధ్వర్యంలో జూకంటి సురేష్ ను మండల సగర ఉప్పర సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించి అధ్యక్షునిగా ఎన్నుకున్న పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటూ నాకిచ్చిన అవకాశాన్ని అందరి సలహాలు సూచనలతో ముందుకు పోతానని సగర ఉప్పర సంఘం కృషికి ఎల్లవేళలా నా వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షుడిగా పోలంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా జూకంటి రాజేందర్, కోశాధికారిగా జూకొంటి సందీప్ కుమార్, ఉపాధ్యక్షుడిగా కుడుపాక కృష్ణ, కాని గంటి కిరణ్, సంయుక్త కార్యదర్శిగా ఆయిలి సాంబమూర్తి, పోతుల రాకేష్, ప్రచార కార్యదర్శిగా మస్క రాజశేఖర్ నియమితులయ్యారు.

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన పూర్వ స్నేహితులు



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 15** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను ఆయనతో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు పూర్వ విద్యార్థులు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి నెలలో నిర్వహించే పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి సంబంధించి ఎమ్మెల్యే తో చర్చించారు. ఫిబ్రవరి నెలలో తేదీ నిర్వహిస్తే ఖచ్చితంగా హాజరవుతానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వైజాగ్ ఎంపీఐ తాళ్లపల్లి రాజన్న, గౌడ్, మారగాని సదానందం గౌడ్, మారగాని శ్రీనివాస్ గౌడ్ తదితరులున్నారు.

## తెలంగాణ గళం న్యూస్ పేపర్ క్యాలెండర్ ఆవిష్కరణ



**గణపురం జనవరి 15 తెలంగాణ గళం ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో బుధవారం తెలంగాణ గళం న్యూస్ పేపర్ క్యాలెండర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మోటపోతుల శివశంకర్,రేపాక రాజేందర్, ఎండి చోట మియా,నారగాని దేవేందర్,మాదం మమత సుధాకర్, ఓరుగంటి కృష్ణ,పెండ్యాల వెంకటేష్,మార్క కుమార్, దూడపాక దుర్గయ్య,ఓడాపెల్లి నరేందర్ ఓధాకర్ సమీర్ కార్తీక్ ఆదిల్ ప్రశాంత్ విశాల్ ఆనంద్ రోషిత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుండి పడి గీతా కార్మికుడికి గాయాలు



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 15** గణపురం మండల కేంద్రానికి చెందిన పుట్ట సంపత్ గౌడ్ అనే గీతా కార్మికుడు మంగళవారం తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం సంపత్ సంక్రాంతి పండగ రోజు సాయంత్రం తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో కాలుకు ఉన్న గుయ్యి జారడంతో కింద పడగా చెయ్యి. కాలు. చాతి కి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో చుట్టుపక్కల వారు 108 వాహనంలో భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రి తరలించారు. గాయపడ్డ గీతా కార్మికున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు మాదాసు రవి. మాజీ అధ్యక్షులు మార్క కుమార్ గౌడ్. మామిండ్ల వెంకటేశ్వర్లు. గౌడ్. ఆరెల్లి శంకర్ గౌడ్. మార్క కొమురయ్య గౌడ్. గౌడ సంఘం కమిటీ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మాజీ సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్సార్ .అర్ ఫౌండేషన్ అది నేత శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, జనవరి 15,ప్రజా జ్యోతి.** మండలంలోని కొండూరు గ్రామం మాజీ సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి అత్త కర్ర అమృతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి బుధవారం మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామం టిఆర్ఎస్ లీడర్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై మండిపడ్డ బిఆర్ఎస్ నాయకులు



* ఇందిరమ్మ రాజ్యమా ? పోలీసులు రాజ్యమా,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీరు సిగ్గుచేటు

**టేకుమట్ల జనవరి 14 ప్రజాజ్యోతి న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని అరెస్ట్ చేసిన సందర్భంలో టేకుమట్ల మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకోడాన్ని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని అక్రమంగా అరెస్టుచేయడం అత్యంత దుర్మార్గమైన చర్యఅని,పూటకో అక్రమ కేసు పెట్టడం.. రోజుకో బీఆర్ఎస్ నేతను అన్యాయంగా అరెస్టుచేయడం రేవంత్ రెడ్డి సర్కారుకు ఓ అలవాటుగా మారిందని ఇలా కొనసాగితే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు.హుజూరాబాద్ నియోజకవర్గంలో రైతు రుణమాఫీని ఎగ్గొట్టి,దళితబంధుకు పాతరేసిన కాంగ్రెస్ సర్కారును ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేకే ముఖ్యమంత్రి ఈ అణచివేత చర్యలకు దిగుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి భవిష్యత్తులో ప్రజలు బుద్ధి చెపుతారాన్నారు.ప్రజల పక్షాన ప్రశ్నించిన కౌశిక్ రెడ్డిపై కేసులు పెట్టడమే మీ ఇందిరమ్మ రాజ్యమా ? పోలీసులు రాజ్యమా అని మండిపడ్డారు.పోలీసుల నిర్బంధంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాజీ ఎంపీపీ బందెల నరేష్,మాజీ సర్పంచ్ ఉద్దమారి మహేష్ యాదవ్,మాజీ పిఏసిఎస్ మార్కెట్ డైరెక్టర్ మారం లింగారెడ్డి,టేకుమట్ల గ్రామశాఖ అధ్యక్షులు నిమ్మల స్వామి,బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు మమ్మద్ అక్రమ్, బందెల శ్రావణ్ లు ఉన్నారు.

## గోపనపల్లి దూడ మల్లయ్య స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**పర్వతగిరి జనవరి 15 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గోపనపల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం శ్రీ దూడ మల్లయ్య స్వామివారిని భోగి,సంక్రాంతి, కనుమ పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి ని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత కేఆర్ నాగరాజు దర్శించుకున్నారు. తొలుత ఆలయ అర్చకులు, డప్పు సప్పొళ్ళు, మంగళ వాయిద్యాలు, కళాకారులుతో ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కి స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బెల్లం రాధిక - రాజు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి నాగార్జున, మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలకు అర్హులను గుర్తించాలి

- మండల ప్రత్యేక అధికారి, జిల్లా పంచాయితీ అధికారి కల్పన



**పర్వతగిరి జనవరి 15 (ప్రజా జ్యోతి)** పర్వతగిరి మండల కేంద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సమావేశ మందిరంలో ప్రభుత్వము 26-01-2025 నుండి చేపట్టే 1) రైతు భరోసా 2)ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 3)కొత్త రేషన్ కార్డుల జారీ 4) ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాల పై రెవిన్యూ అగ్రికల్చర్ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైతు భరోసా వ్యవసాయానికి యోగ్యమైన అటువంటి భూములకు సంవత్సరానికి 12000 రూపాయలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 2023-2024 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో 20 రోజులు ఆపై పనిచేసి భూమి లేని నిరుపేద కూలి కుటుంబానికి సంవత్సరానికి 12000 రూపాయలు,రేషన్ కార్డు లేని నిరుపేదలను గుర్తించి కుల గణన లో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి రేషన్ కార్డు మంజూరి, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుని నిరూపేదలైన మరియు ఇంటి నిర్మాణానికి స్థలం ఉండి ఇల్లు లేనివారు/గుడిసెలు/ పెంకుటిల్లు/ మట్టిగోడలు, ఏసి షీట్స్ మరియు అద్దె ఇళ్లలో ఉన్న వారు అర్హులు. కార్యక్రమాలు అన్ని 16-01-25 నుండి 20-01-25 వరకు గ్రామ గ్రామన ఫీల్డ్ సర్వే 21-01-25 నుండి 24-01-25 వరకు గ్రామాల వారీగా గ్రామసభలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా పంచాయితీ అధికారి కల్పన,ఎంపిడిఓ శంకర్ ,తహశీల్దార్ వెంకటస్వామి , ఎంపీఓ పాక శ్రీనివాస్ , ఏ ఎం ఓ ప్రశాంత్ ,గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు, ఇతర మండల అధికారులు,రెవెన్యూ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు,పంచాయితీ కార్యదర్శులు, ఈసీ, టి ఏ, ఎఫ్ ఏ లు తదితరులు పాల్గొన్నారు.



## సగర ఉప్పర సంఘం మండల కమిటీ ఎన్నిక

* అధ్యక్షుడిగా జూకంటి సురేష్

**భూపాలపల్లి బ్యూరో జనవరి 15 (ప్రజా జ్యోతి)** మహాదేవపూర్ మండల సగర ఉప్పర సంఘం నూతన కమిటీని మంగళవారం రోజున జిల్లా సగర ఉప్పర హడాహక్ కమిటీ కన్వీనర్ కురిమిళ్ళ కుమారస్వామి మరియు జిల్లా మాజీ అధ్యక్షుడు ఎంజాల రమేష్, రాజన్న, శ్రీధర్, సుధాకర్ గార్ల ఆధ్వర్యంలో జూకంటి సురేష్ ను మండల సగర ఉప్పర సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించి అధ్యక్షునిగా ఎన్నుకున్న పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటూ నాకిచ్చిన అవకాశాన్ని అందరి సలహాలు సూచనలతో ముందుకు పోతానని సగర ఉప్పర సంఘం కృషికి ఎల్లవేళలా నా వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షుడిగా పోలంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా జూకంటి రాజేందర్, కోశాధికారిగా జూకొంటి సందీప్ కుమార్, ఉపాధ్యక్షుడిగా కుడుపాక కృష్ణ, కాని గంటి కిరణ్, సంయుక్త కార్యదర్శిగా ఆయిలి సాంబమూర్తి, పోతుల రాకేష్, ప్రచార కార్యదర్శిగా మస్క రాజశేఖర్ నియమితులయ్యారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎస్ఆర్ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ,జనవరి 15 ,ప్రజాజ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో బురాన్ పల్లి గ్రామంలో బి.అర్.ఏస్. పార్టీ నాయకులు దొమ్మటి మౌనిక ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి( 3) సంవత్సరాలు చిన్న పాప అనాధ అవటంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్ .ఆర్ .ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ రాథోడ్, ఫౌండేషన్ ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు లేతకుల మధుకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, గొల్లపల్లి రమేష్, గుండాల రవీందర్, తాళ్లపెల్లి కుమార్, బాల యాదయ్య, కప్పల రాజ్, దొమ్మటి అంజయ్య స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాయావతి జన్మదిన వేడుకలు



**మరిపెడ,జనవరి15 (ప్రజాజ్యోతి)** బహుజన్ సమాజ్ పార్టీ మరిపెడ మండల శాఖ ఆధ్వర్యంలో మరిపెడ మండల ఉపాధ్యక్షులు గుగులోత్ బాసు నాయక్ అధ్యక్షతన డోర్నకల్ నియోజక వర్గ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్ కార్యాలయం లో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిమాయావతి జన్మదిన వేడుకలుఘనముగా నిర్వహించారు.ఈ సందర్భముగా బాసు నాయక్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ బహుజనుల కోసం రాజ్యాధికారం లో రావల్సిన అవసరం ఉంది అని తెలియ చేసారు.దానికోసం బూత్ కమిటీ లు , సెక్టార్ కమిటీ లు తయారు చేసుకొని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో సన్నద్ధం కావాలి అని కోరారు.అలాగే ఈ దేశం లో బహుజనుల స్థితి గతులు కేవలం రాజ్యాధికారం తో మాత్రమే మారుతాయి అని అన్నారు, రాజ్యాధికారంలో వచ్చిన తరువాత మాత్రమే సాంస్కృతిక ప్రజా స్వామ్యం, సామాజిక ప్రజాస్వామ్యం,ఆర్థిక ప్రజా స్వామ్యం సాధించగలంఅనిఅన్నారు.రాజ్యాధికారం సాధించడం మన తుది లక్ష్యం అలాగే తరువాత సామాజిక పరివర్తన మన అంతిమ లక్ష్యం అని తెలియ చేసారు.పూలే అంబేద్కర్ సిద్ధాంతం తో కాన్షిరాం గారి పని విధానం లో బహైన్ కుమారి నాయకత్వాన్ని బల పరిచి ఈ రాష్ట్రం లో బహుజన రాజ్యాన్ని స్థాపించాలి అని కోరారు.ఈ కార్యక్రమం లో మరిపెడ మండల ఆఫీసు సెక్రెటరీ నితిన్ నాయక్,మండల ఇ సి కమిటీ సభ్యులు రామారావు నాయక్, గుగులోత్ దేవేందర్ నాయక్,గుగులోత్ నాగరాజ్ నాయక్,అంగోత్ శ్రవణ్ నాయక్, గుగులోత్ వెంకటేష్ నాయక్, గుగులోత్ ప్రసాద్ నాయక్ పాల్గొన్నారు.

## ఓసి శ్రీ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 15 మేజర్ న్యూస్ సూర్య:** ఓసి శ్రీ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మాచర్ల కనకయ్య, గౌరవ అధ్యక్షులుగా ఎస్ రవి, ఉపాధ్యక్షులుగా శశి కుమార్ ప్రధాన కార్యదర్శిగా బాల కృష్ణ, కార్యదర్శిగా దేవేందర్, కోశాధికారిగా అశోక్, కార్యవర్గ సభ్యులుగా కుమార్ రెడ్డి శ్రీనివాస్ మల్లేష్ వేణు మహేందర్ రావు, సురేందర్, సలహాదారులుగా వంశీ హకీంపాష, రాజులు ఎన్నికయ్యారు.



## ఎస్సీ వర్గీకరణతోనే ఉపకులాలకు న్యాయం

*బిసి సామాజిక నాయకుడు ఆడెపు రవీందర్



**వరంగల్ సిటీ, జనవరి 15(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ రాణి రుద్రమదేవి విగ్రహం వద్ద లక్ష డప్పుల- వెయ్యిల గొంతుకల మాదిగ మహా కళా నేతల సాంస్కృతిక యాత్రను విజయవంతం చేసే కార్యక్రమంలో భాగంగా బుధవారం పోస్టర్ ఆవిష్కరణ ప్రముఖ కళాకారులు, గాయకులు గడ్డం సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సామాజిక నాయకుడు రవీందర్ హాజరై అక్కడకు వచ్చిన కవులు, కళాకారులు, బహుజన వాదులను ఉద్దేశించి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలు కోసం పోరాడుతున్న మందకృష్ణ మాదిగ పోరాటం హర్షించదగిందిగా తెలియజేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా వర్గీకరణ ధ్యేయంగా ఒకవైపు పోరాడుతూ గెలుస్తూనే, మరొకవైపు కుట్ర కేసుల్ని జైలునిర్బంధాల్ని ఎదుర్కొంటూ మంత్రుల రాజకీయతో పాటు ముఖ్యమంత్రుల, ప్రధాన మంత్రిని సైతం మద్దతు కూడగట్టుకుని ఒక ప్రజాస్వామికమైన డిమాండ్ ను సాధించడం కోసం తనతో పాటు తన ఉప కులాలకు న్యాయం జరిగే విధంగా పోరాడుతున్న మందకృష్ణ మాదిగ పోరాట చరిత్రను అభినందించారు. అందులో భాగంగానే గత సంవత్సరం డిసెంబర్ 1న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏడుగురి మెజార్టీ జడ్జిల ఆర్గుమెంటుతో ప్రకటించిన ప్రజాస్వామిక వర్గీకరణ డిమాండ్ ను స్వాగతిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రముఖ గాయకులు లింగాల ఇమ్మానియేల్ మరియు సామాజిక జనం పాట కవి గాయకులు బొడ్డు కుమారస్వామి ఆలపించిన జాతి చైతన్య గీతాలు సమావేశాన్ని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాదిగ దండోరా తొలితరం నాయకులు గద్దల కుమారస్వామి, పోలేపాక యాదగిరి, ప్రసాద్, నమిండ్ల కుమారస్వామి, మైదం అశోకుడు, కళాకారులు లింగాల ఇమ్మానియేల్, ఆకులపల్లి రవీందర్, వరంగల్ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ బొడ్డు కుమారస్వామి(బి కే), ఆడెపు నరేందర్, సాగర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజాసేన నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజాసేన ములుగు జిల్లా నూతన కమిటిని మంగళవారం ఎన్నుకున్నారు.ములుగు జిల్లా అధ్యక్షుడిగా రొంటాల జనార్ధన్ ను నియమించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నూతన జిల్లాల కమిటీలు వేస్తామని పిలుపునిచ్చారు. ఎస్సీ,ఎస్టీ,బిసి మైనారిటీ కలిసి వస్తేనే బహుజన రాజ్యాధికారం సాధ్యం అవుతుందని అన్నారు. ప్రభుత్వం విద్యా,వైద్యం ఫ్రీగా అందించాలని కోరారు. అనంతరం ములుగు జిల్లా అధ్యక్షుడు రొంటాల జనార్ధన్ మాట్లాడుతూ.. తనను నమ్మి తనకు బాధ్యతలు అప్పగించినందుకు ప్రజాసేనను బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. కుల మత భేదం లేకుండా అందరూ కలిసి రావాలని అన్నారు.అదేవిధంగా తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# చంద్రబాబుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట

## గత ప్రభుత్వ..బెయిల్ రద్దు పిటిషన్ కొట్టివేత

**న్యూఢిల్లీ,జనవరి15(ప్రజాజ్యోతి):** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. స్కిల్ కేసులో బెయిల్ రద్దు చేయాలని గత ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బేలా త్రివేది నేతృత్వంలోని ధర్మాసనం కొట్టివేసింది. ఈ కేసులో ఇప్పటికే చార్జిషీట్ ౹ ÷ల్ చేశారని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. చార్జిషీట్ దాఖలు చేసినందున బెయిల్ రద్దు పిటిషన్‌లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని జస్టిస్ బేలా త్రివేది వెల్లడించారు. 2023 నవంబర్‌లో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. అయితే బెయిల్‌ను రద్దు చేయాలంటూ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంలో పిటిషన్ వేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన బెయిల్ రద్దు పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఈరోజు ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. అవసరం అయిన సందర్భంలో విచారణకు సహకరించాలని చంద్రబాబుకు సుప్రీం కోర్టు సూచించింది. అయితే ఈ కేసులో ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని జర్నలిస్టు ఇంప్లీడ్ పిటిషన్ వేయగా.. దాన్ని కొట్టివేస్తూ జర్నలిస్టుపై సుప్రీం ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'అసలు ఈ కేసుకు మీకు



సంబంధం ఏంటి... మీరెందుకు ఇందులో జోక్యం చేసుకున్నారు' అంటూ జర్నలిస్టును కోర్టు మందలించింది. స్కిల్ కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సుప్రీం కోర్టు సమర్థించింది. ఆ బెయిల్‌ను రద్దు చేసేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. కాగా.. ఏపీ స్కిల్ కేసుకు సంబంధించి గత ప్రభుత్వం మాజీ సీఎం హోదాలో ఉన్న చంద్రబాబుపై అక్రమ కేసు బనాయించి జైలుకు కూడా పంపించిన విషయం తెలిసిందే. ఆనాటి నుంచి కేసు విచారణ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి గతంలో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది.

అయితే హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలంటూ గత వైసీపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై సుప్రీంలో వాదనలు జరుగాయి. స్కిల్ కేసులో ఒక్క రూపాయి కూడా అవినీతి జరిగిందని అప్పటి సర్కార్ పేర్కొనలేదు. కావాలని కుట్ర పూరితంగా రాజకీయ కక్షలో భాగంగా చంద్రబాబుపై అవినీతి కేసును మోపింది. అక్రమ కేసును పెట్టి మరీ చంద్రబాబును జైలుకు తరలించారు. ఇదే పిటిషన్‌ను విచారణ జరిపిన ఏపీ హైకోర్టు.. నాడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంలో గత వైసీపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను తాజాగా సుప్రీం కోర్టు కొట్టివేసింది.

# లోకేశ్‌తో మంచు మనోజ్ భేటీ

## కాలేజీ గలాట తరవాత నారావారి పల్లికి చేరిక

**తిరుపతి,జనవరి15(ప్రజాజ్యోతి):** ఏపీ మంత్రి నారా లోకేష్‌తో మంచు మనోజ్ భేటీ అయ్యారు. బుధవారం నారావారిప్లలెకు చేరుకున్న మనోజ్.. మంత్రి



లోకేష్‌తో సమావేశం అయ్యారు. దాదాపు 45 నిమిషాల పాటు వీరి సమావేశం సాగింది. అయితే వీరి ఇద్దరి భేటీలో ఆస్తి వివాదం చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. తిరుపతిలో మోహన్‌బాబుకు చెందిన కళాశాల వద్ద నిన్న వందలాదిగా ఫ్లెక్సీలను మంచు మనోజ్ ఏర్పాటు చేశారు. అయితే ఈరోజు ఉదయానికల్లా వాటిని కొందరు బౌన్సర్లు తొలగించేశారు. మీడియాకు సమాచారం ఇచ్చి మరీ మంచు మనోజ్ కళాశాలకు వచ్చారు. కానీ మనోజ్ కళాశాలకు రాకుండా ఇప్పటికే కోర్టు నుంచి మోహన్ బాబు కుటుంబం ఇంజక్షన్ తీసుకుంది. దీంతో కాలేజ్‌కు వద్దకు వచ్చిన మనోజ్‌ను పోలీసులు అడ్డుకుని.. ఇంజక్షన్ ఆర్డర్ ఉన్న విషయాన్ని తెలియజేశారు. కాలేజ్‌కు సంబంధించి నాలుగు గేట్ల వద్దకు మనోజ్ చేరుకుని అక్కడి పోలీసులతో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. మనోజ్‌తో పాటు భార్య మౌనిక కూడా కాలేజ్‌కు వచ్చారు. ఆ వ్యవహారాన్ని మొత్తం వీడియో తీశారు మనోజ్ ప్రైవేట్ సెక్యూరిటీ. అనంతరం మోహన్ బాబు కళాశాల దగ్గర్లోనే నారావారిపల్లి ఉండటంతో.. కళాశాల వద్ద నుంచి నారావారిప్లలెకు వచ్చి 45 నిమిషాలు లోకేష్‌తో గడిపారు మనోజ్ దంపతులు. కళాశాల వద్ద చంద్రబాబుతో మోహన్ బాబు తీసుకున్న ఫోటోలు, నారా లోకేష్‌తో విష్ణు తీసుకున్న ఫోటోలని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో నారా కుటుంబంతో తన సన్నిహిత్యాన్ని తెలిపేందుకు లోకేష్‌ను మనోజ్ కలిసినట్లు తెలుస్తోంది. అయితే నారా లోకేష్‌తో గడిపినప్పటి ఎటువంటి ఆస్తుల వివాదం చర్చకు రానట్లు తెలుస్తోంది. ఆస్తులు వివాదం పూర్తిగా వ్యక్తిగతం అయిన నేపథ్యంలో ఏ వర్గం వైపు లేకుండా నారా కుటుంబం వ్యవహరిస్తున్నట్లు సమాచారం.

# అక్రమార్కులకు అరదండాలు తప్పవు

## ఇసుక, లిక్కర్ కుంభకోణాల్లో చాలామంది జైలుకు

## రెడ్‌బుక్ తనపని తాను చేసుకుంటోంది

## చంద్రగిరి ముఖ్య నేతలతో లోకేశ్ సంచలన వ్యాఖ్యలు

**తిరుపతి,జనవరి15 :** రెడ్‌బుక్ మేరకు అక్రమార్కులపై చర్యలు తప్పవని పండుగ వేళ మంత్రి నారా లోకేష్ హెచ్చరించారు. ఇసుక, లిక్కర్ కుంభకోణాల్లో చాలా మంది త్వరలోనే జైలుకు వెళ్తారని నారా లోకేష్ సంచలన కామెంటగ్స్ చేశారు. ఇందులో ఎలాంటి డౌట్ లేదని ఉద్ఘాటించారు మంత్రి. రెడ్ బుక్‌ను మర్చిపోలేదని, తన పని చేసుకుపోతోందని వ్యాఖ్యానించారు. బుధవారం నాడు చంద్రగిరి ముఖ్య నేతలు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మంత్రి లోకేష్.. త్వరలోనే బూత్ స్థాయి నుంచి పార్టీని పునర్నిర్మిస్తా మన్నారు. కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఫీడ్ బ్యాక్ తీసుకుని కష్టపడిన వారికి గుర్తింపునిస్తామన్నారు. ఫిబ్రవరి నుంచి పార్టీని బలోపేతం చేసే పని ప్రారంభిస్తామన్నారు. పార్టీ కోసం అధిక సమయం కేటాయిస్తానని లోకేష్ చెప్పారు. చంద్రగిరి నియోజకవర్గం నారావారిప్లలెలో ముఖ్యనాయకులు, కార్యకర్తలతో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి లోకేష్.. ఇలా తన చుట్టూ తిరగడం వల్ల పదవులు రావని పార్టీ నాయకులకు తేల్చి చెప్పారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులు



వస్తాయన్నారు. పార్టీలో సంస్కరణలు తేవాల్సి ఉందన్నారు. టర్మ్ లిమిట్స్ ఉండాలన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా తాను 3వసారి కొనసాగుతున్నానని లోకేష్ గుర్తు చేశారు. గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీలో వ్యవస్థాగతంగా మార్పులు రావాలని ఆయన అభిప్రాయపడ్డారు. పొలిట్ బ్యూరోలో ప్రతి రెండేళ్లకు ఒకసారి 30శాతం కొత్తవారు రావాలని.. అప్పుడే పార్టీలో మూమెంట్ వస్తుందన్నారు. అహర్నిశలు పాటుపడ్డవారికే గత ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చామని లోకేష్ తెలిపారు. ఫీల్డ్‌లో ఏం జరుగుతుందో ఎప్పటిప్పుడు తెలుసుకుం టామన్నారు. 994 తర్వాత టిడిపి గెలవని నియోజకవర్గం చంద్రగిరి అని.. ఈ సారి మాత్రం భారీ మెజారిటీతో గెలిచామని పార్టీ శ్రేణులను అభినందించారు మంత్రి లోకేష్. గత ప్రభుత్వంలో ప్రజలు, కార్యకర్తలు ఇబ్బంది పడ్డారన్నారు. యువగళం, నిజం గెలవాలి కార్యక్రమాలను విజయవంతం చేశారన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమికి ఎన్నడూ లేని విధంగా 164 సీట్లు ఇచ్చారన్నారు. భారీ మెజారిటీతో గెలిచాం కదా అని తప్పులు చేయొద్దని పార్టీ కేడర్‌కు లోకేష్ హితవు చెప్పారు. 'మనమంతా ఒళ్లు దగ్గరపెట్టుకొని పనిచేయాలి. ప్రజలు ఆశతో మనవైపు చూస్తున్నారు' అని చెప్పుకొచ్చారు.'యువగళంలో పోలీసులు ఎన్ని ఇబ్బందులు పెట్టారో నాకు తెలుసు. తప్పు చేసిన ఎవరినీ వదలే ప్రసక్తిలేదు. అనవసరంగా కేసులు పెట్టడం మన విధానం కాదు. సోషల్ మీడియా చూసి మీరు కంగారుపడి నన్ను కంగారుపెట్టొద్దు. తిరుపతి పార్లమెంటు పరిధిలో దొంగఓట్ల వ్యవహారాన్ని కూడా వదిలిపెట్టం. ఫిబ్రవరి నుంచి స్వర్ణాంధ్ర పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ఇందులో పార్టీ కేడర్ అంతా భాగస్వాములు కావాలి. మనం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి. కూటమి ప్రభుత్వంలో మనది పెద్దన్న పాత్ర, మిత్రధర్మంతో పనిచేస్తున్నాం. కొంతమంది ఆవేశంతో మాట్లాడినా ఓర్పుగా ఉండాలి. ఆవేశపడితే రాష్ట్రం, ప్రజలు నష్టపోతారు. ఈ అయిదేళ్లు ఓపికగా, సంయమనంతో రాష్ట్రాన్ని ముందుకెళ్లాల్సిన అవసరం ఉంది. నెలాఖరుకు నామినేటెడ్ పోస్టులు భర్తీచేస్తాం. ఎఎంసిలను కూడా త్వరలో నియమిస్తాం. సీనియర్లు, జూనియర్లను సమానంగా ప్రోత్సహిస్తాం. పనిచేసేవాళ్లను గౌరవిస్తాం. గతంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ ? భవిష్యత్తుకు గ్యారంటీ, సభత్వనమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న కేడర్‌కు గుర్తింపునిస్తాం.' అని పార్టీ శ్రేణులకు మంత్రి లోకేష్ చెప్పారు.

# కనుమ వేడుకల్లో పశువులకు పూజలు

## మటన్, చికెన్ ధరలకు రెక్కలు

**అమరావతి,జనవరి15(ప్రజాజ్యోతి):** తెలుగు రాష్ట్రాల్లో కనుమ వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. పాడి పంటలతో పచ్చగా కళకళలాడాలని కోరుకుంటూ అన్నదాతలు గోవులకు పూజలు చేసారు. భోగి, సంకాంత్రిని సందడిగా చేసుకున్న ప్రజలు బుధవారం కనుమ హడావిడిలో ఉన్నారు. మందు, ముక్క వైపు పరుగులు పెట్టారు. దీంతో చికెన్,



మటన్ షాపులకు రద్దీ పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో తెల్లవారుజాము నుంచే చికెన్, మటన్ షాపుల వద్ద నాన్ వెజ్ ప్రియులు క్యూ కట్టారు.

దీంతో షాపులు పూర్తిగా రద్దీగా మారాయి. చికెన్, మటన్ షాపులతో పాటు పిష్ మార్కెట్స్ కూడా కిటకిటలాడుతున్నాయి. నాటు కోళ్లు, బాయిలర్ కోళ్ల కూడా భారీగా డిమాండ్ పెరిగింది. ప్రధానంగా నాటు కోళ్లను కొనుగోళ్లు చేసేందుకు నాన్ వెజ్ ప్రియులు ఆసక్తి చూపుతున్నారు.

కేజీ రూ. 900 చెబుతున్నా కొనుగోళ్లు చేస్తున్నారు. మరోవైపు లైవ్ నాటు కోళ్లను కూడా అమ్ముతున్నారు. బాయిలర్ కోళ్ల మాంసాన్ని కేజీని రూ. 300 వరకూ వ్యాపారులు చెబుతున్నారు. అయినా వెనక్కి తగ్గేది లేదని కొనుగోలు చేస్తున్నారు. కనుమ పండగ సందర్భంగా నాటు కోళ్లు భారీగా అమ్ముడు పోతున్నాయని, దీంతో పూర్తిగా దొరకడం లేదని మాంసం ప్రియులు వాపోతున్నారు. పండగ వేళ చేపలు ధరలు కూడా భారీగా పెరిగాయి. వ్యాపారులు మార్కెట్లో కేజీ రూ. 200 చెబుతున్నారని జనం అంటున్నారు. రేట్లు ఘోరంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీగా వచ్చిన జనాన్ని చూసి పలు



చోట్ల ఇప్పటికే హౌస్ ఫుల్ బోర్డు పెట్టేశారు. తాము అంచనా వేసుకుని తెచ్చుకున్న కోళ్లు ఇంత త్వరగా అయిపోతాయని తాము ఊహించలేదని చెబుతున్నారు. తమ వద్ద ఉన్న కోళ్లను అమ్మిన తర్వాత తామూ కూడా కనుమ పండగను ఆనందంగా జరుపుకుంటామని కొందరు షాపుల యజమానులు చెబుతున్నారు. రోవైపు మద్యం ప్రియుల రద్దీ కూడా భారీగా పెరిగింది. చికెన్, మటన్ కాంబోలో ఒక్క చుక్క మద్యం కోసం ఉవ్విళ్లూరుతున్నారు. దీంతో ఉదయం నుంచే మద్యం షాపులకు వెళుతున్నారు. భారీగా మద్యం షాపుల వద్ద క్యూ కట్టారు. దీంతో మద్యం షాపులు కూడా ఫుల్ రద్దీగా కనిపిస్తున్నాయి. ఈ ఒక్క రోజే భారీగా ఆదాయం వస్తుందని మద్యం షాపుల యజమానులు చెబుతున్నారు.

# మోహన్‌బాబు వర్సిటీ వద్ద మరోమారు ఉద్రిక్తత

## లోపలికి వెళ్లేందుకు యత్నించిన మంచు మనోజ్

**తిరుపతి,జనవరి15(ప్రజాజ్యోతి):** తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీ వద్ద బుధవారం సాయంత్రం మరోసారి ఉద్రిక్తత చోటు చేసుకుంది. సినీనటుడు మంచు మనోజ్ లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. 'మా తాత, నాయనమ్మ సమాధులను చూసేందుకు ఎవరి అనుమతి కావాలి?' అంటూ మనోజ్ పోలీసులను ప్రశ్నించారు. కోర్టు ఆర్డర్ నేపథ్యంలో యూనివర్సిటీలోకి వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు. 'తాత, నాయనమ్మ సమాధుల వద్దకు వెళ్లొద్దని కోర్టు ఆర్డర్‌లో లేదు. నేను చిన్నప్పటి నుంచి ఇక్కడికి వస్తున్నా. నన్ను ఎలా అడ్డుకుంటారు. గొడవ చేయాలనే ఉద్దేశం నాకు లేదు. అనవసరంగా ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారు. అనుమతిస్తే సమాధుల వద్దకు వెళ్లి దండం పెట్టుకుని వచ్చేస్తా' అని పోలీసు అధికారులను కోరారు. ఉన్నతాధికారులతో మాట్లాడి చెబుతామని పోలీసులు సమాధానమిచ్చారు. పోలీసులు అనుమతించకపోవడంతో మనోజ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గేట్లు తియ్యండి అంటూ బిగ్గరగా



కేకలు వేశారు. కాలేజీ ముందు ఉన్న దుకాణదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. అవ్వతాతల సమాధుల వద్దకు వెళ్లేందుకు వీలైతే జిల్లా ఎస్పీ దగ్గరకి వెళ్తానని మనోజ్ తెలిపారు. పోలీసులతో చర్చల అనంతరం ఎట్టకేలకు మనోజ్ దంపతులు బందోబస్తు మధ్య తన తాత, నాయనమ్మ సమాధుల వద్దకు వెళ్లి నివాళులర్పించారు. ఈ క్రమంలో మనోజ్, విష్ణు బౌన్సర్ల మధ్య తోపులాట జరిగింది. అక్కడే ఉన్న పోలీసులు పరిస్థితి అదుపుచేయడంతో ఉద్రిక్తత సద్దుమణిగింది. అనంతరం మనోజ్ మీడియాతో మాట్లాడారు. 'నేను వస్తున్నానని తెలిసి దిల్లీ సహా వివిధ ప్రాంతాల నుంచి రౌడీలను రప్పించారు. రౌడీలు కర్రలు పట్టుకుని తిరుగుతున్నారు. బౌన్సర్లు ఉండొద్దని ఇప్పటికే కోర్టు ఉత్తర్వులు ఉన్నాయి.

# తిరుమలలో నకిలీ 300 దర్శన టిక్కెట్ల విక్రయం

## నిఘా వేసి పట్టుకున్న టిటిడి విజిలెన్స్ విభాగం

**తిరుమల,జనవరి15(ప్రజాజ్యోతి):** రూ.300 నకిలీ ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లతో భక్తులకు తిరుమల శ్రీవారి దర్శనం కల్పిస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కొందరు దళారులు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం నకిలీ టికెట్లతో భక్తులకు శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు. అనుమానం వచ్చిన



తిరుమల తిరుపతి దేవస్థానం విజిలెన్స్ అధికారులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద కొందరు భక్తులను నిలిపివేశారు. పూర్తి స్థాయిలో విచారణ చేపట్టిన విజిలెన్స్ అధికారులు.. ట్యాక్సీ డ్రైవర్ల ద్వారా నకిలీ టికెట్లు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. విచారణలో మరో ఐదుగురు నిందితులను అధికారులు గుర్తించారు. వారిలో రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం కౌంటర్ ఉద్యోగి లక్ష్మీపతి, అగ్నిమాపక శాఖ సిబ్బంది మణికంఠ, భానుప్రకాశ్, ట్యాక్సీ డ్రైవర్లు శశి, జగదీశ్ ఉన్నారు. లక్ష్మీపతి విధుల్లో ఉన్నప్పుడు నకిలీ టికెట్లతో దర్శనానికి పంపుతున్నట్లు గుర్తించారు. మణికంఠ సాయంతో నకిలీ టికెట్లు తయారు చేస్తున్నారని.. ట్యాక్సీ డ్రైవర్లు శశి (తిరుపతి), జగదీశ్ (చెన్నై) ద్వారా భక్తులకు టికెట్లు విక్రయిస్తున్నట్లు తేల్చారు. హైదరాబాద్, ప్రొద్దుటూరు, బెంగళూరుకు చెందిన 11 మంది భక్తుల నుంచి రూ.19వేలు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ప్రస్తుతం ఈ ఐదుగురు నిందితులను తితిదే విజిలెన్స్ అధికారులు, వన్ టౌన్ పోలీసులు విచారిస్తున్నారు.

# ఉత్సాహంగా పశువుల పండగా

## పశువులు అలంకరణను వీక్షించిన ప్రజలు

**తిరుపతి,జనవరి15(ప్రజాజ్యోతి):** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం ఎ.రంగంపేటలో కనుమ పండుగను పురస్కరించుకుని బుధవారం నిర్వహించిన పశువుల పండగ ఉత్సాహంగా జరిగింది. చుట్టుపక్కల గ్రామాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ నుంచి పెద్ద ఎత్తున హాజరైన యువకులు.. కోడెలకు కట్టిన పలకలను సొంతం చేసుకునేందుకు పోటీపడ్డారు. అందంగా అలంకరించిన పశువుల కొమ్ములకు బహుమతులు, అభిమాన నేతలు, హీరోల ఫొటోలతో పలకలు కట్టిన రైతులు.. వాటిని పోటీకి వదిలారు. పశువులను పట్టుకునే యువకులకు యజమానులు భారీగా బహుమతులు ప్రకటించడంతో యువత తీవ్రంగా పోటీపడ్డారు. ఈ క్రమంలో కొందరికి గాయాలయ్యాయి. గాయాలవుతున్నా లెక్క చేయకుండా యువకులు పశువుల పండగలో పాల్గొన్నారు.

# పాఠశాల ఆవరణలో కోడి పందాలు

**కాకినాడ,జనవరి15(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ విద్యాలయాల ఆవరణలో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు, పేకాట, గుండాట నిర్వహిస్తున్నారు. కాకినాడ జిల్లా తుని రూరల్ ప్రాంతమైన వెలమ కొత్తూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఉంది. సంక్రాంతికి ముందు జూదం వద్దు.. సంప్రదాయ క్రీడలు ముద్దు అనే నినాదంతో పోలీసులు క్రీడా పోటీలు నిర్వహించారు. అదే ఆవరణంలో మళ్లీ కోడిపందాలు నిర్వహించడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారము అంతా తుని రూరల్ పోలీస్ స్టేషన్ కు అతి సమీపంలో జరుగుతున్నప్పటికీ పోలీసులు అటువైపు కన్నిరు చూడకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మంగళవారం ఉప్పరగూడెంలో కోడిపందాల్లో ఇరు వర్గాల మధ్య మాట మాట పెరిగి ఘర్షణకు కొట్లాటకు దారి తీయడంతో పోలీసుల లాఠీ చార్జి



చేసి వారిని చెదరగొట్టారు. ఆ గ్రామంలో రాత్రంతా పోలీస్ ఫిట్టింగ్ ఏర్పాటు చేశారు. తుని పట్టణంలో పలు ప్రాంతాల్లోనూ పలు గ్రామాల్లోనూ కోడిపందాలు నిర్వహించారు.

# ఎపిలో కాంగ్రెస్ బలోపేతంపై చర్చించా

**న్యూఢిల్లీ,జనవరి15 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై రాహుల్, వైఎస్ షర్మిల ఇద్దరూ చర్చించారు. అలాగే ఏపీ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చలు జరిపారు. అనంతరం కార్యాలయం ప్రారంభోత్సవంపై ఎక్స్ వేదికగా షర్మిల తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఏఐసీసీ కేంద్ర నూతన కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఆమె ఢిల్లీకి చేరుకున్నారు. ఉదయం 10:30 గంటలకు జరిగిన కార్యక్రమంలో షర్మిలా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ అగ్రనేతలు, ముఖ్యమంత్రులు, మంత్రులు పెద్దఎత్తున హాజరయ్యారు. కాగా, ఏఐసీసీ కార్యాలయం ప్రారంభోత్సవం అనంతరం రాహుల్ గాంధీతో షర్మిల భేటీ అయ్యారు. 'ఢిల్లీలోని కోట్లా రోడ్డులో ఆరు అంతస్తుల్లో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన కాంగ్రెస్ పార్టీ కొత్త కార్యాలయం 'ఇందిరా భవన్'ని అగ్ర నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ ప్రారంభించడం సంతోషంగా ఉంది. ఇలాంటి చారిత్రాత్మక కార్యక్రమంలో నేనూ పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ ఆరు అంతస్తుల భవనంలో 140 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రకు సంబంధించిన అద్భుతమైన ఫొటోలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రకు సంబంధించిన ఫొటోలు కార్యాలయంలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది. పాదయాత్ర ఫొటోలు కొత్త కార్యాలయంలో పెట్టడం వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న గౌరవాన్ని తెలియజేస్తోంది. కొత్త ఏడాదిలో ప్రారంభించు కున్న ఈ నూతన భవనం నుంచే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందనే ధీమా వ్యక్తమవుతోంది' అంటూ ట్వీట్ చేశారు. బుధవారం ఉదయం ఏఐసీసీ నూతన కార్యాలయాన్ని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ప్రారంభించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నూతన భవనంలో పార్టీ జెండా ఎగురవేశారు. ఈ భవనానికి ఇందిరాభవన్‌గా నామకరణం చేశారు. ఈ వేడుకలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు.



## చింరాజ్ పల్లి క్రికెట్ లీగ్ 12వ సీజన్ ప్రారంభం...

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నందిపేట మండలంలోని చింరాజ్ పల్లి గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా గ్రామ యువకుడు కి.శే. మాడబోయి మహిమ రాజు స్మారకార్థం చింరాజ్ పల్లి క్రికెట్ లీగ్ సీజన్ 12 సోమవారం ప్రారంభమైంది.. ఈ సందర్భంగా ముందుగా గ్రామ పెద్దలు రాజుకు నివాళులు అర్పించి మ్యాచ్ ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో సిసిఎల్ నిర్వాహకుడు రాఘవేంద్ర మరియు గ్రామ మాజీ ఎంపిటిసి సిరిగిరి శ్రీనివాస్ మాజీ సర్పంచ్ రాజేండ్ల రాజు మాజీ ఉపసర్పంచ్ దుడ్డు భూపతి, స్కూల్ చైర్మన్ తోట రవి, లీగ్ దాతలు కల్లెడ రవి,బొంకం చిన్న గంగారెడ్డి, గ్రామపెద్దలు కమ్మరి గంగాధర్,పీఈటి కొమ్ము కోటేశ్వర్, కాశ రాజేశ్వర్ గ్రామ యువకులు పాల్గొన్నారు.

## భీమ్ గల్ సీఐపై బదిలీ వేటు



భీంగల్ , జనవరి 15 ప్రజాజ్యోతి భీంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ పై అధికారులు బదిలీవేటు వేశారు. నిజా మాబాద్ హెడ్ క్వార్టర్ కు అ టాచ్ చేస్తూ ఉత్తర్వులు వెల్లడయ్యాయి. ఇటీవల భీంగల్ పోలీస్ స్టేష న్ లో నమో దైన పలు కేసుల్లో పోలీసులపై ఆరోప ణలు వచ్చాయి. భీంగల్ కు చెందిన సత్య గంగయ్య తన కేసు విషయంలో తన లొకేష న్ ను సీఐ ట్రేస్ చేసి ఇవ్వడంతోనే తనపై దాడి చేయడం జరిగిందని ఆరోపణలు చేశారు. తనపై దాడికి పూర్తి బాధ్యత సీఐ దేనని ఆర్మూర్ ఏసీపీ విచారణలో బాధితుడు చెప్పినట్టు సమాచారం. ఈ వివాదం నేపథ్యంలో సీఐని నిజామాబాద్ హెడ్ క్వార్టర్ కు అటాచ్ చేస్తూ ఉత్త ర్వులు వెల్లడైనట్టు సమాచారం. సీఐపై వచ్చిన ఆరోపణలపై పోలీస్ అధికారులు విచారణ జరుపుతున్నారు.

## ముగ్గుల పోటీలు సాంప్రదాయాలకు ప్రతీకలు



భీమ్ గల్ జనవరి 15 ప్రజాజ్యోతి ముగ్గుల పోటీలు సంస్కృతికి, సాంప్రదాయాలకు ప్రతీకలు అని. భీమ్ గల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొధిరే స్వామి అన్నారు.బుధవారం భీమ్ గల్ పట్టణంలోని బొధిరేగల్లి లోని బొర్ర హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుగుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఉదయం పూట ఇళ్ళ ముందు ముగ్గులు వేయడం మంచి వ్యాయామమన్నారు. దీంతోపాటు మహిళల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ముగ్గుల పోటీలు ఐక్యతకు, ఆప్యాయతకు నిదర్శనమన్నారు. సంక్రాంతి పండుగ ప్రకృతి పండుగ అని తెలిపారు. సాంస్కృతిక అంశాలు మానసిక వికాసానికి, శారీరక ఆరోగ్యానికి, ఏకాగ్రతకు ఎంతగానో దోహదపడుతాయని తెలియజేశారు.ఈ ముగ్గుల పోటీలో సుమారు 120 మంది మహిళలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు నాయకులు జె జె నర్సయ్య ,కన్నె సురేందర్, ఆనంత్ రావ్,కౌన్సిలర్ బొధిరే నర్సయ్య బొర్ర హనుమాన్ యూత్ అధ్యక్షుడు నీలం రవి,కంకనాల రాజేశ్వర్, యూత్ సభ్యులు హరీష్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై శిక్షణ కార్యక్రమం

తాడ్వాయి జనవరి 15 (ప్రజా జ్యోతి) తాడ్వాయి మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకాల దరఖాస్తుల స్వీకరణ పరిశీలనపై పంచాయతీ కార్యదర్శులకు అంగన్వాడీ టీచర్లకు ఆశ వర్కర్లకు పంచాయతీ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల తహసిల్దార్, మండల పంచాయతీ అధికారి , మండల వ్యవసాయ అధికారి ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ ,మండల పరిషత్ సిబ్బంది,కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ సిబ్బంది పాల్గొన్నారు.



# లబ్ధిదారుల జాబితాల రూపకల్పనకై పకడ్బందీగా క్షేత్రస్థాయి పరిశీలన

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి నిజామాబాద్, జనవరి 15 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ఈ నెల 26 నుండి అమలులోకి తెస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. బుధవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్లు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ నెల 16 నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి జాబితాను రూపొందించాలని ఆదేశించారు. ఈ నెల 21 నుండి చేపట్టనున్న గ్రామ సభలలో ఆ జాబితాను ప్రవేశపెట్టి, ఆమోదం పొందిన మీదట అర్హుల జాబితాను కలెక్టర్ కార్యాలయంలో అందించాలని సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అర్హులైన కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు, మొదటి విడతగా 6 వేల రూపాయలు అందించడం జరుగుతుందని, భూమిలేని నిరుపేదలు జాతీయ గ్రామీణ ఉపాధి హా మీ పథకంలో కనీసం 20 రోజులపాటు పని దినాలు ఉన్న వారి వివరాలతో అర్హుల జాబితా రూపొందించాలని, ఉపాధి హామీ కూలీల ఆధార్ కార్డును అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారు చేయాలని, ఎట్టి పరిస్థితులలో సాగుకు యోగ్యం కానీ భూములు, గుట్టలు, నివాసాలు కలిగిన ఇతర భూములు, వెంచర్లు, భూ సేకరణ కింద తీసుకున్న సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, రైల్వే లైన్, రహదారుల కోసం తీసుకున్న భూముల వివరాలు జాబితాలో ఉండకూడదని తెలిపారు. సాగుకు యోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా తయారు చేయాలని, వ్యవసాయ అధికారులు రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారి వార్షిక ఆదాయం లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో నివసించే వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండకూడదని తెలిపారు. రేషన్ కార్డులలో పేర్ల తొలగింపులు, కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ జిల్లాలో దాదాపుగా పూర్తయ్యిందని, అర్హులైన వారి జాబితా రూపకల్పనకై క్షేత్రస్థాయిలో మరోమారు సమగ్ర పరిశీలన జరపాలని, వార్డు సభలు, గ్రామ సభల ద్వారా అర్హులైన వారి జాబితా రూపొందించి మండల పరిషత్ అభివృద్ధి అధికారుల లాగిన్ ద్వారా కలెక్టర్ లాగిన్ కు పంపించాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనకు పంచాయతీ కార్యదర్శులు, మండల వ్యవసాయ విస్తరణాధికారులు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు, రెవెన్యూ సిబ్బందితో కూడిన బృందాలు పరిశీలన ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, ఆయా సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా పూర్తి పారదర్శకత, నిబద్ధతతో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. టెలీ కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలి



-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్

నాగిరెడ్డిపేట్,జనవరి15(ప్రజాజ్యోతి): క్రీడాకారులు క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12 జట్టులు ఉత్సాహంగా పాల్గొన్నాయని. విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకుని రాణిస్తే, భవిష్యత్లో మంచి అవకాశాలు ఉంటాయన్నారు. నాలుగు రోజుల పాటు కొనసాగిన మండల స్థాయి క్రికెట్ పోటీలు మంగళవారం ముగిశాయి.ఫైనల్ మ్యాచ్ పోచారం -జానకంపల్లి తండా జట్ల మధ్య పోటీ జరిగింది.రెండు జట్లమధ్యపోటీ హోరహోరిగా సాగింది ఈ హోరాహోరి పోటీలో పోచారం జట్టు విజయం సాధించింది.జానకంపల్లి తండా జట్టు రెండో విజేతగా నిలిచింది విజేతలైన జట్లకు నగదుతో పాటు ట్రోపీలు అందజేశారు.మొదటి బహుమతి పోచారం జట్టుకు రూ.7777/- రెండవ బహుమతి జానకంపల్లి తండా జట్టుకు రూ.5555/- నగదును అందజేశారు.పోటీల్లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ మరియు మ్యాన్ ఆఫ్ ద సిరీస్గా పోచారం జట్టుకు చెందిన సంకేర్తన్ నిలిచారు.సంకేర్థన్ కు ట్రోపీని ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత -వెంకట్ రాంరెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత -వెంకట్ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి,నర్సింహా రెడ్డి,సుధాకర్, ఏఎంసీ డైరెక్టర్ నగేష్, మైనారిటీ ప్రెసిడెంట్ ఇమామ్,ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్,మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్,నాయకులు మురళి గౌడ్, ఫారుక్,సాయగౌడ్,కిష్టాఫర్,వసురం,షాహీద్ పాషా, మధు, రవిగౌడ్ భాషుమియా,కిష్టయ్య,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత

- మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు
- అప్రమత్తత తోనే రోడ్డు ప్రమాదాల నివారణ
- మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్
- జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్



ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: రహదారి ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని రవాణా శాఖ జాయింట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ అన్నారు.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఈరోజు ఆర్మూర్ లో జరిగిన రహదారి భద్రతపై అవగాహన సదస్సులో ముఖ్యఅతిథి గా ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ 75% శాతం రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వల్ల జరుగుతున్నాయని మిగిలిన 25% వాహన కండిషన్ బాగా లేకపోవడం వల్ల రోడ్డు కండిషన్ బాగా లేకపోవడం వల్ల జరుగుతున్నాయని తెలిపారు.పరిమితికి మించిన వేగంతో వాహనం నడపడం వల్ల ,త్రాగి వాహనం నడపడం వల్ల ,సెల్ ఫోన్తో డ్రైవింగ్ చేయడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని కాబట్టి వీటిని నివారించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ముఖ్యం గా యువత ఈ రోడ్డు ప్రమాదాల బారిన పడి మరణిస్తుండడం మనందరికీ ఆందోళన కలిగిస్తున్న అంశమని తెలిపారు.జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా గౌరవ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ,రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ వికాస్ రాజ్ గారు , రవాణా కమిషనర్ సురేంద్ర మోహన్ ఆదేశాల మేరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.అవగాహన సదస్సులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలను కూడా నిర్వహిస్తున్నామని,త్రైమాసిక పన్ను చెల్లించని వాహన దారులు జనవరి 30 లోపల పన్ను చెల్లించాలని ,లేనిపక్షంలో తనిఖీల్లో పట్టుబడితే భారీ జరిమానా తో పాటు వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించా రు.నిజామాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ జిల్లా లో వివిధ శాఖ ల సమన్వయం తో రోడ్డు ప్రమాదాల నివారణ కు కృషి చేస్తున్నామన్నారు ఆర్మూర్ మోటారు వాహన తనిఖీ అధికార వివేకానంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, ప్రతి వాహనం ఫిట్ నెస్ కలిగి ఉండాలని, వాహనం నడిపే ప్రతీ డ్రైవర్, సంబంధిత డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎంవీఐ లు రాహుల్ కుమార్, కిరణ్ కుమార్ . ఏ వో ప్రహ్లాద్ ఏ ఎం వి ఐ లు శ్రీనివాస్, సాగర్, పవన్ కళ్యాణ్ వివిధ వాహ నాల డ్రైవర్లు, వాహన దారులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సర్వే



నాగిరెడ్డిపేట్,జనవరి15(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని ఎంపీడీఓ ప్రభాకర్ చారి,తహశీల్దార్ శ్రీనివాస్ రావు లు అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులకు నాలుగు సంక్షేమ పథకాల విధివిధానాలపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ నెల 16 నుంచి 20 వరకు చేపట్టే క్షేత్రస్థాయి సర్వేలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేసి 21 నుంచి 24 వరకు గ్రామ సభలను పక్కాగా నిర్వహించాలనన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబానికి రూ. 12,000 నగదు సాయం అందించనున్న నేపథ్యంలో కుటుంబంలో గుంట భూమి లేని కుటుంబాన్ని ఉపాధి హామీ పని దినాల ప్రకారం గుర్తించాలని కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డు) పథకంలో భాగంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఇటీవల నిర్వహించిన కుల గణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని పేద కుటుంబాల జాబితా ప్రకారం ఒక వ్యక్తికి ఒకటే రేషన్ కార్డు ఉండాలని వార్షిక ఆదాయం 1.50 లక్షల ఉండే విధంగా పారదర్శకంగా అర్హులైన లబ్దిదారులను గుర్తించి అందుకు సంబందించిన ఫీల్డ్ వెరిఫికేషన్ ఫామ్ లో వివరాలను తప్పులు లేకుండా గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాజేశ్వర్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు ఏర్పాటు పట్ల ముగ్గుతో ధన్యవాదాలు తెలిపిన యువతి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ కు జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేయడం పట్ల ఎంపీ అర్వింద్కు ఓ యువతి వినూత్నంగా ధన్యవాదాలు తెలిపింది. నిజామాబాద్ నగరంలోని బోర్గాం(పి) కి చెందిన ఫోటోగ్రాఫర్ మల్లేష్ కుమార్తె చిన్నకరి భవాని కోట గల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. సంక్రాంతి పండగ సంధర్బంగా వేసిన ముగ్గులో మోడీ,అరవింద్,కమలం పువ్వు చిత్రాలు గీసి వీరిద్దరిని ఇందూరు ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పేర్కొంది. కాగా సోషల్ మీడియా ద్వారా ఈ చిత్రాన్ని చూసిన ఎంపి అర్వింద్ యువత వేసిన ముగ్గు తనని మంత్రముగ్ధుల్ని చేసిందని,తమ పట్ల యువతికి ఉన్న అభిమానానికి ధన్యవాదాలు తెలియజేశారు. సంబదిత ముగ్గు పోటోను నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ప్రధాని మోడిఎక్స్లో పోస్ట్ చేశారు.



## విద్యుత్ స్థంబాలు తెచ్చారు... వేయడం మరిచారు!

- ఇది విద్యుత్ అధికారుల తీరు..?
- విద్యుత్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు



తాడ్వాయి జనవరి 15(ప్రజా జ్యోతి) తాడ్వాయి మండలం చిట్యాల గ్రామంలో గత కొంతకాలంగా పెద్దమ్మ టెంపుల్ వద్ద విద్యుత్ స్తంభం చెడిపోయిందని విద్యుత్ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని తెలిపారు గ్రామస్థులు తెలిపారు.ఈ స్థంబాల సమస్యపై విద్యుత్ అధికారులకు తెలుపగా విద్యుత్ స్తంభం తెచ్చి వేశారు. కానీ స్తంభానికి బదులుగా నూతన స్థంబాలు అమర్చడం లేదని అక్కడ ఉన్న విద్యుత్ స్థంబాలు ఎప్పుడు విరిగి పోయి పడిపోతాయేమోనని భయంగా ఉందని వారు వాపోయారు ఇది విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమేనని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాడైన విద్యుత్ స్తంభంకు బదులు నూతన స్థంబాలు వేయాలని కోరుతున్నారు.

## బైక్ చోరిలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్



ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్: నిజామాబాద్ జిల్లా కేంద్రంలో దొంగతనాలకు పాల్పడుతున్న ఓ వ్యక్తిని అరెస్టు చేసి 9 బైక్ లను రికవరి చేసినట్టు ఎస్ హెచ్ఓ రఘుపతి తెలిపారు. నగరంలోని శాంతినగర్ కు చెందిన ప్లంబర్ పని చేసే అదిల్ గతంలో బైక్ దొంగతనాలకు పాల్పడగా పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. జైలు నుంచి విడుధల తరువాత హైదరాబాద్, నవీపేట్, బోధన్, నిజామాబాదు లల్లో 9 మోటార్ సైకిల్స్ దొంగతనాలు చేసినట్టు టౌన్ పోలీస్ లు అదుపులోకి తీసుకొని విచారించగ వెలుగు చూసింది. అదిల్ చేసిన దొంగతనాలు ఒప్పుకొని, తాను దొంగతనం చేసిన మోటార్ సైకిల్స్ ని చూపించగా 9 బైక్ లను రికవరీ చేసి అతడిని కోర్ట్ లో ప్రవేశపెట్టడం జరిగిందని ఎస్ హెచ్ వో తెలిపారు.

## జెసిఐ ఇందూరు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: జెసిఐ అలుమ్ని క్లబ్, జెసిఐ ఇందూరు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. మంగళవారం నిజామాబాదు నగరంలోని ఇంద్రాపూర్ లో పిల్లలకు గాలిపటాలు మిఠాయిలు పంపిణీ చేశారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేసిసి ఉపాధ్యక్షులు జిల్కర్ విజయానంద్, జెసిఐ ఇందూర్ అధ్యక్షురాలు పెందోటి గౌతమి, కార్యదర్శి క.జైపాల్,జోన్ ఆఫీసర్ నయన్,ప్రోగ్రామ్ చైర్మెన్ కోడూరు శ్రీనివాస్,పూర్వాధ్యక్షులు బ్రహ్మం, పి.చంద్రశేఖర్, గంగాదాస్, లావణ్య, మనోజ్, సభ్యులు నాగేందర్, నాగరాజు,నిపున్ ,స్వరూప్ పాల్గొన్నారు.



## అక్రమ కేసులు అరెస్టులని ఖండించిన కోహీర్ బిఆర్ఎస్ నాయకులు




**జహీరాబాద్, జనవరి 14( ప్రజా జ్యోతి న్యూస్ )** బిఆర్ఎస్ పార్టీ బీఫామ్ పై గెలిచి వాళ్ల సొంత ఆస్తులను కాపాడుకోవ డానికి పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే సంజయ్ ని రాజ్యాంగబద్ధంగా ప్రమాణ స్వీకారం చేసి పార్టీ ఫిరాయించారని మీరు ఏ పార్టీలో ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రశ్నించి నందుకు అక్రమ కేసులు పెట్టి అతని అరెస్టు చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఇది ప్రజల పాలన కాదు. ముమ్మాటికి పోలీసుల రాజ్యంగా ఉంది. అక్రమ కేసులు ఏంటి అని బిఆర్ఎస్ కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా పరిశీ లించడంతో ఈరోజు మకర సంక్రాంతి పండుగ ఉన్న బిఆర్ఎస్ కార్యకర్తలను ఇంటికి వచ్చి హౌస్ అరెస్ట్ చేయడం. ఏ మాత్రం సబబు కాదు ఈ అక్రమ అరెస్టు లని ఖండించిన కోహీర్ మండల టిఆర్ఎస్ నాయకులు కోహిర్ టౌన్ ప్రెసిడెంట్ ఇఫ్తాకర్ ఆలీ, నాయకులు ఎం ఎ కలీం, షాహిద్, పోతురాజు సందీప్, ఫేరోజ్ అఖిల్, అస్లాం, ఫిర్దోస్, దినాకర్ నగరిగారి, అజ్మత్, ఆశ్వక్, తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు జరుపుకోవటం చేస్తారు



ఈ పండుగరోజు ధాన్యం, వస్త్రాలు, నువ్వులు, దుంపలు, చెరుకు దానం చేస్తారు.స్త్రీలు పసుపు, కుంకుమ, నువ్వుల వంటలు, వస్త్రాలు, వెన్న ఇతరులకు ఇవ్వటం ద్వారా సకల సంపదలు పొందుతారని వారి నమ్మకం.(3) మూడవ రోజు ( కనుమ ) ఇది సంక్రాంతి చివరి రోజు, నెల రోజుల సంక్రాంతి ఉత్సవాలు ఈ రోజుతో ముగుస్తాయి. ఈ రోజున పశువులను లక్ష్మి స్వరూపాలుగా భావించి, అందంగా అలంకరించి పూజిస్తారు. ఇలా చేయటం వాళ్ళ ఇంట్లో సంపదలు వృద్ధి చెందు తాయని నమ్మకం. ఎద్దుల పందాలు, కోడి పందాలు కూడా ఈ రోజున నిర్వహిస్తారు. సంక్రాంతిని సాగనంపడానికి ఈ రోజున రథం ముగ్గులు కూడా వేస్తారు. ఈ రోజుతో సంక్రాంతి ముగుస్తుంది.

## ముగ్గులు వేసిన మహిళలకు బహుమతులు అందజేసిన బిజెపి నాయకులు

* బీజేపీ జహీరాబాద్ పట్టణ శాఖ



**జహీరాబాద్, జనవరి 14( ప్రజా జ్యోతి న్యూస్ )** సంక్రాంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్, హమాలీ కాలనీ, శాంతినగర్, రాంనగర్, గాంధీనగర్, రాచన్నపేట్, మరియు పలు కాలనీలలో ముగ్గులు వేసిన పలువురు మహిళలకు బహుమతులు అందజేసిన భారతీయ జనతా పార్టీ నాయకులు, ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, గొల్ల భాస్కర్, పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్, రమేష్ రెడ్డి,టీ కిష్టారెడ్డి, ప్రొద్దుటూరు శ్రీనివాస్, సుదీర్ బండారి, అశోక్ బెల్కరి, పాలింకర్ సంతోష్ అరుణ్ కుమార్, సోమ అనిల్, అప్పం శ్రవణ్, సంతోష్ ,జీవన్, అప్పం రమేష్, కే శోభారాణి, అర్చన సరదా, అంజలి వంశీ సూర్య, రాహుల్, నాగేందర్ ,సందీప్ విరాట్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పి అధినేత్రి మాయావతి జన్మదినం సందర్భంగా.. పండ్ల పంపిణీ

* రాష్ట్ర ఈసీ మెంబర్,జిల్లా ఇంచార్జ్ కుతాడి నర్సింలు
* నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్ల జనార్దన్ గౌడ్



**కౌడిపల్లి(ప్రజాజ్యోతి)** ఉత్తర ప్రదేశ్ మాజీ సీఎం,బిఎస్పి అధినేత్రి, జాతీయ అధ్యక్షురాలు బేహెంజీ కుమారి మాయావతి జన్మదిన వేడుకలు ఆ పార్టీ శ్రేణులు బుధవారం ఘనంగా జరిపారు.మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మాయావతి జన్మదినం సందర్భంగా పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిఎస్పి రాష్ట్ర ఈసీ మెంబర్,జిల్లా ఇంచార్జ్ కుతాడి నరసింహులు,నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్ల జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ నెలకొల్పిన అనాది కాలంలోనే జాతీయ స్థాయికి తీసుకెళ్లిన భారతీయ రాజకీయవేత, భారతీశానికి చెందిన రాజకీయ నాయకురాలు,దేశంలోనే పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు తొలి దళిత ముఖ్యమంత్రిగా పని చేశారని పేర్కొన్నారు.ఆమె ఆశయ సాధన కోసం కృషి చేస్తూ,ఈ బహుజన సమాజ్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తామని,గ్రామ గ్రామానా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి నమ్మకాన్ని కలిగించే విధంగా పార్టీని బలోపేతం చేస్తామన్నారు.కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాణెయ్య,జిల్లా కార్యదర్శి శాంత కుమార్,వెల్దుర్తి మండల నాయకులు బిక్షపతి,మానేపల్లి గ్రామ అధ్యక్షుడు కిరణ్, యాదగిరి,పద్మారావు,చంద్రయ్య,నర్సింలు,భూషణం,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవ చేయడమే లక్ష్యం

- క్రీడలో యువత పోటీ పడాలి
- గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం
- కేబీ పౌండేషన్ చైర్మన్ , పీఏసిఎస్ డైరెక్టర్ భూమయ్య



**జగదేవపూర్:జనవరి15(ప్రజాజ్యోతి)** సామాజిక సేవ చేయడమే తమ లక్ష్యమని, క్రీడల అభివృద్ధికి ప్రోత్సాహం ఉంటుందని కేబీ పౌండేషన్ చైర్మన్, పీఏసిఎస్ డైరెక్టర్ కామల్ల భూమయ్య పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో కేబీ పౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు, యువతకు క్రీడ పోటీలను మూడు రోజుల పాటు నిర్వహించారు. క్రీడలలో ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. క్రికెట్ పోటీల్లో ప్రథమస్థానంలో నాగరాజు జట్టు, ద్వితీయ స్థానంలో వెంకట్ గౌడ్, వాలీబాల్ పోటీలో వంశీ రెడ్డి జట్టు, ద్వితీయ స్థానంలో గోపాల్ జట్టు ప్రతిభ చాటారు. కబడ్డీ పోటీలో అక్షయ్ జట్టు, ద్వితీయ స్థానంలో నాగరాజు జట్టు గెలుపొందారు. ముగ్గుల పోటీలో ప్రథమ స్థానంలో కల్పన, ద్వితీయ స్థానంలో మానస, తృతీయ స్థానంలో సుహాసిని గెలుపొందారు వీరందరికి నగదు బహుమతులు అందజేసినారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమంలో ప్రతిభ చాటిన అఖిల టింకు, శ్రీతా, యోగాలో శ్రీహర్షన్ కు ప్రతిభ చాటిన వారుకి నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా యువత అన్ని రంగాల్లో పోటీపడాలని గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. సంక్రాంతి పండుగ అంటే సంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. పండుగ సందర్భంగా మూడు రోజులపాటు కేబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు పోటీల నిర్వ హించడం జరిగిందన్నారు. ప్రతి ఏటా క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని, క్రీడాకారుల ప్రోత్సాహానికి తమ వంతు నిరంతరం సహకారం ఉంటుందని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు వెళ్లాలని సూచించారు. గతంలో తిగుల్ గ్రామానికి క్రీడల్లో మంచి పేరు ప్రతిష్టలు ఉండేవని ప్రస్తుతం మళ్ళీ తిగుల్ గ్రామానికి క్రీడల్లో పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. కేబీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఇప్పటికే పేదలకు ఆర్థిక సహాయం, అలాగే గ్రామంలో రెండు రూపాయలకే ఫిల్టర్ వాటర్ అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కోటయ్య, టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు వెంకట్ గౌడ్, పీఈటి రాజారెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రాజిరెడ్డి, టిపిటిఎఫ్ జిల్లా బాధ్యులు శంకర్, స్పోర్ట్స్ యూత్ క్లబ్ సభ్యులు తోపాటు గ్రామంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా దర్గా హజరత్ సయ్యద్ బుర్హాన్ అలీషా ఖాద్రీ ఉల్ చిష్తి



* దర్గా హజరత్ పాపల్లా సయ్యద్ సులేమాన్ షా ఉర్స్ ఉత్సవాలు

**జహీరాబాద్, జనవరి 14( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలో తక్య ఆవరణలో ఉన్న దర్గా హజరత్ సయ్యద్ బుర్హాన్ అలీషా ఖాద్రీ ఉల్ చిష్తి మరియు హజరత్ పాపల్లా సయ్యద్ సులేమాన్ షాహ్ ఖాద్రి ఉల్ చీష్తి ఉర్స్ దర్గా సజ్జాదనషీన్ ఓ బ్రదర్ ముత్తవల్లి సయ్యద్ జమీరుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మంగళవారం రోజున దర్గాకు సందల్ సమర్పిస్తూ పెద్ద ఎత్తున ఖవ్వాలు కార్యక్రమం నిర్వహించారు ఎందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. నిరంతరం సాయంత్రం కవ్వాల్ కార్యక్రమం హోరేత్యాయి ఇందులో దర్గాసజ్జాదనషీన్ సయ్యద్ జమీరుద్దీన్ ప్రజా ప్రతినిధులు, న్యాయవాదులతో ప్రత్యేక సన్మానించారు , నవ నిర్మాణ ప్రజా సమితి ఆధ్వర్యంలో దర్గాసజ్జాదనషీన్ సయ్యద్ సమీరుద్దీన్,సయ్యద్ ముంతాజ్ షాహ్ బ్రదర్ ముతవల్లి కు నవనిర్మాణ ప్రజా సమితి నాయకులు ఘనంగా సన్మానించారు నిరంతరం సయ్యద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా దర్గాలో సందల్ ఘనంగా నిర్వహించడం జరిగింది అదే విధంగా భక్తులు దర్శించు కున్నారు ఇందులో భారతదేశంలో ఉన్న పరిస్థితులను చూసి అందరూ ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలి అంటూ దర్శించుకున్నాను అంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్, కోహీర్ మండల్ ఎంపీటీసీ జావిద్, మాజీ కౌన్సిలర్, జాంగిర్, సిపిఐ పార్టీ జర్నల్ సెక్రెటరీ సయ్యద్ జలాలుద్దీన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మొహమ్మద్ అబ్దుల్ ఖదీర్ (కె కె ) న్యాయవాది అనూష, నవనిర్మాణ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ అల్లాఉద్దీన్ సింగర్ సంధ్య, బిజెపి సీనియర్ నాయకు రాలు జ్యోతి పండాల్, సామాజిక సేవకుడు, మహమ్మద్ అల్తాఫ్ హుస్సేన్, మహమ్మద్ అహ్మద్, సయ్యద్ సాధిక్ అలి షాహ్, సయ్యద్ ఫర్దీన్ షాహ్, సయ్యద్ ఫహద్ షాహ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డేంజర్ మూలమలుపులు

* 10 కిలో మీటర్లు ఎనిమిది మూల మలుపులు
* మూలమలుపుల వద్ద పెరిగిన పిచ్చిమొక్కలు
* సూచిక బోర్డులు కరువు



**జహీరాబాద్, జనవరి 14( ప్రజా జ్యోతి న్యూస్)** ఝరాసంగం ఆ రోడ్డు గుండా ప్రయాణించాలంటే... అడుగడుగునా మాలమాలుపులు, ఆపై రోడ్డు కు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరుకపోవడం తో ఎప్పుడూ ప్రమాదం సంభవిస్తుందోనన్నా భయాందోళనకు వాహన చోదకులు గురవుతున్నారు. సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలు అరికట్టాల్సిన సంబందిత అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ఈ సంఘటన మం డల కేంద్రమైన ఝరాసంగం నుంచి క్రిష్ణాపూర్ గ్రామం వరకు 10 కిలో మీటర్లు 8 మూల మాలుపులు దర్శనమిస్తాయి. రోడ్డు కు ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరుకపో వడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జ రుగుతున్నాయి. ద్విచక్ర వాహన చోదకులు తరుచు మూల మాలుపుల వద్ద ప్రమా దాలు చోటు చేసుకుంటున్నప్పటికీ, సంబంధిత శాఖ అధికారులు సూచిక బోర్డులు నెలకోల్పడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వాహన చోదకులు వాపోతున్నారు.

**ఈ రోడ్డుపై ప్రతి రోజూ రద్దీ...**

ఈ రోడ్డు గుండా ప్రతి రోజు ఝరాసంగం, రాయికోడ్ మండలాలకు చెందిన ప్ర జ లు వివిధ పనుల నిమిత్తం జహీరాబాద్ పట్టణంకు వెళ్ళుతుంటారు. అంతే కా కుం డా ఝరాసంగంలో శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దర్శనం కోసం కర్ణాటక, మహా రాష్ట్ర భక్తులు ఈ రోడ్డు వెంటే ప్రయాణిస్తారు. కానీ సంబంధిత అధికారులు మూల మాలుపుల వద్ద సూచీక బోర్డు లు, పిచ్చిమొక్కలు తొలగించక పోవడంతో ప్రమాదా లు సంభవిస్తున్నాయి. దీంతో ప్రమాదానికి గురైన వారు ఆస్పత్రి పాలవుతున్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి



ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి

**కొల్చారం (ప్రజాజ్యోతి)** కంప్యూటర్లో యుగంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యాలు క్షినిస్తున్నాయని క్రీడల వల్ల కొంత నివారించవచ్చని నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీత లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నాడు మండల పరిధిలోని పైతర లో ప్రీమియర్ లీగ్ సీజన్ 2 జరుగుతున్న క్రికెట్ పోటీల ముగింపు సందర్భంగా ఎమ్మెల్యే హాజరై విజేతలైనా (విన్నర్) లోకల్ బాయ్స్ టీం, మరియు రన్నర్ సూపర్ టైగర్స్ టీంకు బహుమతులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తదనం వెలికి వస్తుందని ఓటమి చెందిన క్రీడాకారులు మిరుతా పడాల్సిన అవసరం లేదన్నారు. ఓటమి గెలుపుకు నాంది అని పేర్కొన్నారు. యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా క్రీడలు దోహదపడతాయని తెలిపారు. గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులకు సిసి రోడ్ల నిర్మాణం వంటి వాటికీ సహకరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో మొబైల్ లైబ్రరీ కోసం వంద మంది మెంబర్షిప్ చేస్తే ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరీశంకర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్,నాయకులు ముత్యం గారి సంతోష్,ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి,మాజీ సీడీసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు విష్ణు వర్ధన్ రెడ్డి,మురళి గౌడ్, ఎల్లేష్, మరియు సోమా నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి...!

* క్రికెట్,వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం...!
* సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్



**జగదేవపూర్ :జనవరి15(ప్రజాజ్యోతి)** యువత క్రీడల్లో రాణించాలని జగదేవపూర్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్థానిక గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్,వాలీబాల్ టోర్నమెంట్ ను గత ముడు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు నేటి తో ముగింపు కార్యక్రమానికి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొని ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ ఎక్బల్. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు, మాజీ వార్డు సభ్యులు మహేష్,సత్యం,అలిమ్, గణేష్,కరుణాకర్, బాల్ నరసయ్య,యువకులు శ్రీను, కనకయ్య, భాస్కర్,బాబు, రాజు, భాస్కర్,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పి అధినేత్రి మాయావతి జన్మదిన సందర్భంగా.. పండ్ల పంపిణీ

- రాష్ట్ర ఈసీ మెంబర్,జిల్లా ఇంచార్జ్ కుతాడి నర్సింలు
- నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్ల జనార్ధన్ గౌడ్



**కౌడిపల్లి(ప్రజాజ్యోతి)** ఉత్తర ప్రదేశ్ మాజీ సీఎం,బిఎస్పి అధినేత్రి, జాతీయ అధ్యక్షురాలు బేహెంజీ కుమారి మాయావతి జన్మదిన వేడుకలు ఆ పార్టీ శ్రేణులు బుధవారం ఘనంగా జరిపారు.మండల కేంద్రమైన కౌడిపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మాయావతి జన్మదినం సందర్భంగా పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిఎస్పి రాష్ట్ర ఈసీ మెంబర్,జిల్లా ఇంచార్జ్ కుతాడి నరసింహులు,నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు తాళ్ల జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ నెలకొల్పిన అనాది కాలంలోనే జాతీయ స్థాయికి తీసుకెళ్లిన భారతీయ రాజకీయవేత్త,భారతీశానికి చెందిన రాజకీయ నాయకురాలు,దేశంలోనే పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు సార్లు తొలి దళిత ముఖ్యమంత్రిగా పని చేశారని పేర్కొన్నారు.ఆమె ఆశయ సాధన కోసం కృషి చేస్తూ,ఈ బహుజన సమాజ్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తామని,గ్రామ గ్రామానా పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి నమ్మకాన్ని కలిగించే విధంగా పార్టీని బలోపేతం చేస్తామన్నారు.కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాణెయ్య,జిల్లా కార్యదర్శి శాంత కుమార్,వెల్దుర్తి మండల నాయకులు బిక్షపతి,మానేపల్లి గ్రామ అధ్యక్షుడు కిరణ్,యాదగిరి,పద్మారావు,చంద్రయ్య,నర్సింలు,భూషణం,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

* జన కళ్యాణ్ దివస్ లో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు శశికాంత్ గిర్కల




**జహీరాబాద్, జనవరి 15( ప్రజా జ్యోతి న్యూస్)** రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శశికాంత్ గిర్కల అన్నారు. మహనీయుల సిద్ధాంతంను భవిష్యత్ తరాలకు ఇవ్వాలని అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జన కళ్యాణ్ దివస్ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో ఫులే అంబేద్కర్ కాన్షీరాం చిత్రపటాలకు పులామల వేసి నివాళి అర్పించారు. జన కళ్యాణ్ దివస్ (బిఎస్పీ చీఫ్ బెహన్ కుమారి మాయావతి గారి జన్మదినం) సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ ఇచ్చిన ఓటు హక్కు ద్వారానే రాజ్యాధికారం సాధ్య మాన్నారు. మహనీయుల బాటలో ప్రయాణం చేసిన మాన్యశ్రీ కాన్సీరామ్ దేశంలో అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ లో బెహన్ మాయావతి గారిని నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రి చేయడం జరిగిందన్నారు. నేడు అదే బాటలో మాయావతి ఉన్నారని అన్నారు. నేడు దేశంలో అన్ని రాజకీయ పార్టీలు రాజ్యాంగ వ్యతిరేక పార్టీలే ఉన్నా యన్నారు. రాజ్యాంగంపై చేసే కుట్రలను మాయావతి గారు ఎప్పటికప్పుడు దేశ ప్రజలకు వివరిస్తున్నారని అన్నారు. రాజ్యాంగ పరిరక్షకురాలుగా ఉన్నారని అన్నారు. లౌకికతని విచ్చినం చేయడం, రిజర్వేషన్ లను తొలగించడం లాంటి ప్రక్రియలను నేటిపాలకులు చేస్తున్నారని వారి కుట్రలను పసిగట్టి దేశ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారాని అన్నారు. మాయావతి కి దేశంలోని బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీలు మద్దతు ఇచ్చి ప్రధానిని చేయాలని ఈ సందర్భం గా ఆయన అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, జిల్లా కార్యదర్శి వినయ్,పేస్కే కృష్ణ,పటాన్చెరు నియోజక వర్గ అధ్యక్ష్యుడు శ్రీశైలం, న్యాల్కల్ మండల అధ్యక్షులు సతీష్, నాయకులు జనార్ధన్, సుధీర్, దర్శన్, ప్రశాంత్, రాములు, దేవదాస్, విజయ్, రాహుల్, శివ శంకర్, రాజు, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సంక్రాంతి సంబరాలు

యాలాల్ జనవరి 14 ప్రజా జ్యోతి

వికారాబాద్ జిల్లా యాలాల మండలం జంటుపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు యాలల మాజీ ఎంపీపీ సుమిత్ర దేవి జ్ఞాపకార్థం జుంటుపల్లి రామస్వామి దేవస్థానం చైర్మన్



శ్యాంసుందర్రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఇందులో ముగ్గుల పాల్గొన్న వారికి మూడు బహుమతులను ప్రకటించారు జూనియర్ సబ్ జూనియర్ మహిళల విభాగంగా విరోధించి నిర్వహించారు జూనియర్లకు మొదటి బహుమతిగా 3200 రూపాయలు రెండో బహుమతిగా 2000 రూపాయలు మూడో బహుమతిగా 1500 బాలికల విభాగంలో మొదటి బహుమతి 1600 రెండో బహుమతి 1100 మూడో బహుమతి 600 రూపాయలను ప్రకటించారు ఈ విధంగా గత మూడు నాలుగు సంవత్సరాలు నుండి ఆనవైద్య ఈ గ్రామంలో ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామస్తులు మహిళలు జంటపల్లి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జుంటుపల్లి లో కబడ్డీ పోటీలు

యాలాల్ జనవరి 14 ప్రజా జ్యోతి

వికారాబాద్ జిల్లా యాలల మండలం జుంటుపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యువకులు కబడ్డీ ఆట పోటీలను నిర్వహించారు చుట్టుపక్కల గ్రామాల





రేలగడ్డ తాండ జుంటుపల్లి అక్కంపల్లి నుండి యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు ఉద్యమకారుడు శాంతితోపాటు ఆ గ్రామ యువకులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటి నా సంక్రాంతి సంబరాలు

మోమిన్ పెట్ జనవరి 15 (ప్రజా జ్యోతి )



తెల్లవారకముందే ఇంటి ముంగిట తలాపి చల్లడం రంగురంగుల రంగవల్లులు వేకువ జామునవే నిద్రలేచి ఆడపడుచులు చలిని కూడా పట్టించుకోకుండా ముగ్గులు వేయడం ప్రకృతి మన అందించే పంటచేలు జొన్న కుసుమ శనిగా అవిశా ఆవాలు రేగి పండ్లు చెరుకు గడలు 9 రకాల ధాన్యాలు ఆపై గొబ్బెమ్మలు పండుగను సత్కరిస్తున్నాయి తెలంగాణ ప్రాంతంలోని ప్రాముఖ్యతను సంతరించుకుని అన్ని పండుగలలో కెల్లా మూడు రోజులు ముచ్చటగా జరుపుకునే మకర సంక్రాంతి వేడుకలు మోమిన్ పెట్ మండలంలో అంగరంగ వైభోగంగా జరిగాయి చిన్న పెద్ద ఆడ మగ అనే తేడా లేకుండా గాలిపటాలు ఎగురవేస్తూ సంబరాలు అంబరాన్ని తాకాయి బుధవారం గాలిపటాలు ఎగరవేస్తూ సంబరాలను ఆస్వాదించారు మోమిన్ పెట్ మండల్ సయ్యద్ అలీపూర్ కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అన్ని పండుగలలో ఎలా ఈ పండుగను మూడు రోజులు జరుపుకోవాలని తెలిపారు మొదటి రోజు భోగి పండుగ రెండవ రోజు మకర సంక్రాంతి మూడవరోజు కనుమ పండుగ ఆనందోత్సవాలతో కుటుంబ సభ్యుల మధ్య ప్రజలతో కలిసి మెలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆనందంగా ఉందన్నారు అన్నదమ్ములు అక్క చెల్లెలు సోదరా సోదరీమణుల వద్ద ఒక దగ్గర చేరి పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## శివరావు శెట్కార్ స్మారక క్రికెట్ టోర్నీని ప్రారంభించిన ఎం.పీ. సురేష్ శెట్కార్

కల్హే ర్. 14. జనవరి. ట(ప్రజా జ్యోతిఊ

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహద పడుతుందని. యువకులు ఆరోగ్యంగా ఉ ండడానికి నిత్యం ఏదో ఒక క్రీడల పట్ల ఆసక్తి చూపాలని. జహీరాబాద్ ఎంపీ సురేశ్ కుమార్ షెట్కర్ అన్నారు. జహీరాబాద్ కు సంయుక్తకంగా ఉన్న పార్లమెంటరీ జిల్లా అయినా కామారెడ్డి లోని మండల కేంద్రమైన పిట్లం గ్రామంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ శివురావు షెట్కర్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో సమన్వయము ఓపికతో సోదర భావం తో ఆటలను ఆడగలరని. గెలుపు ఓటమిలో ఆటలో ఒక భాగమని క్రీడాకారులకు తెలిపారు తదుపరి బ్యాటింగ్ చేసి ఆటను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు ఉ త్సాహవంతులు అభిమానులు అందరు పాల్గొన్నారు



## కుల మతాలకతీతంగా ఊరడమ్మ జాతర ఉత్సవాలు

### -పాడి పంటలతోవర్ధిల్లాలని ప్రత్యేక పూజలు
### -గ్రామ దేవతలకు బోనాలతో నైవేద్యాలు

తాండూర్ జనవరి 16 ప్రజా జ్యోతి :



-తాండూర్ మండలం గుంతబాస్పల్లి గ్రామంలో కుల మతాలకు అతీతంగా ఊరడమ్మ జాతర ఉ త్సవాలు ఘనంగా జరిగాయి. గత రెండు రోజులుగా సాగిన గ్రామ దేవతల జాతర ఉత్సవాలు బుధవారం రోజు ముగిశాయని గ్రామ మాజీ సర్పంచ్ తో పాటు గ్రామ పెద్దలు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో తరాలుగా గ్రామ దేవతల జాతర ఉత్సవాలు జరుగున్న నేటికీ కూడ అదే ఆదరణతో ముందుకు సాగుతున్నాయని చెప్పారు. ఆనవాయితీగా వస్తున్న గ్రామదేవతల పండగలు మా గ్రామంలోని అన్ని మతాలకు చెందిన ప్రజలు ఐక్యమత్యంతో జరుపుకుంటామని పేర్కొన్నారు. అనంతరం పలువురు గ్రామ పెద్దల సమక్షంలో అతిథిలను శాలువాతో ఘనంగా సన్మానించారు.



జాతర ముగింపు రోజున ఎంతోమంది మహిళలు బోనాలతో బయలుదేరి ఊరడమ్మ దేవతకి నైవేద్యాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారని చెప్పారు. గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాటు పాడిపంటలతో వర్ధిల్లేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఏర్పుల జగదీష్,పెద్దలు సయ్యద్ గౌస్ పటేల్,సయ్యద్ అజ్గర్ పటేల్, మహబూబ్ అలీ,దస్తయ గౌడ్,చిన్న కశప్ప గ్రామ ప్రజలు, పలువురు గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు

## ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి ప్రైజ్ మనీ అందజేసిన ఆవులం నర్సింలు రాఘవేందర్

బషీరాబాద్ జనవరి 15ప్రజా జ్యోతి

సంక్రాంతి పండగ సందర్భంగా వికారాబాద్ జిల్లా బషీరాబాద్



మండలం కాశీంపూర్ గ్రామంలో మంగళవారం రోజు ఆవులం నర్సింలు, రాఘవేందర్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కాశీంపూర్ గ్రామ ప్రజల ఆడపడుచులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ ముగ్గుల పోటీలో సుమారుగా 15 మంది నువ్వా నేనా అన్నట్టు కలర్ఫుల్ రంగులతో ముగ్గులు వేయడం జరిగింది, వీటిలో ఫస్ట్ సెకండ్, థర్డ్ ,ముగ్గులను ఎంపిక చేయడం జరిగింది, ఫస్ట్ ప్రైజ్ బీరమ్మ వెయ్యి రూపాయలు, సెకండ్ ప్రైజ్ ఆఫ్రిన్ బేగం ఐదు వందలు రూపాయలు, థర్డ్ ప్రైజ్ ఏ యశోద రెండు వందల యాభై రూపాయలు ఆవులం నర్సింలు, రాఘవేందర్, చేతుల మీద వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో నర్సింలు, రాఘవేందర్, మాట్లాడుతూ ముందుగా ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళల అందరికీ సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేస్తూ గ్రామంలో ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నా అన్నారు. ఈ ముగ్గుల పోటీలో ప్రైజ్ మనీ ముఖ్యం కాదని ఎవరెవరి టాలెంట్ ఏ విధంగా ఉంటుందో తెలియదు కాబట్టి ఇలాంటి కార్యక్రమాలలోని వారి నైపుణ్యం



బయటకు తెలుస్తుంది కాబట్టి ముందు ముందుగా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేసుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ డ్వాక్రా మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కూడల సంఘమలో శరణు మేళ ( మహా జాతర ) సమ్మేళనం

సంగారెడ్డి, జనవరి 15 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-


కూడల సంఘమలో శరణు మేళ ( మహా జాతర ) సమ్మేళనం ఈనెల 13, 14, 15 తేదీలలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. కూడల సంఘమలో విశ్వగురు, ధర్మ ప్రబోధకుడు బసవేశ్వరుడు ఐక్యము ( సమాధి చెందిన స్థలం ) చెందిన స్థలం కావడంతో ప్రసిద్ధికి ఎక్కింది. దాని తీపి గుర్తుగా పీఠాధిపతులు, నిర్వాహకులు ప్రతి సంవత్సరం ( పుష్య మాసం ) జనవరి నెలలో వచ్చే 13 , 14, 15 తేదీలలో అత్యంత వైభవంగా మూడు రోజులు పాటు శరణమేళను ( జాతర) (సమ్మేళనం) ఘనంగా నిర్వహిస్తారు. ఈ శరణమేళ్లలో కర్ణాటక రాష్ట్రం నుండే కాకుండా తెలంగాణ, ఆంధ్ర, మహారాష్ట్ర, కేరళ , ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ , తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి లక్షలాదిగాగా భక్తులు తరలివస్తుంటారు . వారందరికీ బసవేశ్వరుని బోధనలపై అవగాహన కల్పించడం ఆయన చూపించిన మార్గాన్ని బోధించడం, ఇష్ట లింగార్చన కార్యక్రమాలు, నిత్య అన్నదాన కార్యక్రమాలు ఇక్కడి పండితులు నిర్వహిస్తుంటారు. ఎంతమంది భక్తులు వచ్చినా వారి సౌకర్యార్థం అన్ని వసతులను కల్పించడంలో నిర్వాహకులు ముఖ్య కీలకపాత్ర పోషిస్తున్నారు . క్రీ. శ. 12వ శతాబ్దంలో మహాత్మా బసవేశ్వరుడు భక్తి ఉద్యమము పలు సామాజిక మార్పులకు నాంది పలికిందని చెప్పవచ్చు . బసవన్న ఉద్యమంలో ప్రధానంగా కులమత బేధం లేకుండా వర్ణాంతర వివాహాలు చేయడమే కాకుండా స్త్రీలకు కూడా సమాన హక్కును కల్పించడం ఆయన ఉద్యమంలో ముఖ్య భాగం. ఆయన బోధనలు పరమత హింసకు వ్యతిరేకంగా ఉన్నాయి.కాయకమేకైలాసము అన్న నానుడితో ప్రతి మనిషి తన పనిలోనే దైవాన్ని చూడాలని బసవేశ్వరుడు ఎల్లప్పుడూ బోధించేవాడు , అలాగే అంటరానితనానికి వ్యతిరేకించిన ప్రథమ ఉద్యమకారుడు.బసవేశ్వరుడు 12వ శతాబ్దంలోనే కొత్త మతస్థాపితాన్ని సృష్టించారు.జాతి, కుల వివక్ష లేని కొత్త సమాజం నిర్మాణం గురించి 34 మంది స్త్రీలతో కూడిన 300 మందికి పైగా శూద్రులు కలుపుకొని 12000 పైగా వచనాలు రాసి అందరికి అందుబాటులో ఉండే రకంగా ఉంచారు. అనుభవమంటప స్థాపనతో అందరికీ సమన్యాయం చేకూర్చిన మహా నాయకుడు, ధర్మ ప్రబోధకుడు.కూడల సంగమం, త్రివేణి సంగమం కర్ణాటక రాష్ట్రంలోని బగల్ కోట జిల్లాలో ఉన్న కూడల సంఘము వద్ద మూడు నదులు మలప్రభ , ఘటప్రభ, కృష్ణానదుల సంఘం చోటులో బసవేశ్వరుడు సమాధి చెందాడు.ఈ స్థలంలో ఉన్నటువంటి సంగమేశ్వర దేవాలయం చాలా ప్రసిద్ధి చెందింది . బసవేశ్వరుడు అత్యంత భక్తి ప్రపత్తులతో చదువుని ఇక్కడే అభ్యసించి సంగమేశ్వరునికి పూజలు నిర్వహించి పునీతుడయ్యాడు. ఇక్కడే ఉన్న అమ్మవారి దేవాలయం ఎంతో ప్రసిద్ధి చెందింది . ఇక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం చూపరును ఆకట్టుకుంటుంది. జనవరి 14 సంక్రాంతి నాడు బసవేశ్వరునికి సంగమేశ్వరుడు దర్శనమిచ్చి నీవు వచ్చిన కార్యం నెరవేరిందని తెలపడంతో బసవేశ్వరుడు కూడల సంఘంలోనే దూకి ఐక్యం చెందాడు. అదే స్థలములో నది లోపల ఒక్క పెద్ద బావిలాగా ఏర్పరిచి దాదాపు వందలాది అడుగుల లోపల బసవేశ్వరుని సమాధి ఏర్పరిచి అక్కడ లింగస్థాపన చేయడం జరిగింది . ఈ సమాధిని చేరుకోవడానికి ఈ బావికి ఇరువైపులా మెట్లను ఏర్పాటు చేయడం విశేషం నది మధ్యలో ఈ బావి ఉ డడం, సమాధి ఉండడం విశేషం. బసవేశ్వరుని ఆరాధ్య దైవమైన సంగమేశ్వరుడు ఆయనకు ప్రత్యక్షమై బోధించిన ప్రదేశమైనందున ప్రతి సంవత్సరం జనవరి 13, 14, 15 తేదీలలో ఇక్కడ శరణు మేళ నిర్వహించడం ఆన వాయితిగా వస్తుంది.ఆయన చూపిన మార్గంలో లింగాయతులు ఇష్ట లింగార్చనలు నిర్వహిస్తూ చూపిన మార్గంలో పయనిస్తూ పునీతులు అవుతున్నారు. సంగారెడ్డి నుండి కూడల సంఘమ450 కిలోమీటర్లు సంగారెడ్డి నుండి కూడల సంఘం 450 కిలోమీటర్ల దూరంలోఉంది. సంగారెడ్డి జిల్లా నుండి సంగారెడ్డి, జోగిపేట్, సదాశివపేట, జహీరాబాద్, నారాయణఖేడ్, మునిపల్లి, కోహీర్ , ఝురాసంగం , రాయికోడ్ , వట్పల్లి , రేగోడు, చౌటుకూరు , నర్సాపూర్ , మెదక్, సిద్దిపేట , రామయంపేట్ , అందోల్ తదితర ప్రాంతాల నుండి వందలాదిగా, వేలాదిగా భక్తులు ప్రతి సంవత్సరం ఈ కూడల సంఘంలో దర్శించుకుంటారు . అక్కడ ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం , సంగమేశ్వరున్ని దర్శించుకోవడం జరుగుతుంది. గత 10 రోజుల క్రితం సంగారెడ్డి వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా మాజీ అధ్యక్షులు మధు శేఖర్ ప్రసాది ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 50 మంది, వీరశైవలింగాయతులు కూడలసంఘం ను దర్శించుకున్నారు . అలాగే ఆ చుట్టుపక్కల ప్రదేశాలను, ప్రాంతాలను బాణా శంకరి దేవాలయాన్ని , వివిధ పురాతన రాజా కోటలను , పార్కులను ప్రాంతాలను వాటిలో నిర్మించిన పురాతన శివాలయాలను, అమ్మవారి దేవాలయాలను, దర్శించుకున్నారు.

## ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా సమర్ధవంతంగా కార్యాచరణను అమలు చేయాలి

### అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్చి మంత్రి కొండా సురేఖ

సంగారెడ్డి జనవరి 15 ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-

ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి



ఒక్కరికి అందేలా సమర్ధవంతంగా కార్యాచరణను అమలు చేయాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్చి మంత్రి శ్రీమతి కొండా సురేఖ కలెక్టర్లను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే పరమావధిగా ఈ నెల 26 నుంచి అమలు చేయనున్న నూతన పథకాలను నిబద్ధతతో అమలు చేసి, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని మంత్రి సురేఖ సూచించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 26 జనవరి 2025 నాటికి 75 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో మంత్రి సురేఖ , సంగారెడ్డి,మెదక్ సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు వల్లూరు క్రాంతి, రాహుల్ రాజ్,మిక్కిలినేని మను చౌదరిలతో ఢిల్లీ నుంచి గూగుల్ మీట్ ద్వారా సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు.

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు సంబంధించిన పథకాల అమలు విధివిధానాలు, లబ్దిదారుల ఎంపిక, క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలు తదితర అంశాల పై మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు. రాజకీయ ప్రమేయం లేకుండా, మానవతా దృక్పథంతో పథకాల ప్రయోజనాలు పేద ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ దిశగా ప్రభుత్వ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. భూ భారతి పోర్టల్ లో నమోదైన పట్టాదారులు మాత్రమే రైతు భరోసా పథకం కింద అందించే ఆర్థిక సహాయానికి అర్హులని మంత్రి సురేఖ కలెక్టర్లకు స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా అందేలా కఠినంగా విధివిధానాలను అమలు చేయాలని నిర్దేశించారు. రియల్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, లే ఔట్ భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్ళు నిర్మించిన భూములు తదితర





భూములకు ఈ పథకం వర్తించదని స్పష్టం చేశారు. జిల్లా, మండల స్థాయిలో ఈ పథకం అమలుకు నోడల్ ఆఫీసర్ల సేవల వినియోగించుకోవాలని సూచించారు. తమ భూములకు సంబంధించిన వివరాలను రైతుల నుంచి డిక్లరేషన్ తీసుకుంటే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వుంటుందని, ఈ దిశగా ఆలోచన చేయాలని మంత్రి సురేఖ కలెక్టర్లకు సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుకు కుటుంబాన్ని యూనిట్ తీసుకుంటున్నట్లు మంత్రి కలెక్టర్లకు తెలిపారు. ఈ పథకం కింద భూమి లేని పేద వ్యవసాయ కూలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందివ్వనున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం ఉపాధి హామీ కింద కనీసం 20 రోజులు పనిచేసినవారు లబ్దిదారులుగా గుర్తించబడతారని తెలిపారు. గ్రామ సభలను నిర్వహించి మార్గదర్శకాల అనుగుణంగా లబ్దిదారులను గుర్తించాలని సూచించారు. ఆయా జిల్లాల్లోని జాబ్ కార్డుల వివరాలను మంత్రి సురేఖ ఆరా తీశారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో భాగంగా అమలు చేస్తున్న విధివిధానాలను మంత్రి సురేఖ కలెక్టర్లతో చర్చించారు.

సీఎం రేవంత్ రెడ్డిగారి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ద్వారా గుర్తించిన వారిలో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. గ్రామసభలు, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలోని వార్డుల్లో అర్హుల జాబితాల రూపకల్పన పై మంత్రి సురేఖ కలెక్టర్లను ఆరా తీశారు. జనవరీ 26 నాటికి లబ్దిదారుల జాబితాను వెల్లడించే విధంగా సన్నద్ధంగా వుండాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీలతో సంప్రదించి లబ్దిదారులు ఎంపిక పూర్తి పారదర్శకతతో జరిగేలా కార్యాచరణను అమలు చేయాలని కలెక్టర్లను మంత్రి నిర్దేశించారు. గతంలో అమలు చేసిన మార్గదర్శకాల మేరకే రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలని మంత్రి అధికారులకు సూచించారు. ఒక వ్యక్తికి ఒకే చోట రేషన్ కార్డు వుండేలా చర్యలు తీసుకోవడంతో పాటు 'వన్ రేషన్ %-% వన్ స్టేట్' గా రేషన్ కార్డులు జారీ ప్రక్రియను చేపట్టాలని సూచించారు. నిరుపేద వర్గాలకు రేషన్ కార్డుల ద్వారా అందించే ప్రయోజనాలు వారి కుటుంబాలను నిలబెడతాయని ఈ విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, అర్హత వున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు మంజూర కావాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. కొత్తగా అమలు చేయనున్న పథకాలకు సంబంధించి ఎమ్మెల్యేలు హరీష్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సురేఖ సమాధానమిచ్చారు. పథకాలు అమలు నిరంతర ప్రక్రియని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల ప్రయోజనాలు దక్కుతాయని మంత్రి సురేఖ వారికి స్పష్టం చేశారు. నూతన పథకాల అమలుకు సంబంధించి మండల స్థాయిలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి ప్రజల సందేహాలను తీర్చాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. నియోజకవర్గాల స్థాయిలో వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి, తనను చేర్చాలని, దీంతో పథకాల అమలు తీరును తెలుసుకోవడానికి తనకు అవకాశముంటుందని మంత్రి సురేఖ ప్రజాప్రతినిధులకు కోరారు. సర్వసన్నద్ధంగా వుండి జనవరి 26 నుంచి నూతన పథకాల అమలులో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అత్యుత్తమ పనితీరును కనబర్చాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. నిర్లక్ష్యం వహించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనుకాడనని మంత్రి సురేఖ హెచ్చరించారు. అతి త్వరలో మరో మీటింగ్ ద్వారా నూతన పథకాల అమలు పై కూలకషంగా చర్చిస్తామని మంత్రి సురేఖ తెలిపారు.

ఈ వీడియో సమీక్ష సమావేశంలో, ఉమ్మడి మెదక్ జిల్లాకు పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉమ్మడి మెదక్ జిల్లా నోడల్ ఆఫీసర్ హరి చందన, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పిడి డిఆర్డిఏ జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, పిడి హౌసింగ్ చలపతిరావు రెవెన్యూ డివిజనల్ అధికారులు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిమిషాల వ్యవధిలో మహిళ ఆచూకీ

**చొప్పదండి, జనవరి 15 ( ప్రజా జ్యోతి):** కుటుంబ కలహాల కారణంగా ఒక మహిళ ఇంటి నుంచి వెళ్లిపోగా కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో నిమిషాల వ్యవధిలోనే



మహిళా ఆచూకీ కనుగొని అప్పగించిన సంఘటన చొప్పదండిలో పండుగ రోజు జరిగింది. చొప్పదండి ఎస్ఐ గొల్లపల్లి అనూష వివరాల మేరకు మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి లాలమ్మ అనే 60 సంవత్సరాల మహిళ ఇంట్లో గొడవల కారణంగా ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. దీంతో లాలమ్మ అక్క కుమారుడు శ్రీనివాస్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై ఆదేశాల మేరకు మహిళను వెతకడానికి బృందాలుగా ఏర్పాటై సాంకేతికతను ఉపయోగించి 20 నిమిషాలలో లాలమ్మ ఆచూకీ కనుగొని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆచూకీ కోసం తిరిగిన పోలీస్ కానిస్టేబుళ్లు రాజు నాయక్, ఖలీఫా, టెక్నికల్ టీం ప్రదీప్ లను ఎస్సై అభినందించారు.

## పట్టణ బిజెపి అధ్యక్షునికి సన్మానం

చొప్పదండి, జనవరి 15( ప్రజాజ్యోతి):



చొప్పదండి పట్టణ బిజెపి అధ్యక్షునిగా ఎన్నికైన చిల్ల శ్రవణ్ కుమార్ ను మంగళవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శాలువాతో సత్కరించారు. కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో చిల్ల శ్రవణ్ కుమార్ పట్టణ అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా మర్యాదపూర్వకంగా మంత్రిని కలిశారు. చొప్పదండిలో బీజేపీ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జిట్ట కుమార్, చల్ల అనూష్, అనుమండ్ల కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు అభి గౌడ్ జన్మదిన కార్యక్రమం

కొడకండ్ల / జనగామ, జనవరి 15 (ప్రజాజ్యోతి) :
ఎన్ఎస్ యుఐ జనగామ జిల్లా అధ్యక్షుడు చెలువేరు అభి గౌడ్ జన్మదినం సందర్భంగా మంగళవారం ఎన్ఎస్ యుఐ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షులు



దేశగాని హరగోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో కొడకండ్ల మండల కేంద్రంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరగోపాల్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులకు, యువతకు ఏ సమస్యన్న అన్న అంటే నేనున్నానంటూ వారి సమస్య పరిష్కరించడమే పనిగా పనిచేస్తున్న వారు మాలాంటి యువతకు, విద్యార్థులకు ఎంతో ఆదర్శనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ కొడకండ్ల మండల అధ్యక్షులు కోల నరేష్, ప్రధాన కార్యదర్శి చేరుకు అరవింద్, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ మోర్తాల శ్రీకాంత్, ఎన్ఎస్ యుఐ నాయకులు యాకేష్ నాయక్, అనిల్, ఆదర్శ్ , మనితేజ్, లోకేశ్, సతీష్, మని, అజయ్, రాహుల్, సంతోష్ , సాయి, నిరంజన్, విట్టు తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే పదవినీ వెంటనే రద్దు చేయాలి:-కాంగ్రెస్ నాయకులు గడ్డి శ్రీనివాస్



హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మాట పైన ఉండి అధిక నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి బడుగు బలహీన వర్గాలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉండి మీకు నేనున్నానని అండగా ఉంటాడని నమ్మి 80333 వేల ఓట్లు వేసి 16873 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే బడుగు బలహీన వర్గాల అభివృద్ధిని మరియు సభ మర్యాదలను గాలికి వదిలేసి ఇష్టానుసారంగా ఒక రౌడీగా వ్యవహరిస్తూ హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు తలదించుకునే విధంగా వ్యవహరిస్తూ తోటి ఎమ్మెల్యేలపై ఇష్టానుసారంగా ప్రవర్తిస్తూ రాజకీయ విలువలను దిగజారుస్తున్నాడని నియోజకవర్గ ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు
ఇప్పటికైనా మా ఎమ్మెల్యే గారు మారి సభ మర్యాదలకు భంగం కలిగించకుండా ప్రవర్తించి బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాడని కోరుతున్నామని లేనిపక్షంలో వెంటనే ఎమ్మెల్యే పదవిని రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు గడ్డి శ్రీనివాస్ అన్నారు.

## తెల్ల రేషన్ కార్డుల కోసం అర్హుల పేర్లు నమోదు చేయాలి

**చొప్పదండి, జనవరి 15 ( ప్రజాజ్యోతి):** 16 నుండి 20 వరకు జరగబోయే క్షేత్రస్థాయి సర్వేలో నూతన రేషన్ కార్డుల కోసం అర్హుల వివరాలు నిబంధనల



ప్రకారం నమోదు చేయాలని తహసిల్దార్ నవీన్ కుమార్ సూచించారు. చొప్పదండి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై క్షేత్రస్థాయి సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రత్యేక అధికారి తిరుపతిరావు , ఎంపీడీవో వేణుగోపాలరావు, ఏఓ వంశీకృష్ణ, ఏ ఈ ఓ లు, గ్రామ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి తీరుతాం

### పల్లెలను అభివృద్ధి బాటలో తీసుకొస్తాం.. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలకు శ్రీకారం

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

సుల్తానాబాద్ జనవరి 15 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చి తీరుతాం పల్లెలను అభివృద్ధి బాటలో



తీసుకొస్తాం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించే తలపెట్టిన సిసి రోడ్డు ప్రనులను బుధవారం ఎమ్మెల్యే అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా దశలవారీగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతోందని అన్నారు. ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో ఎంతమంది అర్హులు ఉంటే అన్ని కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులను అందిస్తామన్నారు. గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు ఒక్క తెల్ల రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. ఈనెల 26 నుండి రైతు



కూలీలకు నెలకు రూ.1 వేయి చొప్పున సంవత్సరానికి 12 వేలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే రైతు భరోసా ఎకరానికి రూ. 12 వేలకు పెంచడం జరిగింది అన్నారు. త్వరలోనే గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని వివరించారు. అర్హులైన అందరికీ దశలవారీగా ఇండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. తాను ఎన్నికల్లో హామీ ఇవ్వనప్పటికీ గర్రెపల్లి గ్రామం కేంద్రంగా కొత్త మండలాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలతో నిత్యం ప్రజల కోసం కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం కృషి చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ ఓర్వలేకపోతుందని ఎమ్మెల్యే మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలు చేస్తోందని అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహారమే దీనికి అద్దం పడుతుందని చెప్పారు. ప్రభుత్వం పై నిత్యం ఏదో ఒక అంశంను తీసుకొని బురద జల్లుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని ముందు పెట్టి బీఆర్ఎస్ అగ్ర నాయకులు పలు కార్యక్రమాల్లో కావాలని రాద్ధాంతం సృష్టిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. కరీంనగర్ లో ఇటీవల జరిగిన సంఘటన లో హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరు ను చూసి ప్రజలు ఆయన పట్ల, టిఆర్ఎస్ పట్ల అసహ్యం వ్యక్తం చేస్తున్నారని విజయ రమణారావు అన్నారు. కౌశిక్ రెడ్డి చెబుతున్నట్టు అసలు ప్రజా సమస్యలు ఆయన ప్రస్తావించలేదని, కేవలం రాజకీయ అంశాలు, వ్యక్తిగత దూషణలు చేశారని ఇందుకు తానే ప్రత్యక్ష సాక్షి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బండారి రమేష్, నామని రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ పెద్దలు, మాజీ వార్డ్ మెంబర్ లు, ముదిరాజ్ సంఘాల నాయకులు, ఎంపీడీవో, పంచాయతీ రాజ్ ఏఈ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## నవ బంజారా యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహణ

### మొదటి బహుమతి గెలుచుకున్న కొడకండ్ల టీమ్

కొడకండ్ల / జనగామ, జనవరి 15 (ప్రజాజ్యోతి) :
మండలంలోని హక్య తండ గ్రామానికి చెందిన నవ బంజారా యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా 13, 14వ తేదీలలో



జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతి 10016 రూపాయలు షీల్డ్ ను కొడకండ్ల టీం గెలుచుకోగా, రెండవ బహుమతి 8016 రూపాయల నగదు షీల్డ్ హుస్సేన్ తండా టీం, మూడవ బహుమతి 5016 రూపాయల నగదు షీల్డ్ ను కర్మాల టీం, నాలుగవ బహుమతి 2016 రూపాయల నగదు షీల్డ్ ను హక్యతండకు చెందిన టీంలు గెలుచుకున్నాయి. క్రీడలు ముగిసిన అనంతరం మంగళవారం కమిటీ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ధృఢత్వానికి పాటుపడతాయని, పట్టుదలను, ఆత్మస్థైర్యాన్ని, పోటీ తత్వాన్ని ఏకాగ్రతను, పెంచుతాయని, సోదర భావంతో మెలగటానికి సహకరిస్తాయని తెలిపారు. బహుమతుల ప్రధానానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భూక్య చంద్రు, భూక్య యాకు, భూక్య మాణిక్, గుగులోతు కృష్ణ, గుబులోతు రవీందర్, మాజీ సర్పంచ్ రాగ్యానాయక్ పాల్గొన్నారు. క్రీడాకారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్రీకాంత్ వైద్య సేవలు మరువలేనివి...ఘనంగా జన్మదిన వేడుకలు

జమ్మికుంట, జనవరి15, (ప్రజాజ్యోతి ):
హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి లాప్రోస్కోపీ సర్జన్, జమ్మికుంట ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ పారుపెల్లి శ్రీకాంత్ రెడ్డి సేవలు



పేద ప్రజలు ఎన్నటికి మరువలేనివని తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్వి అర్జున్ పేర్కొన్నారు. బుధవారం డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఎస్ఆర్ ఆస్పత్రిలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక కట్ చేసి కేకు తినిపించి, ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మారుమూల గ్రామం నుంచి పేద కుటుంబం నుండి వైద్యుడిగా ఎదిగి, ఎంతోమందికి నిస్వార్థంగా సేవలందిస్తూ.. పేద ప్రజల ప్రాణాలు రక్షిస్తున్న గొప్ప వైద్యుడు అన్నారు. ఎంతోమందికి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని తక్షణమే స్పందించి సరైన సమయంలో సరైన వైద్యం అందించి ప్రాణాలు రక్షించిన పేదల వైద్యుడు శ్రీకాంత్ రెడ్డి అని కొనియాడారు. అలాంటి వైద్యుడు శ్రీకాంత్ రెడ్డి నిండా నూరేళ్లు జీవించి పేద ప్రజలకు మరెన్నో సేవలందించాలని ఆకాంక్షించారు.

## మెట్ పల్లి లొ ఏసీబీ దాడులు..

### ప్రభుత్వ కార్యాలయాలలో లంచగొండితనం ఇప్పటికీ సర్వసాధారణంగా ఉంది !!

**మెట్ పల్లి, జనవరి 15, ప్రజా జ్యోతి:**
పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ దాడులు నిర్వహించారు. లంచం తీసుకుంటుండగా సబ్ రిజిస్టర్



అసిఫుద్దిన్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. లంచం తీసుకోవడం ఒక తీవ్రమైన నేరం, దీనికి కఠిన శిక్ష ఉంటుంది అనే భావనతో మెట్ పల్లి పట్టణంలోని సుంకె విష్ణు సంబంధించిన సాయిరాం కాలనీలోని భూమిని మార్ట్ కేజీ చేయడానికి సబ్ రిజిస్టర్ అసిఫుద్దిన్ 10000 లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మొదటి విడతగా 5000 రూపాయలు లంచం తీసుకుంటుండగా సబ్ రిజిస్టర్ అధికారిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ సబ్ రిజిస్టర్ తో పాటు బానోత్ రవికుమార్ ( ఔట్సోర్సింగ్ )ను, అసిస్టెంట్ డాక్యుమెంట్ రైటర్ ఆర్మూర్ రవిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఏసీబీ అధికారులు తెలిపినారు.

## సిరిసేడు లో ఘనంగా వాలీబాల్ టోర్నమెంట్

### వివిధ గ్రామాల నుండి పాల్గొన్న 23జట్లు

### విన్నర్ ప్రైజ్ మనీ 10 వేలు, రన్నర్ 5వేలు

ఇల్లందకుంట, జనవరి15, ( ప్రజాజ్యోతి ) :
ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో అంబేద్కర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మెగా వాలీబాల్ టోర్నమెంట్‌ను ఘనంగా నిర్వహించారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన టోర్నమెంట్‌కు వరంగల్,ములుగు కరీంనగర్ జిల్లాల నుండి 23 జట్లు ఉత్సాహంగా హాజరయ్యారు.. టోర్నమెంట్ లో భాగంగా ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వాలిబాల్ పోటీలు నిర్వహించారు.. 23 జట్లలో ఫైనల్ మ్యాచ్ లో కరీంనగర్ జిల్లా కేశవపట్నం మండలంలోని పర్లపల్లి జట్టు తో ములుగు జిల్లాలోని బూరుగుపల్లి జట్టు తలపడగా రెండు జట్లు హోరాహోరీగా నువ్వా నేనా అంటూ గట్టి పోటీనే ఇస్తూ తలపడగా విన్నర్ గా పర్లపల్లి జట్టు గెలుపొందింది.. గెలుపొందిన టీం కు జమ్మికుంటకు చెందిన జయ బోర్ వెల్స్ యజమాని, బుడిగజంగాల కులసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తూర్పాటి లింగయ్య 10,016 రూపాయలు నగదు ప్రైజ్ మనీని అందించారు.. రన్నర్ గా నిలిచిన బూరుగుపల్లి జట్టు కి సిరిసేడు కి చెందిన వంగ రామకృష్ణ 5016 రూపాయలు నగదు అందించారు.. ఫైనల్ మ్యాచ్ లో తలపడిన రెండు జట్లకి మెడల్స్, ట్రోఫి మెమెంటోనీ జమ్మికుంట స్రవంతి జూనియర్ కళాశాల యాజమాన్యం అందించారు.. టోర్నమెంట్ లో పాల్గొన్న 23 జట్ల క్రీడాకారులకు దాసరి శ్యామ్ సుందర్, గురుకుంట్ల సంజీవ్ సహకారంతో భోజన వసతి కూడా అందించినట్లు తెలిపారు...టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన గ్రామ ప్రజలకు, క్రీడ అభిమానులకు, క్రీడాకారులకు టోర్నమెంట్ నిర్వాహకులు రామంచ చింటూ, రామంచ అజయ్ లు ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కొండ విజయ్, రహమాన్, కొక్కుల దేవేందర్, రేనుకుంట్ల శేఖర్, కంపేట సంతోష్, హనుమంత్,బలబత్తుల వర్ధన్, సాగర్, గ్రామస్తులు క్రీడాకారులు పాల్గొన్నారు..



## వైభవంగా సంక్రాంతి బొమ్మల కొలువు

**సుల్తానాబాద్ జనవరి 15 (ప్రజా జ్యోతి)**
సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని బొమ్మల కొలువును నిర్వహించి చిన్నారులకు ఆశీర్వచనాలు పెద్దలకు సౌభాగ్య వాయిదాలు



అందజేశారు. మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ సాధవేని సుజాత మాజీ కౌన్సిలర్ సాధవేని శ్రీనివాస్ దంపతులు, సాధవేనీ వినయ్ నిశాంక దంపతులు నిర్వహించిన ఈ బొమ్మల కొలుపు పెద్ద ఎత్తున చిన్నారులు పెద్దలు పాల్గొని మంగళ గౌరీ వ్రతాన్ని ఆచరించారు. చిన్నారులంతా కలిసి భోగి రోజున బొమ్మల కొలువును ఏర్పాటు చేసి ఆవేదికపై పలు దేవత దేవి విగ్రహాలు బొమ్మలతో పాటు ఇతర అలంకరణ వస్తువులను కూడా ఏర్పాటు చేశారు అందంగా అలంకరించారు ప్రత్యేక పూజలు నిర్వహించారు భోగి సంక్రాంతి కనుమ మూడు రోజులపాటు ఈ బొమ్మల కొలువును అంగరంగ వైభవంగా నిర్వహించి గోదాదేవి భజనలు శ్రీరంగం పాటలు పాడి భక్తి ఆధ్యాత్మిక వాతావరణాన్ని భావాన్ని నెలకొల్పారు ఈ బొమ్మల కొలువులు తిలకిచ్చిన వారందరికీ చిన్న చిన్న బహుమతులతో పాటు పసుపు కుంకుమల తో ముత్తయిదువ వస్తువులను మహిళలకు కానుకలుగా అందించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసాల తేజస్విని నరేష్ హరీష్ మహేష్ సాధుల సుగుణాకర్ సునీత దంపతులు శివ సాయి, తదితరులు పాల్గొన్నారు

## తాళ్లూరి బ్రదర్స్ ఆద్వర్యం లో మోటమర్రి గ్రామంలో ఘనంగా ముగ్గుల పోటీలు

**మధిర ఆర్సి ప్రజా జ్యోతి**

బోనకల్ మండలం, మోటమర్రి గ్రామం లో తాళ్లూరి బ్రదర్స్ ఆద్వర్యం లో సంక్రాంతి పండుగ సందర్భంగా ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ




ముగ్గుల పోటీలను ప్రతి ఏడాది సంక్రాంతికి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు తాళ్లూరి సుబ్బారావు, తాళ్లూరి రమేష్, సోదరులు కలసి గ్రామం లో పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా నిర్వహించిన ముగ్గుల పోటీలకు మహిళల నుండి అపూర్వ స్పందన లభించింది పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. అనంతరం విజేతలకు టీడీపీ ఖమ్మం పార్లమెంట్ పార్టీ కన్వీనర్ లిడా. వాసిరెడ్డి రామనాథం, సొసైటీ చైర్మన్ బోజెడ్ల పుల్లారావు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ బోజెడ్ల అప్పారావు, నాయకులు తాళ్లూరి హరీష్ బాబులితదితరులు పాల్గొని బహుమతులు అందించారు.

## ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

### ఉచిత గాలిపటాల పంపిణీ

**ఇల్లందు, జనవరి 15 ప్రజాజ్యోతి :**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఇల్లందు వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారులకు ఉచిత గాలిపటాలను పంపిణి చేశారు. వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు ఉదయం 7 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో మహిళా శానిటేషన్ సిబ్బంది వేసిన ముగ్గులను పరిశీలించి ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. అనంతరం గోవింద్ సెంటర్, బుగ్గ వాగు బ్రిడ్జి సెంటర్, ఆమ్ బజార్, మెయిన్ రోడ్డు మీదుగా గవర్నమెంట్ హాస్పిటల్ వరకు వెళ్లి మహిళలు తమ ఇంటి ముంగిళ్ళలో వేసినటువంటి ముగ్గులను పరిశీలించి అందంగా తమ ముంగిళ్లను రంగవల్లులతో తీర్చిదిద్దిన 20 మంది మహిళలకు వివిధ రకాలైన ఆకర్షణీయమైన బహుమతులను అందించారు. అదేవిదంగా



మెయిన్ రోడ్ సెంటర్ లో కటకం సెలక్షన్స్ వస్త్ర దుకాణం ముందు చిన్నారులకు ఉచితంగా గాలిపటాలు , దారాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ నూతన అధ్యక్షులు బోనగిరి రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్థాల నాగరాజు, జిల్లా, మండల, పట్టణ, యువజన ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు, వాసవి క్లబ్ సభ్యులు ఎలుగూరి నగేష్ కుమార్, పల్లెర్ల చంద్రశేఖర్, ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, అనుబాబు, తాటిపల్లి సుబ్బారావు, ఎలుగూరి మధుబాబు, పుల్లూరు సతీష్ కుమార్, సైఫా రాజశేఖర్, పసుమర్తి వాసు, జొన్నల ఉపేంద్రనాథ్, గందే సురేష్, ఓరుగంటి పవన్ కుమార్, కటకం సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## జవాన్, రైతన్నలకు ఘన సన్మానం

**ఇల్లందు, జనవరి 15 ప్రజాజ్యోతి:**

కనుమ పండుగ, నేషనల్ ఆర్మీడే ను పురస్కరించుకొని మాజీ సైనిక ఉద్యోగిని, రైతులను ఇల్లందు వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కనుమ పండుగ, జాతీయ సైనిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం స్థానిక మెయిన్ రోడ్డు లోని కటకం సెలక్షన్స్ వస్త్ర దుకాణం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజంలో రైతులు, సైనికుల



స్థానం ఎంతో ఉన్నతమైందని, దేశానికి వారే వెన్నెముకతో సమానమని, వారిని సత్కరించుకోవడం మహత్ భాగ్యమని పేర్కొన్నారు. సమాజంలో అటు రైతు, ఇటు సైనికుడు ఎంతో ఉన్నతమైన స్థానాన్ని కలిగి ఉన్నారని, వారు లేనిదే మనం లేమని, సమాజంలో ప్రతి ఒక్కరు వారి ఔన్నత్యాన్ని గుర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి రవికిరణ్, కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్థాల నాగరాజు, ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ ప్రతినిధులు కండె రమేష్, అర్వపల్లి రాధాకృష్ణ, చిదిరాల లింగయ్య, పల్లెర్ల చంద్రశేఖర్, ఎలుగూరి మధుబాబు, జొన్నల ఉపేంద్రనాథ్, ఓరుగంటి పవన్ కుమార్, కటకం సుమన్, కటకం పెద్ద సత్యనారాయణ, చిన్న సత్యనారాయణ, కటకం ప్రసాదరావు, దోకుపర్తి అంజయ్య, గ్రంథసిరి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీలు

## మన సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక

### సంగం వెంకట పుల్లయ్య మోటర్ వెహికల్స్ ఇన్స్పెక్టర్

**కల్లూరు జనవరి 14(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని బోడిమల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సంగం శంభయ్య,తిరుపతమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు మల్లయ్య, వెంకట పుల్లయ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ పోటీలు ఇప్పుడు 11వ సంవత్సరం జరగడం విశేషం.గ్రామస్తుల సంపూర్ణ మద్దతుతో పండుగ మరింత ఉత్సాహభరితంగా సాగింది.సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ,ప్రతి ఒక్కరూ భోగభాగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ ముగ్గులు మన సంప్రదాయాలకు ప్రతీక.ప్రతి ఏడాది మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ పోటీలు నిర్వహించడం మా కుటుంబానికి గర్వకారణం.ముగ్గుల ద్వారా గ్రామీణ ప్రాంతాల సంస్కృతి,సంప్రదాయాలను ప్రోత్సహించడం,తద్వారా కొత్త తరాలకు పరిచయం చేయడం మా ప్రధాన లక్ష్యం అని అన్నారు.

ఉపాధ్యాయునిలు నాగమణి,సుజాత న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.ముగ్గుల అందం, సృజనాత్మకత,నైపుణ్యం వంటి అంశాలను వారు ఎంతో మెచ్చుకున్నారు.పోటీల్లో మొత్తం 53 మంది పాల్గొన్నారు.ప్రతిభ కనబరిచిన మొదటి బహుమతి డి సంధ్య,రెండవ బహుమతి శీలం స్రవంతి మూడవ బహుమతి రజిత లకు అందించగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది.రోడ్డు భద్రతపై సంగం వెంకట పుల్లయ్య రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ, తాము చూసిన సంఘటనలతో పాటు,గ్రామంలోని అనుభవాలను కూడా ప్రస్తావించారు.రోడ్డు భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు పాటించడం వల్ల ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.అలాంటి ప్రమాదాలను నివారించడం మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ అనుబంధాన్ని బలపరుస్తాయని పండగ ఉత్సవాల ద్వారా పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఒక్కటిగా ఉంటూ సామాజిక విలువలను పెంపొందించుకోవడం చాలా ముఖ్యమైన అంశం అని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో సంగం మల్లయ్య,దమయంతి, రమేష్,రఘు రామ్,శీలం వీరభద్రా రెడ్డి,రామభద్రా రెడ్డి,సంగం రామకృష్ణ,శ్రీలక్ష్మి,నవీన్,రాయల నారాయణ,మమత టీచర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నాలుగు సంక్షేమ పథకాల సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ**

**అర్హులందరికి ప్రభుత్వ ఫలాలు అందాలి**

**4 క్రొత్త పథకాల అమలుపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలుచేయనున్న 4 సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం అమలు చేయనున్న 4 పథకాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ప్రభుత్వం విధి విధానాలు జారీచేసిందన్నారు. పథకాల అమలుపై అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు పథకాల లబ్ది పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతు భరోసా క్రింద ప్రభుత్వం వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు సంవత్సరానికి 12 వేలు ఇవ్వనుందని కలెక్టర్ అన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో



వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలన్నారు. జిల్లాలో మొత్తం 589 గ్రామాలు ఉండగా, 380 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయన్నారు. గ్రామాల వారిగా పాస్ బుక్ లను విభజించాలన్నారు. ఆర్ఐ, ఏఇఓ లు క్షేత్ర తనిఖీలు చేసి, వ్యవసాయ యోగ్యం, వ్యవసాయ యోగ్యం కాని భూముల గుర్తింపు చేయాలన్నారు. నివేదికలకు ఒక ఫార్మాట్ రూపొందించి, క్షేత్ర అధికారులకు అందజేయాలన్నారు. నేటి నుండి (గురువారం) నుండి సర్వే ప్రారంభించి, ఈ నెల 1లోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 20 నుండి గ్రామ సభల నిర్వహణకు కార్యాచరణ చేయాలన్నారు. గ్రామ సభల్లో గ్రామ కార్యదర్శి తోపాటు, సంబంధిత శాఖ అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. గ్రామ సభ నిర్వహణకు విధి విధానాలు ఖచ్చితంగా పాటించాలని, వీడియోగ్రఫీ చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ నెల 21, 22 తేదీల్లో తహసీల్దార్, మండల వ్యవసాయ అధికారులు రీ వెరిఫై చేయాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి సంవత్సరానికి 12 వేలు, రెండు విడతలుగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఉపాధిహామీ జాబ్ కార్డు ఉండి, భూమిలేక, గత సంవత్సరం కనీసం 20 రోజులు ఉపాధిహామీ పనులు చేసిన వారికి ఆత్మీయ భరోసా పథకానికి అర్హులన్నారు. లబ్ధిదారులకు జాబ్ కార్డ్ లో భూమి వుండకూడదన్నారు. పథక సర్వే ఈ నెల 18లోగా పూర్తిచేసి, 20న చేపట్టే గ్రామ సభల్లో ప్రజల ముందు ఉంచాలన్నారు. క్రొత్త రేషన్ కార్డుల జారీకి మండల స్థాయిలో ఎంపిడివో లు, మునిసిపల్ కమీషనర్ లు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారి ధృవీకరణ బాధ్యత ఉంటుందన్నారు. ప్రభుత్వం నుండి జారీచేసిన ఫార్మాట్ లో సర్వే నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే జిల్లా వ్యాప్తంగా ముగింపు దశకు చేరిందన్నారు. సర్వే సమయంలో ఒక గ్రామం/ప్రాంతంలో ఉన్న కాని, లబ్దిదారునికి భూమి ఏ గ్రామం/ప్రాంతంలో ఉంటే, ఆయా గ్రామ/ప్రాంతాల్లో మంజూరులు ఇవ్వాలన్నారు. ప్రతి దశలో ప్రభుత్వ మార్గదర్శకాలు తూ. చ. తప్పకుండా పాటించాలన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా తనిఖీలు పకడ్బం దీగా చేయాలన్నారు. మొదటి విడతలో నిరుపేద లకు ప్రాధాన్యం ఇవ్వాలని, జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్ష లో డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిసిఎస్ఓ చందన్ కుమార్, డీఏఓ పుల్లయ్య, పిడి హౌజింగ్ బి. శ్రీనివాస్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, డీఎల్పిఓ రాంబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చౌటపల్లి గ్రామంలో లిఫ్ట్ నీళ్లు రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

### చౌటపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ నీళ్లు ఇచ్చిన మంత్రి పొంగులేటికి ధన్యవాదాలు

**పాలేరు జనవరి15 ప్రజా జ్యోతి**

పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం చౌటపల్లి గ్రామ పరిసర ప్రాంతాలకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పాలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వర్యులు గౌ. శ్రీ సంబాని చంద్రశేఖర్ పాలేరు నియోజకవర్గంలో ఉన్న బిడు భూములకు నీళ్లను అందించాలనే సంకల్పంతో పాలేరు చెరువు నుండి బచ్చోడు దాక పైప్ లైన్ వేసి నీళ్లను అందించారు. ఈ మధ్య కాలంలో వచ్చిన అకాల వరదల్లో అంత మునిగి పోవటంవలన, ట్రాన్ఫర్మ్ సామాన్లు దొంగలు దొంగిలి%శీ%చడ%శీ వలన చౌటపల్లి, బోడియాతండా, పురియా తండా గ్రామ రైతులు పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తెలియచేయటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మంత్రివర్యులు వెంటనే స్పందించి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి కి చెప్పగా వారు స్పందించి వారం రోజుల్లో ఆ పనిని పూర్తి చేయించి సంక్రాంతి పండుగైన ఈ రోజున నీళ్లు విడుదల చేయించి రైతుల మొహాల్లో ఆనందం కల్పించారు. నీళ్లు రావడంతో యాసంగి పంట కూడా పండుతుందని రైతులు, గ్రామ నాయకులు కొవ్వూరి పెద్ద వెంకట్ రెడ్డి, కందల రవి, బోడ వీరు నాయక్, మక్కా రామకృష్ణ, గందు రామన్న తుర్కా వెంకన్న గుర్రాల నాగన్న వెంకన్న, గుమ్మడేల్లీరాజు, మల్లయ్య, వెంకన్న, అందరు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేశారు.



## సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు

**ఇల్లందు, జనవరి 15, ప్రజాజ్యోతి:**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నూజివీడులో జరిగిన సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య - లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, టిజిఐడిసి కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, ఇల్లందు కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# 1..2 పూర్తి... మూడోది షురూ

**- ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం**

**- ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మాణాలా!**

**- రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేసిన ఆగని పనులు?**

**- ఆ భవన నిర్మాణ స్థలం ప్రభుత్వ స్థలమని నిర్ధారణ!**

**- 609 సర్వే నెంబర్ లోనే భవన నిర్మాణం**

**- ఆర్టిఐ ద్వారా వెలుగులోకి వచ్చిన భవన నిర్మాణ వ్యవహారం!**

**- ఆ నిర్మాణ అనుమతులను తిరస్కరించిన పురపాలక అధికారులు**

**- ప్రభుత్వ స్థలాలను కాపాడాలని పలువురు వేడుకోలు**

**ఇల్లందు, జనవరి 15 ప్రజాజ్యోతి:**

మున్సిపాలిటీ నుండి ఎలాంటి భవన నిర్మాణానికైనా అనుమతులు ఉంటేనే పనులు చేపట్టడం సర్వసాధారణం. కానీ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో ఓ పాఠశాల భవన నిర్మాణం కోసం అసలు మున్సిపాలిటీ నుండి ఎటువంటి అనుమతులు లేవని ఆర్టిఏ ద్వారా అధికారులు వెల్లడించారు. గతంలో ఓ భవన నిర్మాణం పూర్తి చేయడమే కాక రెండవ భవనం సైతం పూర్తి చేసి మూడవ భవనాన్ని ప్రారంభించినట్లు సమాచారం. అసలు మున్సిపాలిటీ అనుమతులు లేకుండా దర్జాగా భవనాలను నిర్మిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు



స్పందించకపోవడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ముఖ్యంగా పాఠశాల భవనం కోసం మున్సిపాలిటీ అనుమతి కోసం టీపాస్ లో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, 609 సర్వేనెంబర్ ప్రభుత్వ భూములు ఉండడం వల్ల అధికారులు ఆ దరఖాస్తును తిరస్కరించినట్లు ఆ కార్యాలయ అధికారులే పేర్కొనడం గమనార్హం. అయినా కానీ భవన నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ ఎవరు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటో అర్థం కాని పరిస్థితి. ఈ మధ్య కాలంలో 69 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ స్థలములో ఓ పాఠశాల భవన నిర్మాణ పనులు జరుగుతున్నట్లు రెవెన్యూ అధికారుల దృష్టికి వెళ్లడంతో విచారణ చేసి ప్రభుత్వ స్థలమని నిర్ధారించినట్టు తెలుస్తుంది. ఇదే విషయాన్ని ఆ విద్యా సంస్థ వారికి సమాజం అందజేసి ఆ భవన నిర్మాణం చేసే స్థలానికి సంబంధించిన పత్రాలు తీసుకొని రావాలని రెవెన్యూ అధికారులు సూచించినట్లు సమాచారం. రేపు.. మాపు... రెండు రోజుల్లో వస్తాం... మా వాళ్లు లేరని కాలయాపన చేశారు తప్ప ఎలాంటి పత్రాలు చూపించలేదనేది తెలుస్తుంది. దీంతో రెవెన్యూ అధికారులు ప్రభుత్వాలు స్థలంలో భవన నిర్మాణాలు చేస్తున్నారని ఆ విద్యాసంస్థలకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. అంతేకాకుండా ఆ సర్వేనెంబర్ లోని మరికొందరిని సైతం రెవిన్యూ కార్యాలయానికి పిలిపించి ఆ పాఠశాల భవన నిర్మాణం జరిగే స్థలం గురించి విచారణ చేసినట్టు తెలుస్తుంది. ఇలాంటి పత్రాలు, మున్సిపల్ శాఖ అనుమతులు లేకుండానే భవన నిర్మాణాలు భవన నిర్మాణాలు చేయడం ఏమిటని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ పరిధిలో పేద, మధ్యతరగతి ప్రజలు జీవించేందుకు ఇంటి నిర్మాణాలు చేపడితే మున్సిపల్ శాఖ వారు ఆగమేఘాలపై నిర్మాణాల వద్దకు వెళ్లి ఆ పనులను నిలిపివేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. మీ ఇంటి నిర్మాణానికి మున్సిపల్ అనుమతులు లేవని ఇలా పనులు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన దాఖలాలు లేకపోలేదు. కానీ ఆ పాఠశాలలో భవన నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేకపోగా, 69 సర్వేనెంబర్ లోని ప్రభుత్వ స్థలంలో భారీ భవన నిర్మాణాలు చేపడుతుంటే అధికారులు కనిపించడం లేదా అనే బహిరంగ ప్రశ్నలు వస్తున్నాయి. ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు రెవెన్యూ శాఖ కృషి చేస్తున్నప్పటికీ మున్సిపల్ శాఖ అధికారులు ఆ దిశగా ముందుకు సాగడం లేదనే తెలుస్తుంది. ఆ భవన నిర్మాణం జరిగేది ప్రభుత్వ స్థలమని, అది చూసుకోవాల్సింది రెవెన్యూ శాఖ అని, తమ మున్సిపల్ శాఖకు ఆదాయమే ప్రధానమని ఒకవేళ రెవెన్యూ అధికారులు ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొంటున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా అనధికారికంగా పాఠశాల భవనం నిర్మాణం చేపడుతున్న పనులను నిలిపివేసి, 69 సర్వేనెంబర్ లోని ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ స్థలాలకు రక్షణ కల్పించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## రహదారి నిర్మాణం లో భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి... జనవరి 15... ప్రజాజ్యోతి.**

జాతీయ రహదారుల నిర్మాణంలో భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం ఆడించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రం లోని ఆర్డీఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లోమాట్లాడారు.మంచిర్యాల-వరంగల్- ఖమ్మం విజయవాడ



జాతీయ రహదారి 163జి నిర్మాణంలో రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను అధికారుల నుండి సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు, నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని, నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా త్వరగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాస రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ అర్బన్ జనవరి 14 ( ప్రజాజ్యోతి )

సంక్రాంతి పండుగ సందర్భంగా బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రైతులు, సబ్బండ వర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, సంక్రాంతి పండుగను ప్రజలంతా ఘనంగా నిర్వహించుకోవాలని కోరారు. అనంతరం స్వనివాసంలో గాలిపటం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

**ప్రజాజ్యోతి న్యూస్ జనవరి 15 రిపోర్టర్ ఎలిగేటి వంశీ కృష్ణ**

మామడ మండలంలోని పోన్కల్ గ్రామంలో బుధవారం భోగి పండుగ సందర్భంగా గ్రామ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు.



మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులు అందజేశారు.

ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి సాధించిన విద్యార్థిని పసుపుల వినూత్న , ద్వితీయ బహుమతి పీసరి ఆద్యశ్రీ , తృతీయ బహుమతి గంగామణి లు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యోగుల సంఘం సభ్యులు గంగిశెట్టి వైవశ్వత్, కే . రఘునాథ్, రజినీకాంత్, యు. రమేష్, బొమ్మెన సతీష్, రాంప్రసాద్, సల్కం శేఖర్, సాయి కృష్ణ ఉన్నారు.

# కాంగ్రెస్ లో బల్మూరి వర్సెస్ ప్రణవ్ ప్లెక్సీల రగడ

**బల్మూరి ప్లెక్సీ లు తొలగించిన వొడితల అభిమానులు**

**వొడితల పేరు మీదే కోట్ల రూపాయల నిధుల మంజూరు..**

**భవిష్యత్ లో నియోజకవర్గ పగ్గాలు ఎవరికి..?**

**అందళనలో కాంగ్రెస్ కార్యకర్తలు...**

**జమ్మికుంట, జనవరి15, ప్రజాజ్యోతి :**

హుజురాబాద్ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీ లో వర్గ పోరు రోజు రోజు రక్తి కట్టిస్తోంది.. సంక్రాంతి పండుగ ముందు రోజు రాత్రికి రాత్రే నియోజకవర్గంలో గ్రామ గ్రామన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ప్లెక్సీ లు రాష్ట్ర మంత్రుల ఫొటోలతో వెలిశాయి.. అయితే ఆ ప్లెక్సీ లలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఫోటో లేకపోవడం తో కార్యకర్తలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.. దీనితో కొన్ని గ్రామాల్లో మా నాయకుడు వొడితల ప్రణవ్ ఫోటో లేకుండా ప్లెక్సీలు ఏంటని కార్యకర్తలు ప్లెక్సీలను తొలగించి పక్కన పడేశారు.. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ 2021 ఉప ఎన్నికల్లో పోటీ చేయగా.. 2023 సాధారణ ఎన్నికల్లో వొడితల ప్రణవ్ పోటీ చేసారు. అయితే వొడితల ప్రణవ్ కి హోరాహోరీ పోటీలో 53వేల ఓట్లు సాధిస్తే... 2021 ఉప ఎన్నికల్లో 2 వేల ఓట్లు




కూడా రాలేదని, డిపాజిట్ కూడా గాల్లతు అయిందని అతను ఇక్కడ ఎలా ప్లెక్సీ లు ఏర్పాటు చేస్తాడని ప్రణవ్ వర్గం ప్రశ్నిస్తున్నారు.... అసలు ప్లెక్సీ ల వెనుక ఎవరుండి కథ నడిపించారు ఒకే రోజు నియోజకవర్గంలో ప్లెక్సీ లు ఎలా ఏర్పడ్డాయి అనేది ప్రశ్న.. గ్రామ గ్రామన ఉన్న కాంగ్రెస్ కార్యకర్తల ఫోటోలు లేకుండా కేవలం గ్రామం పేరుతో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తో పాటు రాష్ట్ర మంత్రుల ఫోటోలు పెట్టి ప్లెక్సీలు కట్టడం వెనుక అంతర్యం ఏంటని కార్యకర్తల్లో ఆందోళన మొదలైంది..

భవిష్యత్తులో బల్మూరి వెంకట్ కి నియోజకవర్గం పగ్గాలు అప్పజెప్తారా లేదా ప్రణవ్ నే కొనసాగిస్తారా అనే సందేహం మొదలైంది.. అధిష్టానం నుండి ఎలాంటి ఆమోదం లేకుండానే నియోజకవర్గంలో బల్మూరి ప్లెక్సీలు ఏర్పాటు చేశాడా అనే సందేహం ఏర్పడుతుంది.. అలా అయితే వొడితల ప్రణవ్ పేరు మీద నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు ఎలా మంజూరు చేస్తున్నారని మరో ప్రశ్న తలెత్తుతుంది.. వొడితల ప్రణవ్ కి ప్రాముఖ్యత ఇవ్వడానికే కోట్ల రూపాయల బడ్జెట్ అతని పేరు మీద జీవో జారీ చేసి నిధులు అందుస్తుంటే పార్టీలో ఇలాంటి దూకుడు కార్యక్రమాలు ఏంటని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు....

**నియోజకవర్గంలో వొడితల ప్రణవ్ ని కాదని ఏ పని చేయను : ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్**

హుజురాబాద్ నియోజకవర్గం లో అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు పార్టీలో రెండు వర్గాలుగా కార్యకర్తలు కొనసాగుతూనే ఉన్నారు.. 2023లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వొడితల ప్రణవ్ ని ప్రకటించినప్పటికీ బల్మూరి అభిమానులు తమని ప్రణవ్ తమని పట్టించు కోవడం లేదని కొంత దూరం దూరం ఉంటూ వస్తున్న కార్యకర్తలు.. అయినప్పటికీ ఎమ్మెల్సీగా బల్మూరి వెంకట్ ఎన్నిక కాబడిన తర్వాత హుజురాబాద్ నియోజకవర్గం లో పర్యటిస్తున్న క్రమంలో వొడితల ప్రణవ్ నియోజకవర్గ ఇంచార్జ్ తను నేను వేరుకాదని తను ఏది చెప్తే దానినే తను భవిష్యత్తులో అమలు చేస్తానని ఎవరు నేరుగా తన వద్దకు రాకూడదని ఎమ్మెల్సీ వెంకట్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. ఈ క్రమంలో కొంతమంది కార్యకర్తలు నేరుగా హైదరాబాదులోని తన నివాసంకు వెళ్లినప్పటికీ ఏ పని ఉన్న ప్రణవ్ వద్దకు




వెళ్లాలని నేరుగా తమ వద్దకు వచ్చి ఇరువురి మధ్య విభేదాలు సృష్టించద్దని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. కాగా సంక్రాంతి పండుగ సందర్భంగా వెలసిన ప్లెక్సీల వెనకాల ఎవరు ఉండవచ్చు అనేటువంటి అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. బల్మూరి వెంకట్ ప్రభుత్వ సూచనల మేరకు నియోజకవర్గంలో దూకుడుగా వ్యవహరిస్తున్నారా లేదా కార్యకర్తల అభిమానంతో నియోజకవర్గంలో గ్రామ గ్రామన ప్లెక్సీలు ఏర్పాటు చేశారో అనే సందిగ్ధం కొనసాగుతుంది..

# నిజామాబాద్ లోక్ సభ సభ్యుడు ధర్మపురి అరవింద్ కి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బహిరంగ లేఖ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :

నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం ప్రకటించిన సందర్భంగా నాపై మీరు చేసిన అనుచిత వ్యాఖ్యలపట్ల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ...ధర్మపురి అరవింద్ నిజామాబాద్ రైతుల సుదీర్ఘ పోరాటం, చిరకాల నిరీక్షణ తర్వాత కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగానే కాక, ఒక రైతుగా నాకు ఎంతో ఆనందాన్ని కలిగించిన అంశం ఇది. ఈ సందర్భంగా... పార్టీ, ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశాను.ఈ సందర్భంగానా రాజకీయ జీవితం గురించి మీరు చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం...ఆక్షేపణీయం. ఈ స్థాయికి దిగజారి మీరు మాట్లాడతారని నేను ఊహించలేదు. నా రాజకీయ ప్రస్థానం పట్ల అవగాహన రాహిత్యమో, సమాచార లోపమో తెలియదు కానీ మీ వ్యాఖ్యలు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు.1983 నుండి ఈ నాటి వరకు నా రాజకీయ జీవితం తెరచిన పుస్తకం. పదవుల కోసం, పార్టీ టికెట్ల కోసం ఏ నాడు, ఏ నాయకుడి వద్ద నేను మోకరిల్లింది లేదు... ఆత్మగౌరవాన్ని అమ్ముకున్నది లేదు. 40 ఏళ్ల నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రతిక్షణం ప్రజాహితమే తప్ప వ్యక్తిగత స్వార్థం లేదు... ఇకపై ఉండబోదు కూడా! ఆ నాడు శ్రీ నందమూరి తారక రామారావు లాంటి మహానుభావుడి నుండి నేడు రేవంత్ రెడ్డి వరకు ఏ కేబినెట్ లో పని చేసినా, ఏ హోదాలో విధులు నిర్వర్తించినా రాష్ట్ర అభివృద్ధి, రైతులు సంక్షేమం, పేదల పక్షపాతం తప్ప నాకు మరో ఎజెండా లేదు. చంద్రబాబు నాయుడు కావచ్చు చంద్రశేఖర్ రావు కావచ్చు రాజకీయంగా, సిద్ధాంత పరంగా నాతో విభేదించవచ్చు కానీ... ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల నా కమిట్ మెంట్ ను



ప్రశ్నించలేదు. నాయకుడు ఎవరైనా, పార్టీ ఏదైనా ప్రజాహితమే నా అభిమతంగా పని చేశాను. నన్ను పార్టీలో చేర్చుకోండి, నాకు టికెట్ ఇవ్వండి, నాకు పదవి ఇవ్వండి అని ఈ 40 ఏళ్ల ప్రయాణంలో ఏ నాడు, ఎవరిని అడిగింది లేదు. నా వల్ల సమాజానికి మంచి జరుగుతుంది, నా పని తీరుతో రాష్ట్రానికి మేలు జరుగుతుంది అని భావించి, విశ్వసించి ఆయా పార్టీలు, నాయకులు నన్ను కోరుకున్నారు, ప్రజలు ఆదరించారు తప్ప... నేను ఏ పార్టీ గుమ్మం ముందు, ఏ నాయకుడు వద్ద సాగిలపడింది లేదు.ఈ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఉమ్మడి రాష్ట్రంలోనైనా, తెలంగాణ రాష్ట్రంలోనైనా ఏ మూలకు వెళ్లినా అక్కడ అభివృద్ధి ఆనవాళ్లలో నా గుర్తులు కనిపిస్తాయి. సాగునీటి ప్రాజెక్టులైనా, జాతీయ రహదారులైనా వాటి నిర్మాణంలో నా పాత్ర, నా శ్రమ ఉంటుంది. శిలా ఫలకాలపై నా పేరు కనిపిస్తుంది.మీరు పుట్టి పెరిగిన నిజామాబాద్ జిల్లాలోనే కౌలాస్ నాలా, సింగీతం కల్యాణి, లక్ష్మీ కెనాల్, శారదా సాగర్, లక్ష్మీ సాగర్, ఇందల్వాయి, గుత్ప లిఫ్ట్ ఇరిగేషన్ రూపకల్పన నుండి పూర్తి చేయడం వరకు ఉమ్మడి రాష్ట్రంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జరిగినవే. ఆ సమయంలో మీ నాన్న ఉన్నారు, మీరు ఎక్కడ, ఏ పార్టీలో ఉన్నారో కూడా నాకు తెలియదు. స్వర్గీయ -పీవీ నర్సింహారావు హయాంలో వరద కాల్వ మంజూరు చేయించడంలో నా పాత్ర గురించి మీ జిల్లా ప్రజలను, నాయకులను అడిగి తెలుసుకుంటే మంచిది. ప్రస్తుతం రాష్ట్రంలో నిర్మాణమైన, నిర్మాణంలో ఉన్న ఏ జాతీయ రహదారి తీసుకున్నా వాటి మంజూరులో, నిర్మాణంలో నా ప్రయత్నం, ప్రమేయం ఉంది. మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టీ నుండి కేంద్ర మంత్రులుగా పని చేసిన, చేస్తున్న నితిన్ గడ్కరి ని, శ్రీ కిషన్ రెడ్డి ని అడిగితే నా పాత్ర, ప్రమేయం గురించి వారే చెబుతారు.

నా రాజకీయ జీవితం, నా వ్యక్తిత్వం గురించి మీ పార్టీ సీనియర్ నాయకులు విద్యాసాగర్ రావు ని, లక్ష్మణ్ ని,బండారు దత్తాత్రేయ ని అడిగి తెలుసుకోండి. ముఖ్యమంత్రులు ఎవరైనా, వారి సహకారం తీసుకుని రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేశాను. జైకా నిధులతో ఓ ఆర్ ఆర్ ప్రారంభించడం వెనుక నా పాత్ర ఉంది. రాష్ట్రంలో నిర్మించిన అన్ని రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టులు (కాళేశ్వరం మినహా) నా ప్రమేయం లేకుండా జరిగింది లేదు. మీరు మొదటి సారి ఎన్నికల్లో నిలబడినప్పుడు, ప్రజలకు రాసిచ్చిన బాండ్ పేపరు గురించి నేనెక్కడా ప్రస్తావించలేదు. ఎందుకంటే అప్పుడు నేను నిర్వహిస్తున్న మంత్రిత్వ శాఖకు సంబంధం లేదు. తాజాగా నేను వ్యవసాయ శాఖ మంత్రి హోదాలో జాతీయ పసుపు బోర్డు సాధించుకోవడం నా బాధ్యతగా భావించి కేంద్రంపై ఒత్తిడి తెస్తూ వచ్చాను. పసుపు బోర్డు ప్రకటించిన సందర్భంగా ప్రధాన మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపాను. దీంట్లో మీకున్న అభ్యంతరం ఏమిటి? మీ ఆవేదన, ఆక్రోశం దేని కోసం? బోర్డు ప్రకటన, ఏర్పాటు విషయంలో మీరు సమాఖ్య స్ఫూర్తిని ప్రదర్శించలేదు. ఐనా రైతుల ప్రయోజనాల దృష్ట్యా మేం సంయమనం పాటించాం. రాష్ట్ర ప్రభుత్వం తరపున బోర్డు ఏర్పాటు విషయంలో తగినంత సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని ఇదివరకే తెలియజేశాం.

ఇక బోధన్ చక్కెర కర్మాగారం గురించి మీరు ప్రస్తావించారు. అది రాష్ట్ర పరిశ్రమల శాఖ పరిధిలోని అంశం. ఐనా మంత్రివర్గ సభ్యుడిగా నా వంతు ప్రయత్నం చేస్తాను. సంబంధిత మంత్రితో మాట్లాడి, ఏం చేయాలి, ఎలా చేయాలో అది చేస్తాం. ఈ నేపథ్యంలో... స్థాయి దిగజార్చుకుని మీరు మాట్లాడిన మాటలు సరైనవి కావుఅని నేను భావిస్తున్నాను. రెండు పర్యాయాలు లోక్ సభ సభ్యుడిగా ఎన్నికైన మీరు ఇంతటి అధమ భాషను వాడటం సభ్యత అనిపించుకోదు. పరిపక్వతలేని మాటలు మాట్లడకుండా, కొద్దిగా సహనంతో, రాజకీయ పరిజానంతో మాట్లాడితే బాగుంటుందని హితవు పలుకుతున్నాను. మీ వ్యాఖ్యల పట్ల తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ... వాటిని మీ విజ్ఞతకే వదిలేస్తున్నాను అన్నారు.

## శంభు దేవాలయం క్యాలెండర్ ఆవిష్కరణ

**సిద్దిపేట, కొండపాక, జనవరి15 ప్రజాజ్యోతి:**

దుద్దెడ శంభు దేవుని క్యాలెండర్ ను బుధవారం ఆలయ



ప్రాంగణంలో ఆవిష్కరించారు. శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర సేవాసమితి ట్రస్ట్ చైర్మన్ మంచాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. బ్రహ్మభట్ల శ్రీనాథ శర్మ సిద్ధాంతి రూపొందించిన పంచాంగం ఆధారంగా క్యాలెండర్ ను రూపొందించినట్లు వివరించారు. హైందవ సంస్కృతి సంప్రదాయాలతో కూడిన ఖచ్చితత్వం మేరకు క్యాలెండర్లో తిథి, నక్షత్రాలను పొందుపరిచినట్లు తెలిపారు. అలాగే ఈనెల 24, 25, 26 తేదీలలో జరగబోయే శంభు దేవుని వార్షిక బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరం చేశామన్నారు. దాతల సహకారంతో ఈ ఏడాది ఉత్సవాలను అత్యంత కనుల పండువగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈనెల 26 ఆదివారం రోజు మహా అన్నదాన కార్యక్రమం చేపడతామన్నారు. అంతకుముందు నిర్వహించే పార్వతి దేవి స్వయంభువుని కళ్యాణ మహోత్సవానికి భక్తులు భారీగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి వడ్లకొండ శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు పెద్ది కుమారస్వామి, మంచాల కృష్ణమూర్తి, అమిరిశెట్టి వెంకటేశం, నూనె కుమార్ యాదవ్, మంచాల చిన్న శ్రీనివాస్ , పబ్బోజు రాజయ్య, దేశాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలి.

### - మండల ప్రత్యేక అధికారి వినయ్ కుమార్

**జగదేవపూర్:జనవరి15(ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరి, ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ



పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని జగదేవపూర్ మండలం ప్రత్యేక అధికారి వినయ్ కుమార్ ఎంపీడీవో బి యాదగిరి లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ అధికారులతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21 నుండి 24 వరకు గ్రామాలలో గ్రామ ప్రత్యేకాధికారుల సమక్షంలో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. గ్రామ సభలో ప్రజలందరూ పాల్గొనేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం త్వరలో అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులజారీ, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించి గ్రామస్థాయిలో పూర్తి విచారణ చేసి అర్హులైన వారిని ఎంపిక చేయాలని అన్నారు. రైతు భరోసా లబ్ధిదారులను ఎంపిక చేసేటప్పుడు లేఅవుట్లు, గోదాముల నిర్మాణ%శీ%, గుట్టలు ఉన్నటువంటి స్థలాలను గుర్తించాలని అన్నారు.వ్యవసాయానికి సాగు యోగ్యమైనటువంటి భూములకు మాత్రమే ప్రభుత్వం రైతు భరోసా అందిస్తుందనీ అన్నారు. గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ రెవెన్యూ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసే గ్రామ సభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణమోహన్ రావు, మండల పంచాయతీ అధికారి ఖాజా మొయినొద్దీన్, మండల వ్యవసాయ అధికారి యు. వసంతరావు, సూపరిండెంట్ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత క్లెయిమ్‌లకు వ్యతిరేకంగా మీషో చర్యలు - నిజమైన అన్ని క్లెయిమ్‌లను ఆమోదించిన మీషో సంస్థ

**హైదరాబాద్,జనవరి15(ప్రజాజ్యోతి) :**

భారతదేశపు ఏకైక నిజమైన ఇ కామర్స్ సంస్థగా పేరుగాంచిన మీషో వినియోగదారులు, విక్రేతలకు పారదర్శక అనుభవాన్ని అందించడంలో దాని నిబద్ధతను పునరుద్ఘాటించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మీషో సంస్థకు చెందిన అన్ని నిజమైన క్లెయిమ్‌ల ప్రక్రియలో పరివర్తనాత్మక మార్పులను ప్రవేశపెట్టిందని, విక్రేతలను శక్తివంతం చేయడానికి వేగవంతమైన పరిష్కారాలు, అధునాతన తనిఖీలు, చురుకైన చర్యలతో విక్రేతల సమాజంలో నమ్మకాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. మే 2024 నుండి మీషో దాని క్లెయిమ్‌ల ఆమోద ప్రక్రియను గణనీయంగా మెరుగుపరిచిందని, చాలా కేసులకు పరిష్కార సమయాన్ని 70శాతం తగ్గించి 3.4 మిలియన్ విక్రేతలకు వేగవంతమైన ఫలితాలను అందించిందని పేర్కొన్నారు. జనరేటివ్ ఎఐతో ఇమేజ్ ప్రాసెసింగ్ ద్వారా మీషోలో వివిధ దశలలో సంగ్రహించిన చిత్రాలను విశ్లేషించడం ద్వారా ప్రమాదాలను గుర్తిస్తూ, తప్పు లేదా లోపభూయిష్ట షిప్‌మెంట్‌ల వంటి సమస్యలను గుర్తిస్తుందని, లోపాలను తగ్గించడానికి, ప్రాసెసింగ్‌ను క్రమబద్ధీకరించడానికి విక్రేతలు వినియోగదారులకు సులువుగా సమస్య పరిష్కారానికి సహాయపడుతుందని పేర్కొన్నారు.. మీషో అధునాతన విశ్లేషణలను ఉపయోగించి సరఫరా నుండి దాదాపు 15,000 మంది నాన్-కాంప్లైంట్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్‌లను గుర్తించి తొలగించిందని, మోసపూరిత నమూనాలను గుర్తించడానికి ఎఐ ఆధారిత సాధనాలు డేటా విశ్లేషణల మద్దతుతో సమగ్రమైన ఫీల్డ్ ఆడిట్‌లను అమలు చేయడం ఇందులో ఉందని పేర్కొన్నారు. వినియోగదారు విశ్వాసం, భద్రతను మెరుగుపరచడం కోసం ఈ చర్యలు సహాయపడతాయని, నమ్మకం, కార్యాచరణ విశ్వసనీయతను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. సురక్షిత ప్యాకేజింగ్ సొల్యూషన్స్ తో మీషో బహుళ రవాణా దశలలో సంగ్రహించిన చిత్రాలు, స్కాన్‌లతో వ్యత్యాసాలను తగ్గిస్తుందని, డెలివరీలను సురక్షితం చేస్తుందని తెలిపారు. సమర్థవంతమైన ఇకామర్స్ వ్యవస్థను నిర్మించడానికి మీషో నిబద్ధతతో పని చేస్తుందని పేర్కొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967